epaper.vaartha.com
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
WWW.
VAARTHA.COM

**నేపాల్‌లో తలదాచుకొన్న మావోయిస్టు అరెస్టు**
9లో

**బెంగళూరు వరదలో కొట్టుకు పోయిన బంగారం**

విజయవాడ  : fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

24-5-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 113, పేజీలు : 12 వెల : 6.50



సిడ్నీలో ప్రధాని మోడీ, ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్ ఆత్మీయ ఆలింగనం

# ఈ బంధం.. బలోపేతం

## సిడ్నీలో ముక్తకంఠంతో భారత్, ఆస్ట్రేలియా పిఎంలు మోడీ, అల్బనీస్

## మోడీ ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా రాక్‌స్టార్ స్వాగతమే: అల్బనీస్

## మూడో అతిపెద్ద మార్కెట్‌గా భారత్: మోడీ

**సిడ్నీ,మే 23:** భారత్ ఆస్ట్రేలియాలమధ్య ఉన్న బంధం యేళ్లనాటిదని, అన్నిరంగాల్లోను పరస్పర సహకారంతో ముందుకు పోతున్నట్లు ప్రధానిమోడీ పేర్కొన్నారు. క్రికెట్‌కు మించిన అనుబంధం రెండుదేశాలమధ్య ఉందన్నారు. కామన్‌వెల్త్, క్రికెట్, ప్రజాస్వామ్యం, రెండుదేశాల ప్రజలు, రెండుదేశాల దోస్తీతోపాటే ఇపుడు ఇంధనం, ఆర్థికవ్యవస్థ, విద్యారంగాలపరంగా కూడా రెండుదేశాలమధ్య విడదీయలేని బంధం నెలకొన్నదన్నారు. అన్నింటికంటే రెండుదేశాల్లోను ఒకరిపై ఒకరికి నెలకొన్న అపార విశ్వాసమే బంధం బలపడేందుకు దోహదంచేసిందన్నారు. సిడ్నీలో 20 వేలమందికిపైగా సిఇఒలు, వివిధ రంగాల నిపుణులు, ప్రముఖులు హాజరైన సదస్సులో ఆయన మాట్లాడారు. మాబంధంకేవలం దౌత్యసంబంధాలకే పరిమితం కాలేదని చెపుతూ ప్రతి భారతీయుడు ఇపుడు ఆస్ట్రేలియాలోనివసిస్తున్నట్లు మోడీ పేర్కొన్నారు. రెండుదేశాలమధ్య సంబంధానికి షేన్‌వార్న్ మృతిగుర్తుచేస్తూ ఈ ఆస్ట్రేలియా క్రికెటర్ మృతిపట్ల వందలాదిగా భారతీయులు ప్రగాఢ సంతాపం ప్రకటించారన్నారు. మన ప్రియమిత్రుడు కోల్పోయినట్లు బాధపడ్డారని మోడీ వెల్లడించారు. తాను మొదటిసారి ప్రధానమంత్రి అయినపుడు 2014లో ఆస్ట్రేలియాకు వచ్చానని, ఆనాడే తాను ఇక్కడి ప్రజలకు హామీ ఇచ్చానని, త్వరలోనే మళ్లీ వస్తానని, 28 యేళ్లపాటు వేచి చూడాల్సిన అవసరం లేదని చెప్పానన్నారు. ఇపుడు ప్రపంచస్థాయి ఆర్థికసంస్థలు సైతం భారత్ ఆర్థికవ్యవస్థ వృద్ధి చెందుతోందని విశ్వసిస్తున్నారన్నారు. ప్రపంచ ఆర్థికవ్యవస్థకు భారత్‌కీలకం అని ఐఎంఎఫ్ చెప్పిందని, ప్రపంచబ్యాంకు కూడా అదేస్థాయిలో ≫2



మంగళవారం సిడ్నీలో జరిగిన మోడీ సభకు హాజరైన అశేష ప్రజానీకం

# ప్రతి పరిశ్రమలో 75% ఉద్యోగాలు స్థానికులకే



## మానవ వనరుల సద్వినియోగానికి పూర్తిస్థాయిలో చర్యలు

## సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ప్రభుత్వం అండ

## వివిధరంగాల్లో యువతకు శిక్షణ: ముఖ్యమంత్రి జగన్

**విజయవాడ.మే23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఉపాధి,ఉద్యోగ అవకాశాలను మెరుగుపర్చే దిశలో ఏపీ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందుకు అనుగుణంగా సీఎం జగన్ కీలకాదేశాలను అనుసరించి మానవవనరులను సద్వినియోగం చేసుకునేందుకు సన్నద్ధమగుతుంది. రాష్ట్రంలో ఇప్పటికే నాలుగుపోర్టులు అందుబాటులోకి రానున్నాయి.వీటిన్నంటిలో కలిపి లక్షమందిపైగా ఉపాధి కల్పించాలన్నదే ప్రభుత్వం లక్ష్యం.వీటిలో స్థానికులకు అధిక అవకాశాలు కల్పిస్తామని బందరు పోర్టు శంకుస్థాపన సందర్భంలో సీఎం జగన్ ప్రకటించారు.అంతేకాకుండా రాష్ట్రంలో త్వరలో అందుబాటులోకి వచ్చే పరిశ్రమల్లో స్థానికులకు అవకాశాలు వచ్చేందుకు ప్రభుత్వం కార్యాచరణను చేపట్టింది.మరో పక్క సూక్ష్మ,చిన్న, మధ్యతరహా పారిశ్రామిక రంగంలోను ప్రత్యేక శిక్షణ ఇచ్చి మరియువతకు అవకాశాలు కల్పించేందుకు సీఎం జగన్ ఆదేశాలను అనుసరించి సిద్ధమగుతుంది.ఎమ్ఎస్ఎంఇల్లో అవసరతను బట్టి ఇతరరాష్ట్రాలకు,దేశాలకు ఔత్సాహిక యువ పారిశ్రామికవేత్తలను పంపించాలని సీఎం జగన్ అధికారులకు కీలకాదేశాలు జారీచేసారు.ఈ దిశలో ఆ రంగంలో బ్యాంకర్లు పెట్టుబడులు అధికంగా ఇచ్చే విధంగా అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంది.ఈరంగం నుంచి వచ్చే ఉత్పత్తులకు ప్రభుత్వం పూర్తి ప్రోత్సాహం ఇస్తుందని సీఎం వైఎస్‌జగన్ ప్రకటించారు.రాష్ట్రంలో విస్తృతంగా పరిశ్రమలకు పెట్టుబడులు వస్తున్న క్రమంలో ఆయారంగాల్లో నిపుణత వున్న యువతీ, యువకులను గుర్తించి వారికి మరింత నైపుణ్యాన్ని అందించేందుకు ప్రణాళికను సిద్ధం చేసి,అందుకు అనుగుణంగా అడుగులు వేస్తోంది.అధికారులకు ఉపాధిరంగంలో స్థానిక యువతకు అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చే అంశానికి సంబంధించి ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు జారీ చేస్తున్న మార్గదర్శకాల్లోస్పష్టం చేసారు. విశాఖలో జీఐఎస్ విజయవంతం కావడం, రూ. వేలకోట్లు పెట్టుబడికి అంతర్జాతీయ, జాతీయ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు వచ్చాయి.కొన్ని పరిశ్రమల గ్రౌడింగ్‌కు సంసిద్ధమవుతున్నాయి.నూతనంగా ఏర్పాటు చేసే పరిశ్రమల్లో 75శాతం ఉద్యోగాలకు స్థానికులకే ఇచ్చేలా చట్టం తీసుకుని వచ్చామన్నారు. వీటన్నింటి నడుమ డిగ్రీ, ఇంజినీరింగ్ కోర్సుల్లో వాటి నిర్దిష్ట కాలపరిధికి అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి కల్పించడంలో భాగంగా అప్రెంటీస్ విధానాన్ని అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. దీని వలన విద్యార్థులకు ఉపాధి,ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయన్నారు.సృజనాత్మకరంగంలో రాష్ట్రీయ,జాతీయ.అంతర్జాతీయ రంగాల్లో రాణించడానికి అవకాశం పెరుగుతుందన్నారు. స్కిల్, కమ్యూనికేషన్ టెక్నిక్స్‌కు ≫2

# 'సివిల్స్'లో తెలుగు మెరుపులు



ఉమా హారతి (3వ ర్యాంకు)-తెలంగాణ



ఇషితా కిషోర్ (ఫస్ట్ ర్యాంకు)



గరిమా (2వ ర్యాంకు)

## తెలంగాణకు చెందిన ఉమా హారతికి 3వ ర్యాంక్

## 933 మందిని ఎంపిక చేసిన యుపిఎస్‌సి

## ఐఎఎస్-180, ఐపిఎస్- 200, ఐఎఫ్ఎస్‌కు 38 మంది ఎంపిక

## ఫలితాలు ప్రకటించిన సర్వీస్ కమిషన్

## పవన్ దత్తా (తిరుపతి) 22వ ర్యాంక్

## తరుణ్ పట్నాయక్ (రాజమండ్రి) 33

## సాయి ఆశ్రిత్ (వరంగల్) 40

**హైదరాబాద్, మే 23, ప్రభాతవార్త:** అఖిల భారత సర్వీసులైన ఐఏఎస్, ఐఎఫ్ఎస్, ఐపీఎస్‌తోపాటు సెంట్రల్ సర్వీసెస్‌లో నియామకాల కోసం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ) నిర్వహించిన సివిల్స్-2022 ఫలితాల్లో ఈ ఏడాది కూడా అమ్మాయిలే టాపర్లుగా నిలిచారు. టాప్-4 ర్యాంకులను అమ్మాయిలే సొంతం చేసుకున్నారు. తెలంగాణకు చెందిన ఉమా హారతి ఆలిండియా 3వ ర్యాంక్‌ను సొంతం చేసుకోగా.. ఆలిండిమా మొదటి ర్యాంక్‌ను యూపీకి చెందిన ఇషితా కిశోర్ సొంతం చేసుకుంది. రెండో ర్యాంక్‌ను బీహార్‌కు చెందిన గరిమా లోహియా, 3వ ర్యాంక్‌ను తెలంగాణకు చెందిన ఉమా హారతి, 4వ ర్యాంక్‌ను యూపీకి చెందిన స్మృతి మిశ్రా సొంతం చేసుకున్నారు. సివిల్స్ ర్యాంకుల్లో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు ర్యాంకులను సొంతం చేసుకున్నారు. ≫2



పవన్ దత్తా (22వ ర్యాంకు)



సాయి ఆశ్రిత్ (40వ ర్యాంకు)



మహేష్ (200వ ర్యాంకు)



శ్రవణ్ (222వ ర్యాంకు)

# 'నీతి ఆయోగ్' సహకారంపై సమీక్ష జరిపిన సిఎం జగన్

10లో

## గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంపై ఉన్నతాధికారులతో చర్చలు జరిపిన సిఎం



కర్నూలు ఆసుపత్రి వద్ద ఎంపి అభిమానులు, నాయకులు

# సుందర తిరుమల..శుద్ధి తిరుమల



## ఇక సంపూర్ణ ప్లాస్టిక్ రహిత ఘాట్‌రోడ్లు!

## శేషాచలం రెండోఘాట్‌లో నిరంతరాయంగా ప్లాస్టిక్ వ్యర్థాల ఏరివేత

**పి.పద్మనాభమ్/తిరుమల**

ప్రతినిత్యం ఏడుకొండలకు చేరుకొంటున్న లక్షమందికిపైగా భక్తులు, ఐదువేల వరకు వాహనాలు దేశవిదేశాల నుంచి తరలివస్తున్న యాత్రికులు వినియోగించి పడేసిన ప్లాస్టిక్ నిరుపయోగ వ్యర్థాలు తొలగింపు ప్రక్రియను తిరుమల తిరుపతి దేవస్థానం ఒక మహాయజ్ఞంలా సవాల్‌గా తీసుకుంది. తిరుమల ఘాట్‌రోడ్లు పరిసరాలతోబాటు సమీపంలోని అటవీప్రాంతంలో భారీగా టన్నులకొద్దీ పేరుకుపోయిన ప్లాస్టిక్‌ను పూర్తిగా తోలగించి 'సుందర తిరుమల శుద్ధతిరుమల' గా తీర్చిదిద్దేందుకు టిటిడి అధికారులతోబాటు తిరుపతి జిల్లా యంత్రాంగం, ఉన్నతాధికారులు స్వచ్ఛందంగా సేవ చేయడానికి ఉపక్రమించారు. ఈ కార్యక్రమంలో తొలి అడుగుగా మే 13వతేదీ రెండవశనివారం 'సామూహిక శ్రమదానం' చేపట్టి విజయవంతంగా తిరుపతి నుంచి తిరుమలకు చేరుకునే రెండోఘాట్‌రోడ్డు, తిరుమల నుంచి తిరుపతికి వెళ్లే మొదటిఘాట్‌రోడ్డుతోబాటు అలిపిరి,శ్రీవారిమెట్టుమార్గం కాలినడకమార్గాల్లో పేరకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను, నిరుపయోగ వస్తువులను తొలగించారు. తొలిరోజు ప్రయోగంలోనే పేరుకుపోయిన నిరుపయోగ ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు మొదటిఘాట్ రోడ్డు(డౌన్ రోడ్డు)లో 582 సంచులు, రెండోఘా ట్‌రోడ్డు (అప్‌రోడ్డు)686 సంచులు, అలిపిరి నడకమార్గంలో 296సంచులు, శ్రీవారిమెట్టు నడకమార్గంలో 66 సంచులు మొత్తం 1590 సంచులలో వ్యర్థాలను తొలగించారు. ఒక్కరోజే దాదాపు ఐదుగంటలుపాటు చేపట్టిన సామూహిక శ్రమదానంలో ఇంత మొత్తంలో ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగించారంటే, ఇదే స్ఫూర్తితో ఇంకా నిల్వవున్న, పేరుకుపోయి కుళ్ళిన ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించేందుకు నిరంతరాయంగా ప్రక్రియను చేపడుతున్నారు. తొలుత తిరుమలకు చేరుకునే రెండోఘాట్‌రోడ్డు పరిసరాల్లోని అటవీప్రాంతంలో ఉన్న వాటిని తొలగించేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ శ్రమదానం ప్రతినెలా రెండవశనివారంగాక ప్రతిరోజూ నిరంతరాయంగా చేపట్టేందుకు సిద్ధమయ్యారు. దేశంలోని నలుమూలలనుంచి తిరుమలక్షేత్రానికి వచ్చే భక్తులు కూడా పరిశుభ్రతను పరిరక్షించడం తమ బాధ్యతగా భావించాలని,నిర్ధేశించిన ప్రదేశాల్లోనే ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను పారవేయాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి విజ్ఞప్తి చేశారు.

శేషాచలంకొండల్లోని తిరుమలపుణ్యక్షేత్రం ప్రపంచస్థాయిలో ఖ్యాతిచెందింది. పర్యావరణ పరిరక్షణతోబాటు కాలుష్యనియంత్రణ చేపట్టేందుకు మూడుసంవత్సరాల క్రిందట తిరుమలను "ం సంపూర్ణ ప్లాస్టిక్ రహిత క్షేత్రం"గా తీర్చిదిద్దే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఇందుకు 2020నుంచి ఇప్పటి వరకు పూర్తిగా ప్లాస్టిక్ నీళ్ళసీసాలుగానీ, ప్లాస్టిక్ సంచులుగానీ యాత్రికులేగాక తిరుమల స్థానికులు,వ్యాపారులు తీసుకురాకుండా నిషేధించారు. భక్తులు మంచినీటికోసం గాజుసీసాల నీటిని సరఫరా చేసేలా చర్యలు తీసుకున్నారు. మూడేళ్ళలో సంపూర్ణప్లాస్టిక్ నిషేధం అమలు విజయవంతం కావడంతో ప్రస్తుతం తిరుపతి అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద ప్లాస్టిక్ నీళ్ళసీసాలేగాక ప్లాస్టిక్ సంచులు కూడా తిరుమలకు అనుమతించడంలేదు. ఈ నేపథ్యంలో తిరుమలకొండకు ప్రధాన ఘాట్‌రోడ్లు తిరుపతి నుంచి వచ్చే రెండవఘాట్,తిరుమలనుంచి వెళ్ళే మొదటిఘాట్‌రోడ్డు(సుమారు 18-20 కిలో మీటర్లు)లతోబాటు అలిపిరి కాలి నడక మార్గం(ఘాట్ సెక్షన్8కిలో మీటర్లు), ≫2



## ఎస్సీ విద్యార్థుల కోసం విశాఖలో నీట్, జెఇఇ

# శిక్షణ కేంద్రం

## 56 అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ కేంద్రాలు

## మంత్రి మేరుగు నాగార్జున

**సచివాలయం, మే23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎస్సీ విద్యార్థుల ప్రస్తుతం ఉన్న నీట్, జేఈఈ శిక్షణ కేంద్రాలు కాకుండా అదనంగా మరో శిక్షణ కేంద్రాన్ని విశాఖ జిల్లాలోని మధురవాడలో ప్రారంభించన్నుట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగు నాగార్జున వెల్లడించారు. ఎస్సీ గురుకుల విద్యార్థులు పదోతరగతి, ఇంటర్ పరీక్షల్లో మరింత మెరుగైన ఫలితాలను సాధించేందుకు వీలుగా 56 అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ కేంద్రాలను కూడా ఏర్పాటు చేశామని చెప్పారు. రాష్ట్ర ≫2

# అవినాష్ వర్సెస్ సిబిఐ

## కొనసాగుతున్న హైడ్రామా

## కర్నూలుకు చేరుకున్న ఎంపి అభిమానులు

## సిఆర్పీఎఫ్ పోలీసులపై నిరసన

## ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల ఆందోళన

**కర్నూలు, మే 23, ప్రభాతవార్త :** కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి వర్సెస్ సిబిఐ అధికారుల మధ్యలో నడుస్తున్న హైడ్రామా మంగళవారం కూడా కొనసాగింది. బుధవారంకూడా ఇదే డ్రామా నడుస్తుందా..అంటే ఎవరు చెప్పలేని పరిస్థితి. అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ విషయం గురువారం తెలంగాణ హైకోర్టులో తేలనుంది. అప్పటివరకు ఇదే డ్రామా సాగుతుందా లేక డ్రామాలో ట్విస్టులు చోటు చేసుకుంటాయా అన్నది ఆసక్తికరం. ఏది ఏమైనా కర్నూలు నగరంలో ఎంపీ అవినాష్‌రెడ్డి అరెస్టుకు సంబంధించి జరుగుతున్న డ్రామాలు మంగళవారంనాటి ఎపిసోడ్లో ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యేలతోపాటు ఇతర ప్రజాప్రతినిధులు, మున్సిపాలిటీ చైర్మన్లు నిరసన తెలియజేస్తూ సిబిఐకి వ్యతిరేకత తెలిపారు. తల్లి ఆరోగ్యం చూసుకుంటున్న కొడుకును అంత అత్యవసరంగా అరెస్టు చేయాల్సిన అవసరం ఉందా... అంటూ సిఆర్పీఎఫ్ పోలీసులను అడ్డుకున్నారు. అయితే సిఆర్పీఎఫ్ పోలీసులు సిబిఐ అరెస్టును ఉద్దేశించి అక్కడికి వెళ్లారా..లేక అక్కడికి వచ్చిన వేల సంఖ్యలో ఉన్న అభిమానులను కంట్రోల్ చేసేందుకు అక్కడికి వెళ్లారా అనేది స్పష్టంగా తెలియడంలేదు. కానీ సుప్రీంకోర్టు తీర్పు తర్వాత విశ్వభారతి ఆసుపత్రి వద్ద వాతావరణంలో కొంత మార్పు చోటుచేసుకుంది. ఆయన బెయిల్ పిటిషన్ విచారించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఆ మేరకు 25వ తేదీ తెలంగాణ హైకోర్టులో విచారణ జరపనుంది. సదరు విచారణలో ఆయనకు ముందస్తు బెయిల్ కచ్చితంగా వస్తుంది అన్నది నాయకుల వాదన. దీంతో సుప్రీంకోర్టు తీర్పు తర్వాత వాతావరణంలో మార్పు వచ్చింది. ముందస్తు బెయిల్‌కు వెళ్లకముందే సిబిఐ అధికారులు అరెస్టుకు వచ్చే అవకాశం ఉంది అన్న కోణంలో కర్నూలు మాజీ ఎమ్మెల్యే ≫2

# గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన టిడిపి నేతలు

2లో



మంగళవారం రాజ్‌భవన్ వెలుపల మీడియాతో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

## గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన టిడిపి నేతలు

**విజయవాడ,మే23(ప్రభాతవార్తప్రతినిధి):** వివేకా హత్య కేసులో నిందితుడిగా ఉన్న ఎంపీ అవినాష్‌రెడ్డిని కాపాడేందుకు పోలీసు వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారని తెలుగుదేశంనేతలు ఆరోపించారు. మంగళవారం సాయంత్రం విజయవాడలోని రాజ్‌భవన్‌లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ వారు కలిసి కర్నూలు విశ్వభారతి ఆస్పత్రి వద్ద హైడ్రామాపై సమీక్షించాలని కోరుతూ వినతి పత్రం అందించారు.అతి స్వల్పకాలం వారితో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ మాట్లాడి బయటకు పంపించారు.అనంతరం రాజ్‌భవన్ వెలుపల టీడీపీ నేత వర్ల రామయ్య మీడియాతో మాట్లాడుతూ పది మంది ఆకు రౌడీలు వచ్చి అరెస్ట్ చేయడానికి వీల్లేదంటే సీబీఐ అధికారులు వెనక్కి వెళ్ళి పోతారా ? అని ప్రశ్నించారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వేలాదిమంది టీడీపీ రోడ్లపైకి వస్తే వాళ్లను కంట్రోల్ చేస్తారు. ప్రతిపక్షనేతలు రోడ్లపైకి రాకుండా హౌస్ అరెస్టులు చేసారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితుడు భారీగా ఊరేగింపు వస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.సీబీఐ అధికారులు వస్తే స్థానిక పోలీసు భయపడతారు.అటువంటి జగన్‌నాయకత్వంలో స్థానిక పోలీసులే సీబీఐ అధికారులు బెదిరిస్తున్నారన్నారు.ఈవిషయాలన్నీ గవర్నర్ వివరించామన్నారు.టీడీపీ నేతలు గద్దె రామ్మోహనరావు, బొండా ఉమామహేశ్వరరావు, ఆలపాటి రాజేంద్రప్రసాద్ తదితరులు గవర్నర్ ను కలిసిన వారిలో ఉన్నారు.

## ఈ బంధం.. బలోపేతం

పరిగణింపబడుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఎదురయిన సవాళ్లను ధీటుగా ఎదుర్కొని నిలబడిన దేశం ఒక్క భారత్‌మాత్రమేనని ప్రపంచ బ్యాంకు రేటింగ్ ఇచ్చిందన్నారు. సవాళ్లు, సమస్యలు వెంటాడుతున్నా భారత్ రికార్డుస్థాయిలో ఎగుమతులు నిర్వహించిందని, అనేదేశాల్లో బ్యాంకింగ్ వ్యవస్థలు కుప్పకూలాయని భారత్‌లో మాత్రం శక్తివంతంగా,పటిష్ఠంగా ఉన్నాయని ప్రపంచదేశాల బ్యాంకింగ్‌ను పునులు ప్రశంసిస్తున్నారన్నారు. ప్రస్తుతంప్రపంచంలో భారత్ శరవేగంగా అభివృద్ధిచెందుతున్న దేశం అని కొవిడ్‌కాలంలో నిర్వహించిన సార్వత్రిక టీకా కార్యాచరణ ప్రపంచదేశాలు అనుసరించాయని చెప్పిన మోదీ స్మార్ట్‌ఫోన్ డేటా వినియోగంలోను, ఫిన్‌టెక్ రంగం, పాల ఉత్పత్తిలో కూడా భారత్ నంబర్‌వన్‌గా నిలుస్తోందని చెప్పారు. ఇంటర్నెట్ వందదారుల్లో భారత్ రెండోస్థానంలో ఉందని, మొబైల్‌ఫోన్ల ఉత్పత్తి, ధాన్యం, గోధుమలు, వెరకు ఉత్పత్తి, పండ్ల ఉత్పత్తి, కూరగాయల ఉత్పత్తిలోనూ రెండోస్థానంలో ఉందన్నారు. ప్రపంచంలోనే భారత్ మూడో అతిపెద్ద స్టార్టప్ ఎకోవ్యవస్థను కలిగి ఉందని, ఆటోమొబైల్, సివిల్ ఏవియేషన్ మార్కెట్లపరంగా ప్రపంచంలోనే మూడో అతిపెద్ద మార్కెట్‌గా భారత్ నిలిచిందన్నారు. ఇదే సదస్సులో పాల్గొన్న ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోని అల్బనీస్ మాట్లాడుతూ ప్రధానిమోదీ ఎక్కడకు వెళ్లినా ఆయనకు రాక్‌స్టార్ స్వాగతం లభించిందంటూ అమెరికా గాయకుడు బ్రూస్ స్ప్రింగ్‌స్టీన్‌తో మోడిని పోల్చారు. గత ఏడాది ఇదేవేదికపై ఆ సింగర్‌ను చూసానని, అయితే మోడీకి లభించినంత రాక్‌స్టార్ స్వాగతం ఆతడికి లభించలేదన్నారు. మోడీ రాకసందర్భంగా క్వాంటాస్ ఎయిర్‌వేస్‌కు చెందిన చార్టర్డ్ విమానాని మోడీ ఎయిర్‌వేస్‌గా రీబ్రాండ్‌చేసి మెల్‌బోర్న్‌కు తీసుకువచ్చారు. క్వీన్స్‌ల్యాండ్‌నుంచి మోడీ ఎక్స్‌ప్రెస్ అనే ఛార్టర్డ్ విమానం సిడ్నీకి వచ్చింది. మోడీ ప్రసంగానికి లభించిన విశేష ఆధరణను చూసిఆస్ట్రేలియా ప్రధానిసైతం విస్తుపోయారు. బుధవారం ఇద్దరు నేతలమధ్య వాణిజ్యం, పెట్టుబడులు, పునరుత్పత్తి ఇంధనం, రక్షణరంగం, భద్రత, సహకారం రంగాలపై ద్వైపాక్షిక భేటీ జరుగుతుంది.

## ఉద్యోగాలు స్థానికులకే

సంబంధించి చదువు పూర్తి చేసుకుని బయటకు వచ్చిన ప్రత్యేకంగా శిక్షణతీసుకుని పనిలేకుండా ..డిగ్రీలో లక్ష్య పాఠ్యాంశాలకు అనుగుణంగా విద్యార్థి అవసరమైన విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి వీలు చిక్కుతుందన్నారు.ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశలో అన్ని అవకాశాలను అందిపుచ్చుకుంటుందన్నారు.ఇందులో భాగంగానే ఐఎస్‌బి భాగస్వామ్యంతో ఎమ్ఎస్ఎంఈ కంపెనీలను ఏపీకి తీసుకువచ్చి నిరుద్యోగ సమస్యను తీర్చడంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామన్నారు. ముఖ్యంగా మహిళా సాధికారత, గ్రామీణ యువతకు స్థానికంగా ఉద్యోగాలందించే మరింత దోహదం చూపడానికి తగ్గ కార్యాచరణలో ఐఎస్‌బి భాగస్వామ్యంతో ఎమ్ఎస్ఎంఈ కంపెనీలను ఏపీకి తీసుకువచ్చి నిరుద్యోగసమస్యను తీర్చడంపై ప్రత్యేకశ్రద్ధ వహిస్తామన్నారు. పరిశ్రమల స్థాపన ద్వారా రాష్ట్ర ఆర్థిక పురోభివృద్ధితో పాటుగా,విస్తారంగా యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు.పారిశ్రామికాభివృద్ధి ధ్యేయంతోనే హైఎండ్ ఐటీ స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించిందని.నూతన పారి శ్రామిక విధానాన్ని ఉపాధి అవకాశ కల్పన, ప్రాంతాల నడుమ సమతుల్యత,పర్యావరణ పరిరక్షణాంశాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించామన్నారు.ప్రస్తుతం వున్న పరిశ్రమలు మరింత మెరుగ్గా నడిపేవిధంగా చేయూతనిస్తూనే, విదేశీ పెట్టుబడుల ఆకర్షణ దిశగా కేంద్రీకరించి కార్యాచరణ ప్రణాళికను అమలు చేయనున్నట్లు అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు.మౌలిక సదుపాయాలు,నైపుణ్యాభివృద్ధి రంగాల్లో కీలకచర్యల ద్వారా పారిశ్రామిక ప్రగతికి తోడ్పాటును అందించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు.పరిశ్రమల స్థాపనలో ఉన్న కాలాన్ని తగ్గించడం,అందు కోసం మౌలిక సదుపాయాలు వృద్ధి చేయడం..వెనుకబడిన వర్గాల సామాజికాభివృద్ధికి ప్రత్యేక చర్యలను చేపట్టే విధంగా పలు అంశాలు పారిశ్రామిక పాలసీలో అంతర్భాగంగా ఉన్నట్లు అధికారులు సీఎం జగన్‌కు చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఉత్తమ మానవ వనరులను,పరిశ్రమలకు అందించడంలోను, పారిశ్రామికాభివృద్ధి దిశలో ఈ కాలేజీలు కీలక పాత్ర వహిస్తాయన్నారు. స్కిల్‌డెవలప్‌మెంట్ కాలేజీల్లో కోర్సులు, పాఠ్యప్రణాళిక తయారీ విషయంలో ఒక నిర్దిష్ట కార్యాచరణ ఉండాలన్నారు. సిల్క్ డెవలప్‌మెంట్ కళాశాలల కోసం ఇప్పటి వరకు 20స్థలాలను గుర్తించినట్లు సీఎం జగన్మోహనరెడ్డికి అధికారులు వివరించారు.వివిధ రకాల కోర్సులకు సంబంధించిన పాఠ్య ప్రణాళికను సిద్ధం చేసినట్లు చెప్పారు.ఫినిషింగ్ స్కిల్ కోర్సులు, ప్రత్యామ్నాయ ఉపాధి కోర్సులు ఉన్నాయని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.మొత్తంగా 162 కోర్సులకుపైగా అమలులోకి తీసుకుని రావడం ద్వారా కాలేజీల్లో నైపుణ్యాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఇందులో 127 కోర్సుల్లో ఫినిషింగ్ స్కిల్స్,35 ప్రత్యామ్నాయ ఉపాధికోర్సులు ఉన్నట్లు తెలిపారు.పరిశ్రమల అవసరాలపై సర్వే చేసి దాని ప్రకారం కోర్సులను నిర్ణయించామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులు తెలిపారు.పాఠ్య ప్రణాళిక తయారీలో నాలుగు అంతర్జాతీయ సంస్థల భాగస్వామ్యం తీసుకున్నామని తెలిపారు.సింగపూర్ పాలిటెక్నిక్,ఐబిఎమ్,వాన్ హల్ లారెన్‌స్టైన్ యూనివర్శిటీ ఆఫ్ అప్లైడ్ సైన్సెస్,డిపార్ట్‌మెంట్ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ భాగస్వామ్యాన్ని తీసుకున్నట్లు వివరించారు.మరో 23 ప్రఖ్యాత సంస్థల భాగస్వామ్యం వారితో ఎంఓయూలకు సిద్ధమయ్యామన్నారు.మరో 35 సంస్థలతో చర్చలు నడుస్తున్నాయని అధికారులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నవివరంగా తెలిపారు.ల్యాబ్ ఏర్పాట్లు, పాఠ్యప్రణాళికలో వీరి సహకారం తీసుకుంటున్నామన్నారు. ఎంఓయూలకు సిద్ధమైన వాటిలో డెల్, హెచ్‌పీ,టీసీఎస్,ఐబీఎం,బియోకాన్,టాటా తదితర కంపెనీలు ఉన్నాయన్నారు.వ్యవసాయంలో ఉపయోగించే యంత్రాల వినియోగం,వాటి మరమ్మత్తులపైన శిక్షణ ఇవ్వాలని సీఎం వైఎస్ జగన్ సమావేశంలో అధికారులను ఆదేశించారు.ఆర్థికశాఖ అధికారులతో కూర్చుని నిర్మాణానికి ప్రణాళికను సిద్ధం చేసుకుని పనులు సత్వరం జరిపించాలన్నారు.హైఎండ్ స్కిల్స్‌తో పాటు ప్రతి కాలేజీలో కూడా ఏసీలు,ప్లంబింగ్,భవన నిర్మాణ తదితర పనులపైన యువతకు శిక్షణ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసారు. ప్రభుత్వం ప్రత్యేక యువతకు చదువులు పూర్తయిన వెంటనే ఉపాధి,ఉద్యోగ అవకాశాలు లభించేలా చర్యలు చేపట్టాల్సివుందన్నారు.ఇందులో భాగంగా పార్లమెంటు నియోజకవర్గంలో ఒక నైపుణ్యాభివృద్ధి.కళాశాల ఉండే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయదలిచిన 30కి పైగా కళాశాలల నిర్మాణం సత్వరం జరగాలి.అనుకున్న సమయానికి ఇవి అందుబాటులోకి రావాలన్నారు.ఇందుకు అనుగుణంగా పాఠ్యప్రణాళికను రూపకల్పనను పూర్తి చేయాలన్నారు.కళాశాల విద్యను పూర్తి చేసుకుని వచ్చే ప్రతి విద్యార్థికి ఆ వెనువెంటనే ఉద్యోగమో,ఉపాధి అవకాశమో కల్పించాలన్నది ప్రభుత్వ కీలక ఉద్దేశమన్నారు,ఇందుకుఅనుగుణంగా నైపుణ్యాభివృద్ధి కళాశాలల నిర్మాణం కోసం స్థలాల గుర్తింపు ప్రక్రియను సత్వరం పూర్తిచేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు.



మంగళవారం కోల్‌కతాలో బెంగాల్ సిఎం మమతో భేటీ అయిన ఢిల్లీ సిఎం కేజ్రీవాల్, పంజాబ్ సిఎం భగవంత్ మాన్

## 'సివిల్స్'లో తెలుగుమెరుపులు

ఏపీకి చెందిన పవన్‌దత్తా 22వ ర్యాంక్‌ను సాధించింది. సివిల్స్-2022కి సంబంధించిన ఫలితాలను యూపీఎస్సీ మంగళవారం ప్రకటించింది. మొత్తం 933 మందిని యూపీఎస్సీ ఎంపిక చేసింది. వారిలో జనరల్ కోటాలో 345 మంది ఉండగా.. ఈడబ్ల్యూఎస్ నుంచి 99 మంది.. ఓబీసీ నుంచి 263 మంది.. ఎస్సీ నుంచి 154 మంది.. ఎస్టీ నుంచి 72 మంది ఉన్నారు. కేడర్ వారీగా చూస్తే 180 మంది ఐఏఎస్ సర్వీసుకు, 38 మంది ఐఎఫ్ఎస్‌కు ఎంపిక కాగా.. 200 మంది ఐపీఎస్‌కు ఎంపికయ్యారు. వీరు కాకుండా సెంట్రల్ సర్వీసెస్‌లోని గ్రూప్-ఏ కేటగిరీలో 473 మంది.. గ్రూప్-బీలో 131 మ ంది ఎంపికైనట్టు యూపీఎస్సీ ప్రకటించింది.

### సివిల్స్‌లో ర్యాంకులు సాధించిన తెలుగు అభ్యర్థులు

సివిల్స్-2022 ఫలితాల్లో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు తమ సత్తా చాటారు. తెలంగాణకు చెందిన ఉమా హారతి ఏకంగా ఆలిండియా 3వ ర్యాంక్ సాధించగా.. ఏపీలోని తిరుపతికి చెందిన పవన్‌దత్తా 22వ ర్యాంక్ సాధించింది. తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రికి చెందిన తరుణ్ పట్నాయక్ 33వ ర్యాంక్ సాధించారు. వరంగల్‌కు చెందిన సాయి ఆశ్రిత్ 40వ ర్యాంక్‌ను సాధించారు. వీరు కాకుండా ర్యాంకులు సాధించిన వార వివరాలు..

| ర్యాంక్ | పేరు |
|---|---|
| 33 | తరుణ్ పట్నాయక్ |
| 35 | అజ్మీరా సంకేత్ కుమార్ |
| 40 | శాఖమూరి శ్రీయి ఆశ్రిత్ |
| 60 | సాయి ప్రణవ్ |
| 94 | ఆవుల సాయికృష్ణ |
| 110 | నిధి పాయ్ |
| 132 | ఏనుగు శివమారుతీరెడ్డి |
| 157 | రాళ్లపల్లి వసంతకుమార్ |
| 200 | కమతం మహేష్ కుమార్ |
| 217 | రావుల జయసింహారెడ్డి |
| 243 | సాహిత్య |
| 257 | అంకుర్ కుమార్ |
| 270 | బి ఉమామహేశ్వర్‌రెడ్డి |
| 285 | చల్లా కళ్యాణి |
| 292 | పి విష్ణువర్ధన్‌రెడ్డి |
| 293 | సాయికృష్ణ |
| 311 | లక్ష్మీ సుజిత |
| 346 | ఎస్ చేతనారెడ్డి |
| 362 | యారగట్టి శ్రుతి |
| 376 | సోనియా కటారియా |
| 384 | యప్పలపల్లి సుష్మిత |
| 410 | రేవయ్య |
| 426 | సీహెచ్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి |
| 462 | బొల్లిపల్లి వినూత్న |
| 548 | దామెర హిమ వంశీ |
| 550 | రేవూడి నవీన్ చక్రవర్తి |
| 558 | కొట్టె రుత్విక్ సాయి |
| 566 | తమ్మదడ్డి పద్మన్న |
| 583 | ఎర్రంశెట్టి రమణి |
| 607 | భవిరి సంతోష్ కుమార్ |
| 640 | తమ్మల సాయికృష్ణారెడ్డి |
| 694 | పసులూరి రవికిరణ్ |
| 742 | సాయినాథ్ రాందేని |
| 772 | రెడ్డి భార్గవ్ |
| 868 | నాగుల కృపాకర్ |

## ఎస్సీ విద్యార్థుల కోసం విశాఖలో నీట్, జెఇఇ శిక్షణ కేంద్రం

సచివాలయంలో మంగళవారం జరిగిన అంబేద్కర్ ఎస్సీ గురుకుల విద్యాలయాల సంస్థ జిల్లా కోఆర్డినేటర్ల సమీక్షా సమావేశంలో నాగార్జున మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో ఎస్సీ బాలుర కోసం అడవి తక్కెళ్లపాడు, చిన్నటేకూరులోనూ బాలికల కోసం ఈడ్పుగల్లులోనూ నీట్, జేఈఈ శిక్షణ కేంద్రాలు ఉన్నాయనితెలిపారు. గురుకులాల్లో ఒక్క సీటు కూడా ఖాళీగా మిగిలిపోకుండా చూసుకోవాలని నాగార్జున ఆదేశించారు. ప్రిన్సిపాల్స్‌కు ఎక్కడ పోస్టింగ్ ఇస్తే అక్కడకు వెళ్లి తీరాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ జయలక్ష్మి, గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శిపావనమూర్తి, సంయుక్త కార్యదర్శిశివరావు,ఏఎంఓ ఎస్‌సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## సుందర తిరుమల..శుద్ధి తిరుమల

శ్రీవారిమెట్టుమార్గం(4కిలోమీటర్లు)వెంబడి ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త పేరుకుపోయాయి. ఈ పరిసరాల్లో యాత్రికులు వినియోగించి పడేసిన నిరుపయోగమైనవి కుళ్ళిపోయాయి. ఇలా ఘాట్‌రోడ్లు, కాలి నడక మార్గాల్లో ఏళ్ళతరబడి పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల మరింత పర్యావరణం దెబ్బతినే అవకాశం ఉండటం, భారీ వర్షాలు కురిసినా, వరదలు వచ్చినా శేషాచలం కొండల్లోంచి వరదనీరు సాఫీగా ప్రవహించేందుకు ప్లాస్టిక్ వ్యర్థాలు అడ్డుగామారుతాయి. దీన్ని గుర్తించిన టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి కొండపైనేగాక ఘాట్‌రోడ్లు,నడకమార్గాల్లో కూడా పూర్తిగా ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా చూడాలని కార్యాచరణ రూపొందించారు. దీన్ని పక్కాగా అమలుచేసేలా వ్యూహాన్ని రచించి అమలుచేసేందుకు సిద్ధమయ్యారు. ఒక్కరోజే సామూహిక శ్రమదానంలో అంతభారీగా వ్యర్థాలను తొలగించడంతో నిరంతరాయంగా ఈ ప్రక్రియ చేపట్టేలా మంచి నిర్ణయం తీసుకున్నారు. దాదాపు దశాబ్దకాలంగా ఘాట్‌రోడ్లపై, పరిసరాల్లోని అటవీప్రాంతాల్లో భక్తులు వాడి పడేసిన ప్లాస్టిక్‌వ్యర్థాలను సంపూర్ణంగా తొలగించడమే లక్ష్యంగా తీసుకుని ప్రత్యేక సిబ్బంది సహాయంతో ముందుకు కదులుతున్నారు. ఈ ఆశయం సంపూర్ణంగా విజయవంతం కావాలనేది తిరుపతి జిల్లా యంత్రాంగం, భక్తుల అభిప్రాయం. మళ్ళీ జూన్ నెలలో రెండవశనివారం చేపట్టనున్న 'సామూహిక శ్రమదానం' కార్యక్రమంలోపు ఘాట్‌రోడ్లు ప్లాస్టిక్ రహితంగా చూడాలనేది టిటిడి ఇఒ ధర్మారెడ్డి ఆశయం.



మంగళవారం ఢిల్లీ నుంచి చండీఘర్‌కు ట్రక్కులో ప్రయాణించిన రాహుల్

## అవినాష్ వర్సెస్ సిబిఐ

ఎస్వీ మోహన్ రెడ్డి, సమీప కోడుమూరు నియోజకవర్గ ప్రస్తుత ఎమ్మెల్యే సుధాకర్, ఎమ్మిగనూరు మున్సిపల్ చైర్మన్, అనంతపురం జిల్లాకు చెం దిన స్థానిక సంస్థల ప్రతినిధులు ఆస్పత్రి ముందు తివాచీలు పరుచుకొని రోడ్డుపై కూర్చున్నారు. అదే సమయానికి సిఆర్పిఎఫ్ రోప్ పార్టీ అక్కడికి వచ్చింది.వారితోపాటు సిబిఐ అధికారులు ఎవరూ లేకపోవడం గమనార్హం. పోలీసులు భద్రత కోసం వచ్చారా.. ముందస్తు చర్యల కోసం వచ్చారా.. తెలియదు. అయితే అప్పటికే అక్కడ రోడ్డుపై కూర్చుని ఉన్న నాయకులు సిఆర్పిఎఫ్ బలగాలకు వ్యతిరేకంగా కేకలు వేశారు. అవసరం లేదు వెళ్లిపోండి... తల్లి ఆరోగ్యం కూడా చూసుకోవాల్సిన అవసరం లేదా...మీకు తల్లులు లేరా..మానవత్వం లేదా... మమ్మల్ని దాటి వెళతారా అంటూ ఎవరికి తోచిన రీతీలో వారు సిఆర్పిఎఫ్ పోలీసులపై మండిపడ్డారు. కొద్దిసేపు ఉన్న తర్వాత సిఆర్పిఎఫ్ బలగాలు వెళ్లిపోయాయి. అయితే ఇక్కడే ఒక చిన్న ట్విస్ట్ చోటుచేసుకుంది నిన్న సోమవారం ఉదయం నుంచి కర్నూల్‌లో మకాం వేసిన సిబిఐ అధికారులు మంగళవారం సాయంత్రానికి ఎవరూ లేకుండావెళ్ళిపోయారు. వారు మకాం వేసిన పోలీస్ గెస్ట్‌హౌస్ ఖాళీ చేసి వెళ్లిపోయారు. వారి వాహనాలన్నీ కర్నూలు నుంచి వెళ్ళిపోయాయి. మరి అరెస్టు విరమించుకున్నారా... లేక అవినాష్ వర్గాన్ని దృష్టి మళ్లించి అరెస్టు చేస్తారా..అన్న విషయంపై స్పష్టత రావడంలేదు. ఏది ఏమైనా గురువారం అవినాష్ ముందస్తుబెయిల్ పై హైకోర్టు నిర్ణయం కొనసాగుతూనే ఉంటుంది. కాగా మంగళవారం నాటి ఎపిసోడ్లో ఒక ఫోటో జర్నలిస్ట్ పై దాడి చేశారు. సిఆర్పిఎఫ్ పోలీసు బలగాలపై నిరసన వ్యక్తం చేశారు. విశ్వ భారతి ఆస్పత్రి సమీపంలో సుమారు 150 కార్లు ఆగి ఉన్నాయి అందులో దాదాపు 40 కార్లకు రిజిస్ట్రేషన్ నెంబర్లు కూడా లేకపో వడం గమనార్హం. ఇక మొత్తానికి అవినాష్ అరెస్ట్ ఎపిసోడ్లో మంగళవారం నాటికి సుమారుగా 3000మంది కర్నూలునగరం చేరుకున్నట్లు అంచనా. ఈ నేపథ్యంలో మంగళవారం అర్ధరాత్రి అరెస్టు చేస్తారని ఒక అంచనాలేదు బుధవారం అరెస్ట్ చేస్తారని మరో పుకారు. ఇలాఎవరికి తోచిన విశ్లేషణ వారుచెప్తున్నారు. అయితే స్పష్టత ఇవ్వాల్సిన సిపిఐ అధికారులు కానీ, జిల్లా పోలీసులు కానీ, ఇతర ప్రజాప్రతినిధులు గాని ఎవరు ఈ విషయంలో ఎలాంటి స్పష్టత ఇవ్వడం లేదు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:23/05/23

DAY - SINGAM SERIES Dr No:188
1st Prize Rs.100000/- 863337
2nd Prize Rs.7000/- 17677
3rd Prize Rs.3500/-
03001 10347 20492 21487 32289
34832 43064 52285 56218 57366
4th Prize Rs.200/-
1021 1066 2180 4906 5045 5153 5994
8662 8674 9032
5th Prize Rs.100/-
0747 2018 2540 4860 5565 6148 8140
8166 8360 9504
6th Prize Rs.50/-
0081 1639 3732 5336 7439 8199 9107
0208 1990 3776 5479 7458 8259 9306
0334 2230 3930 5597 7468 8295 9379
0398 2667 4041 5897 7517 8325 9384
0434 2905 4183 5991 7602 8419 9388
0505 2912 4273 6031 7618 8437 9440
0736 2952 4599 6111 7684 8518 9559
0935 2972 4705 6117 7718 8590 9740
1018 3023 4714 6366 7791 8658 9918
1100 3199 4833 6480 7849 8677 9954
1215 3202 4912 6498 7854 8708
1226 3223 4929 6777 7887 8729
1280 3238 4959 7206 7925 8782
1295 3453 5146 7231 7988 8994
1449 3638 5309 7428 8164 9001

DAY - KUIL SERIES Dr No:188
1st Prize Rs.100000/- 914390
2nd Prize Rs.7000/- 95713
3rd Prize Rs.3500/-
02229 05441 19325 30319 31418
31580 36122 74258 78173 93963
4th Prize Rs.200/-
0287 1615 3147 3606 4698 6574 7266
8677 9810 9987
5th Prize Rs.100/-
0504 0924 2082 4475 4722 4765 4920
6286 8662 9360
6th Prize Rs.50/-
0022 1628 3534 5048 6099 7416 9260
0047 1656 3579 5052 6120 7505 9304
0311 2027 3841 5053 6179 7651 9336
0738 2121 3873 5105 6203 7690 9430
0841 2152 4163 5113 6410 7948 9540
0847 2390 4212 5130 6457 8372 9549
0871 2418 4264 5325 6465 8392 9635
0896 2449 4500 5343 6628 8507 9777
0899 2593 4561 5462 6781 8604 9857
1063 2604 4565 5640 6858 8828 9935
1236 2644 4659 5746 6878 9006
1246 2875 4672 5867 7064 9167
1291 3238 4851 5920 7165 9188
1436 3384 4897 5990 7171 9191
1599 3391 5042 6005 7310 9257

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:23/05/23

DAY - ROSA SERIES Dr No:188
1st Prize Rs.100000/- 246247
2nd Prize Rs.7000/- 21253
3rd Prize Rs.3500/-
10961 21241 39060 42372 45686
45840 51355 61915 69034 92646
4th Prize Rs.200/-
0372 1535 2238 3182 4835 5592 6513
8554 8588 9535
5th Prize Rs.100/-
1272 3449 4457 4971 5313 5756 8260
8329 8364 9476
6th Prize Rs.50/-
0086 1611 3313 4408 6009 7468 9046
0401 1645 3397 4537 6171 7481 9202
0466 1866 3418 4584 6314 7517 9239
0607 1952 3528 4596 6322 7752 9325
0646 2054 3546 4632 6517 7765 9483
0791 2071 3647 4698 6753 7776 9548
0888 2140 3668 4782 6773 7795 9610
0952 2189 3675 5249 7043 8193 9813
0972 2298 3813 5296 7133 8225 9918
0975 2416 4048 5410 7192 8323 9976
1145 2507 4087 5466 7206 8404
1243 2544 4093 5485 7268 8421
1262 2687 4329 5521 7274 8520
1311 2920 4353 5597 7404 8550
1575 3085 4360 5617 7424 9036

DAY - DEAR SERIES Dr No:188
1st Prize Rs.100000/- 168562
2nd Prize Rs.7000/- 02598
3rd Prize Rs.3500/-
08455 14959 15540 45148 47614
50139 57481 72689 95712 97128
4th Prize Rs.200/-
0121 2416 2708 4880 5302 5684 6834
7899 9072 9421
5th Prize Rs.100/-
0049 0778 3425 5092 5486 6210 6668
8454 9730 9791
6th Prize Rs.50/-
0033 1733 3074 4334 6054 8128 9433
0162 1803 3135 4353 6057 8216 9459
0239 1906 3158 4465 6064 8248 9516
0255 2075 3207 4539 6094 8278 9518
0520 2078 3438 4659 6101 8497 9528
0528 2119 3466 4922 6291 8526 9571
0647 2305 3490 5038 6513 8907 9622
0832 2314 3660 5232 6624 8966 9752
0855 2539 3677 5265 6714 8974 9856
1070 2615 3684 5333 6752 8995 9893
1254 2621 3742 5725 7303 9121
1283 2740 3860 5917 7518 9170
1295 2822 3890 5920 7778 9313
1398 2926 4242 5951 7860 9322
1693 3002 4331 5990 8079 9393

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:23/05/23

DAY - THANGAM SERIES Dr No:188
1st Prize Rs.100000/- 438451
2nd Prize Rs.7000/- 21118
3rd Prize Rs.3500/-
00751 12497 17977 23750 27041
32118 48712 51940 61830 62659
4th Prize Rs.200/-
0072 1677 1853 4432 4959 5090 6428
6982 7910 9850
5th Prize Rs.100/-
1611 2158 2898 3711 4081 4777 5711
6877 7360 9032
6th Prize Rs.50/-
0001 0785 2155 3196 5169 6765 8308
0125 0953 2249 3236 5178 6931 8356
0183 1272 2268 3355 5211 7194 8665
0248 1404 2469 3617 5263 7228 8714
0261 1431 2514 3635 5310 7391 8862
0350 1574 2545 3852 5549 7510 8903
0353 1579 2640 4040 5703 7591 8950
0443 1604 2822 4114 5888 7650 9128
0464 1624 2879 4277 5969 7691 9875
0522 1691 2928 4456 6017 7727 9953
0535 1733 2947 4513 6068 7819
0554 1803 2965 4673 6524 8028
0623 2061 3084 4697 6615 8074
0693 2065 3142 4991 6721 8234
0705 2126 3189 5037 6758 8260

DAY - VAIRAM SERIES Dr No:47
1st Prize Rs.50000/- 214456
2nd Prize Rs.7000/- 77101
3rd Prize Rs.3500/-
04112 34488 44825 47345 52244
53578 61091 72932 85657 87969
4th Prize Rs.200/-
0943 4256 4418 6755 7206 7607 7713
7746 8727 9433
5th Prize Rs.100/-
0540 1503 4252 5086 5117 6867 7470
9599 9651 9828
6th Prize Rs.50/-
0286 2028 3362 4962 6665 7751 8990
0377 2154 3388 5032 6669 7783 9150
0496 2279 3729 5044 6740 7899 9248
0534 2426 3733 5184 6948 7903 9401
0733 2468 3736 5227 6974 7997 9440
0917 2533 3754 5263 7027 8222 9726
1008 2593 3783 5756 7144 8414 9743
1147 2815 4002 5779 7152 8417 9770
1302 2856 4087 5804 7248 8502 9915
1413 2922 4153 6009 7282 8551 9974
1473 2999 4174 6150 7325 8573
1684 3051 4394 6230 7348 8588
1835 3248 4649 6252 7418 8734
1988 3331 4873 6394 7533 8761
1991 3333 4960 6594 7712 8840

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:23/05/23

DAY - NALLANERAM SERIES Dr No:188
1st Prize Rs.50000/- 551446
2nd Prize Rs.7000/- 30493
3rd Prize Rs.3500/-
33449 42791 54393 65352 72452
73458 74606 75950 77120 95016
4th Prize Rs.200/-
1402 1642 2414 2869 3914 4726 6312
6646 6666 9466
5th Prize Rs.100/-
0578 0889 3779 5743 6203 6679 7112
8869 9061 9402
6th Prize Rs.50/-
0009 1523 3242 4833 6302 7618 8796
0121 1688 3257 4843 6356 7700 8859
0301 1750 3265 5059 6495 7742 8868
0429 1773 3397 5122 6590 7803 8903
0474 1886 3404 5279 6602 8005 9170
0534 1970 3586 5281 6613 8007 9222
0627 2082 3685 5315 6615 8079 9418
0692 2227 3693 5383 6688 8088 9572
0712 2287 3723 5432 6691 8100 9908
0892 2500 3762 5495 6706 8162 9937
0917 2878 3991 5667 6863 8390
0953 2879 4140 5737 6942 8420
1343 2985 4151 5766 6970 8452
1355 3160 4384 6032 7060 8575
1445 3215 4484 6236 7322 8653

DAY - MANI SERIES Dr No:47
1st Prize Rs.50000/- 637393
2nd Prize Rs.7000/- 47870
3rd Prize Rs.3500/-
06710 09909 25660 28534 46847
49680 81128 84548 86128 96761
4th Prize Rs.200/-
3070 3550 4844 5073 5685 6516 6659
7173 7263 7738
5th Prize Rs.100/-
1389 2010 2908 3362 4115 5205 5658
6424 9096 9631
6th Prize Rs.50/-
0040 1117 2654 4369 5392 7333 8745
0313 1208 2926 4440 5541 7477 8804
0387 1210 2936 4447 5625 7625 9124
0463 1401 2938 4456 5637 7772 9142
0491 1424 3205 4485 6002 8016 9194
0637 1443 3359 4541 6042 8038 9382
0701 1535 3797 4736 6327 8064 9568
0770 1642 3929 4921 6445 8261 9764
0803 1842 3933 4951 6507 8354 9767
0994 2080 4011 4976 6630 8374 9951
0996 2203 4031 5031 6727 8413
1001 2282 4227 5100 6819 8469
1033 2335 4261 5111 7148 8573
1070 2422 4300 5173 7199 8678
1075 2580 4329 5312 7317 8705

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:23/05/23

DAY - KUMARAN SERIES Dr No:188
1st Prize Rs.50000/- 538615
2nd Prize Rs.7000/- 24156
3rd Prize Rs.3500/-
11752 42846 43077 60525 60964
63461 64918 87409 88095 96786
4th Prize Rs.200/-
0680 1072 1163 1691 4518 4797 4827
6086 6430 9239
5th Prize Rs.100/-
0168 0603 1034 1170 1960 2025 5257
6223 6927 7031
6th Prize Rs.50/-
0186 2135 3445 5149 6414 8075 9361
0188 2222 3574 5209 6633 8113 9566
0397 2231 3594 5221 6693 8144 9687
0710 2312 3689 5248 7070 8251 9689
0871 2446 3749 5254 7080 8268 9706
0956 2612 3772 5653 7340 8353 9726
1075 2647 3792 5698 7360 8396 9756
1326 2694 3813 5709 7469 8561 9834
1367 2752 3907 5747 7519 8831 9969
1789 3108 4023 5809 7572 8919 9985
1813 3165 4044 5835 7611 8920
1942 3193 4070 5862 7617 8935
1977 3200 4326 5904 7637 8971
2060 3352 4397 6165 7725 9135
2128 3424 4999 6171 7772 9303

DAY - VISHNU SERIES Dr No:188
1st Prize Rs.50000/- 134587
2nd Prize Rs.7000/- 46524
3rd Prize Rs.3500/-
16758 28095 30783 33432 40393
50913 71876 74997 91839 94539
4th Prize Rs.200/-
0313 1644 1888 2408 3459 3963 4476
6050 6214 6440
5th Prize Rs.100/-
2705 2759 4173 4226 4827 6919 8332
8601 8721 9900
6th Prize Rs.50/-
0135 2517 3395 4781 6206 7940 9041
0515 2536 3450 4834 6210 7956 9219
0758 2625 3533 5152 6257 8031 9267
1023 2656 3593 5233 6365 8094 9280
1155 2691 3631 5255 6512 8175 9426
1228 2791 3852 5334 6738 8180 9652
1772 2840 3992 5373 6815 8199 9776
1792 2914 4136 5394 6987 8238 9826
2017 3052 4145 5810 7039 8281 9911
2037 3058 4234 5814 7183 8664 9916
2083 3078 4368 5823 7310 8719
2142 3154 4389 5881 7336 8807
2177 3288 4555 5954 7369 8949
2332 3318 4646 5963 7406 9009
2420 3348 4727 6145 7672 9019

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:23/05/23

SWARNALAXMI SERIES Dr No:188
1st Prize Rs.50000/- 139952
2nd Prize Rs.7000/- 52251
3rd Prize Rs.3500/-
17208 28120 39419 41529 52622
63344 63943 74102 85337 96720
4th Prize Rs.200/-
0812 1928 2696 4325 6452 6635 7082
8335 8758 9077
5th Prize Rs.100/-
0043 0460 4449 4581 5014 5038 7498
8055 8784 8866
6th Prize Rs.50/-
0142 1615 2966 4461 5829 6950 9261
0195 1851 3077 4558 5836 7055 9305
0343 1892 3303 4607 5864 7126 9448
0630 1999 3331 4752 6032 7382 9609
0643 2090 3358 4882 6064 7476 9661
0937 2194 3373 4969 6236 7519 9778
0976 2265 3422 4986 6357 7895 9817
1222 2300 3666 5033 6370 8410 9909
1306 2400 3795 5045 6392 8602 9963
1334 2531 3858 5088 6536 8721 9988
1354 2628 3916 5185 6541 8722
1393 2806 3923 5333 6665 8768
1429 2863 4322 5582 6731 8956
1486 2957 4435 5666 6847 9068
1523 2961 4437 5736 6921 9174

DAY - LION SERIES Dr No:47
1st Prize Rs.50000/- 449966
2nd Prize Rs.7000/- 73414
3rd Prize Rs.3500/-
16274 27274 27551 38703 49555
51252 51828 62598 84581 95846
4th Prize Rs.200/-
1798 1967 2322 2521 3483 4134 4828
6722 8819 9696
5th Prize Rs.100/-
0393 0948 1310 3316 3719 4083 4886
6662 7349 9139
6th Prize Rs.50/-
0111 1943 3364 4368 6315 7906 9378
0411 1990 3389 4489 6445 8185 9399
0507 2010 3418 4504 6526 8226 9465
0724 2038 3493 4662 6686 8341 9495
0726 2266 3593 4756 6699 8463 9583
0746 2296 3596 4846 6871 8504 9705
0935 2385 3634 5086 6884 8558 9737
0946 2567 3659 5146 7043 8560 9860
0958 2697 3677 5416 7229 8681 9888
1009 2719 3753 5495 7438 8850 9929
1138 2805 3786 5650 7444 9014
1194 2824 3788 5748 7455 9209
1230 2856 4026 6029 7466 9239
1624 3025 4044 6137 7479 9296
1673 3160 4190 6259 7755 9302

### వారం - వర్జ్యం

**24-5-2023 బుధవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, జ్యేష్ఠ మాసం, శుక్ల పక్షం, కార్తె కృత్తిక
పంచమి రా.12-57; పునర్వసు మ.01-44
వర్జ్యం రా.10-33 ల 12-18
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

### వార్తాఫలం

**మేషం:** వృథా సంచారం చేస్తారు. ఉద్యోగులకు ఆర్థికంగా బాగుంటుంది.

**వృషభం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. శుభ వార్తలు వింటారు.

**మిథునం:** ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది. చిరు వ్యాపారులకు లాభం.

**కర్కాటకం:** స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి. కుటుంబంలో మనస్పర్థలు.

**సింహం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. రుణాలు తీరుస్తారు.

**కన్య:** ఆకస్మిక సంఘటనలు జరుగుతాయి. అన్ని వ్యవహారాల్లో విజయం.

**తుల:** ముఖ్యమైన పనుల్లో ప్రతికూలతలు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**వృశ్చికం:** స్త్రీలకు శుభ యోగం. కంటి సంబంధ సమస్యలు ఉంటాయి.

**ధనస్సు:** గృహ, భూ వసతులు ఏర్పాటు చేసుకుంటారు. ముఖ్యమైన పనులు పూర్తి.

**మకరం:** దుష్ట సాంగత్యం మంచిది కాదని తెలుసుకుంటారు. రుణాలు చేస్తారు.

**కుంభం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

**మీనం:** ఆర్థికంగా అంతంత మాత్రంగా ఉంటుంది. క్రయ-విక్రయాలు సామాన్యం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## వేసవి ప్రత్యేక రైళ్లు
# జూన్ వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, మే 23 ప్రభాతవార్త:** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వేశాఖ ప్రస్తుతం నడుపుతున్న మరికొన్ని ప్రత్యేక రైలు సర్వీసులను జూన్ ఆఖరి వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**ముజఫర్‌పూర్-యశ్వంతపూర్-ముజఫర్‌పూర్ ప్రత్యేక రైళ్లు :** ముజఫర్ పూర్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 05271 వేసవి ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు జూన్ 2 నుంచి 30వరకు ప్రతి శుక్రవారం మధ్యాహ్నం 3 :30 గంటలకు ముజఫర్ పూర్ నుంచి బయల్దేరి ఆదివారం సాయంత్రం 4:30 గంటలకు యశ్వంతపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి ముజఫర్ పూర్ వెళ్లే నెంబర్ 05272 వేసవి ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు జూన్ 5 నుంచి జులై 3 వరకు ప్రతి సోమవారం ఉదయం 7:30 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి బుధవారం మధ్యాహ్నం 12:00 గంటలకు ముజఫర్ పూర్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో హాజీపూర్, పాటలీపుత్ర అరా, బాక్సార్, మొగల్ సరాలు, అలహాబాద్, మాణిక్‌పూర్,సత్నా, కట్నీ, జాబల్పూర్, నరసింగపూర్, పిపారియా, ఇటార్సి, నాగ్ పూర్, బల్హార్షా, సిర్పూర్‌కాగజ్ నగర్, రామగుండం, ఖాజీపేట, జనగాం, కాచిగూడ, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్ నగర్, గద్వాల, కర్నూలు, ద్రోణాచలం (డోన్) గుత్తి, అనంతపురం, ధర్మవరం రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

**బరౌనీ-యశ్వంతపూర్-బరౌనీ ప్రత్యేక రైళ్లు :** బరౌనీ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 05215 వేసవి ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు జూన్ 3 నుంచి 24 వరకు ప్రతి శనివారం మధ్యాహ్నం 2:30 గంటలకు బరౌనీ నుంచి బయల్దేరి సోమవారం సాయంత్రం 4:30 గంటలకు యశ్వంతపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి బరౌనీ వెళ్లే నెంబర్ 05216 వేసవి ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ జూన్ 6 నుంచి 27వరకు ప్రతి మంగళవారం ఉదయం 7:30 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి గురువారం మధ్యాహ్నం 12:30 గటలకు బరౌనీ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో మొకామా, భక్తియార్‌పూర్, పాట్నా, ఆరా, బాక్సార్, మొగల్ సరాయి, అలహాబాద్, మణిక్ పూర్, సత్నా, కట్నీ, జాబల్పూర్, నరసింగపూర్, పిపారియా, ఇటార్సి, నాగ్‌పూర్, అల్హార్షా, సిర్పూర్ కాగజ్‌నగర్, రామగుండం, ఖాజీ పేట, జనగాం, కాచిగూడ, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్ నగర్, గద్వాల, కర్నూలు, ద్రోణాచలం (డోన్), గుత్తి, అనంతపురం, ధర్మవరం రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

# భాషాభ్యున్నతి పేరిట రాజకీయాలు చేయకండి
### అధికార భాషా సంఘం అధ్యక్షుడు విజయబాబు



**విజయవాడ,మే23,ప్రభాతవార్త ప్రతినిధి:** పరిపాలనా వ్యవస్థలో తెలుగు అమలుకు క్రియాశీలకంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఏపీ అధికార భాషా సంఘం అధ్యక్షులు, సీనియర్ పాత్రికేయులు పి.విజయబాబు స్పష్టం చేసారు. ఇందుకు అనుగుణంగా కొన్ని సాంకేతిక మార్పులు అవసరమన్నారు. భాషకు రాజకీయ రంగును పూసే ప్రయత్నాలు మంచివి కావన్నారు.ఎవ్వరినో మెప్పించడానికి భాషాభిమానం అంటూ ఇతరులపై బురదజల్లే వైఖరిని మానుకోవాలన్నారు. తెలుగుభాషాభ్యున్నతికి ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటున్న అంశాన్ని గమనించాలన్నారు.పాలనా భాషకు సంబంధించి విజయబాబు మీడియాతో మాట్లాడుతూ పాలన రంగంలో తెలుగును పూర్తిస్థాయిలో వినియోగించడం ఇప్పటికిప్పుడు జరిగేది కాదన్నారు.క్రమ క్రమంగా ఇది జరుగుతుందన్నారు, ఈ విషయంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందన్నారు.భాష వినియోగంలో లేకుండా పోతుందనే అంశానికి సంబంధించి కొందరు వితండవాదం చేస్తున్నారన్నారు. పాలనా భాషగా తెలుగు అమలు అవుతుందనే విష యంలో సందేహం లేదన్నారు.పూర్వపు అధికార భాషా సంఘం అధ్యక్షులు మండలి బుద్ధ ప్రసాద్‌పై తమకు గౌరవం ఉందన్నారు.అయితే ఆయన మాతృభాషాభ్యున్నతి పేరుతో రాజకీయాలుచేయడం సరికాదన్నారు.సుదీర్ఘ ప్రసంగాల్లో తడబాట్లు సహజం అన్నారు. భావోద్వేగంతో మాట్లాడేటప్పుడు మాటలు తడబాడతాయన్నారు.ఈ విషయం మండలికి తెలియంది కాదన్నారు.అలాంటి అనుభవాలు ఆయనకు లేవా?అన్నారు. రాసిచ్చిన ప్రసంగాలను తప్పుగా చదువుతూ మాట్లాడే తమ పార్టీ నాయ కుడు నారా లోకేష్‌కు తెలుగు నేర్పించాలన్నారు.సీఎం జగన్ ప్రసంగాలను తప్పు పట్టే స్థాయి బుద్ధప్రసాద్‌కు లేదన్నారు. భాషను అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేయడం బుద్ధప్రసాద్ మానుకోవాలన్నారు. భాషాభ్యున్నతికి మండలి బుద్ధప్రసాద్ సలహాలు, సూచనలు ఇస్తే గౌరవంగా స్వీకరిస్తామన్నారు.

## చెంగల్వరాయ స్వామికి ప్రత్యేకాభిషేకాలు
### సుబ్రమణ్య స్వామి ఆలయాల్లో ప్రత్యేక రద్దీ



షణ్ముఖ స్వామికి ప్రత్యేకాలంకారం

**శ్రీకాళహస్తి,మే 23 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలోని పలు సుబ్రమణ్యంస్వామి ఆలయాల్లో మంగళవారం ప్రత్యేకాభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వళ్ళి దేవసేన సమేత చెంగల్వరాయస్వామి ఆలయం ఉంది. ఇక్కడ మంగళవారంస్వామి అమ్మవార్లకు ప్రత్యేకాభిషేకాలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరుని మూల విరాట్టు దర్శనానికి వెళ్ళటానికి కంచుగడప నుంచి ప్రవేశించిన తరువాత మొదట ఆకాశ వినాయకుని దర్శించుకుంటాము.తరువాత మూక తీర్థం ఎదురుగా వెలసిన వల్లి దేవసేన సమేత 'చెంగల్వరాయ స్వామి' నిలువెత్తు విగ్రహాలు భక్తులకు దర్శనమిస్తుంది.సాధారణ క్యూలో వెళ్ళే భక్తులు తప్పని సరిగా దర్శించుకుంటారు.ఇక్కడ మంగళవారం ప్రత్యేక అభిషేకాలు అలంకారాలు నిర్వహించారు.


**తేరువీధి స్వామి సన్నిధిలో భక్తుల కిట కిట:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలోని తేరువీధిలో షణ్ముఖ స్వామి ఆలయం వెలసి ఉంది.ఇక్కడ ప్రతి మంగళవారం స్వామికి విశేష అభిషేకాలు నిర్వహిస్తారు. షోడషాభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో వందలాది లీటర్ల పాలతో అభిషేకం జరపటం జరుగుతుంది. పట్టణంలోని నలుమూలల నుంచి భక్తులు మంగళవారం వేకువ జాము నుంచి భక్తులు పాల్గొని మొక్కులుతీర్చుకుంటున్నారు.ఈ నేపథ్యంలో మంగళవారం స్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు.కొందరు భక్తులు ఆలయానికి వచ్చే భక్తులకు ఉచిత ప్రసాదాలనుఅందించారు.సాయంత్రంస్వామికి కన్నులుమిరుమిట్లు కొల్పునట్లు అలంకారాలు నిర్వహించారు.ఉదయం నిర్వహించిన చందనాలంకారం భక్తులను ఇట్టే ఆకట్టుకుంది.

# శరత్‌బాబుకు కన్నీటి వీడ్కోలు
### చెన్నైలో జరిగిన అంత్యక్రియలు


**చెన్నై,మే 23:** సీనియర్ నటుడు శరత్‌బాబు అంత్యక్రియలు చెన్నైలో సినీ ప్రముఖులు కుటుంబసభ్యుల మధ్య పూర్తిచేసారు. హైదరాబాద్‌లోని ఏజ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూసిన శరత్‌బాబు భౌతికకాయాన్ని ముందు హైదరాబాద్ ఫిలిమ్‌ఛాంబర్‌లో కొంతసేపు ఉంచారు. సన్నిహితులు, తోటి నటులు సంతాపం నివాళి అనంతరం చెన్నైలోని టినగర్‌లో ఉన్న శరత్‌బాబునివాసానికి తరలించారు. చెన్నైలోని గిండి స్మశానవాటికలో శరత్‌బాబు కుటుంబసభ్యులు ఆధ్వర్యంలో ఆయనకు అంత్యక్రియలు పూర్తిచేసారు. టాలివుడ్, కోలివుడ్ స్టార్లు రజనీకాంత్, జూనియర్ ఎన్టీఆర్, ప్రకాష్‌రాజ్, చిరంజీవి తదితరులు సోషల్‌మీడియాలో తమతమ సంతాప సందేశాలనుపోస్టుచేసారు. శరత్‌బాబుసోదరుల్లో ఒకరు ఆయన చితికి నిప్పంటించారు.దివంగత నటుడికి పిల్లలు లేకపోవడంతో సోదరుల్లో ఒకరు ఆయనకు తలకొరివిపెట్టినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. అంత్య క్రియల సందర్భంగా తెలుగు, తమిళ చిత్రపరిశ్రమకు చెందిన అనేక మంది ప్రముఖులు హాజరయి చివరిసారి శరత్‌బాబు భౌతికకాయాన్ని చూసి కన్నీటి పర్యంతం అయ్యారు.



## అవినాష్‌రెడ్డిపై సిబిఐ చేస్తున్న విచారణకు
# ప్రభుత్వానికి ఏం సంబంధం?
### ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి



**విజయవాడ, మే23,ప్రభాతవార్తప్రతినిధి:** ఎంపీ అవినాష్‌రెడ్డిపై సీబీఐ చేస్తున్న విచారణతో రాష్ట్ర ప్రభుత్వానికి ఎందుకు సంబంధం ఉంటుందని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేసారు.మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ఎంపీ అవినాష్‌రెడ్డి ఎదుర్కొంటున్నారు.ఆయనను అరెస్ట్ చేయనివ్వకుండా ప్రభుత్వం సీబీఐని నియంత్రిస్తుందనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో మంగళవారం సజ్జల రామకృష్ణారెడ్డి మీడియాతో అవినాష్‌రెడ్డి అంశంతో సహా రాష్ట్రానికి కేంద్రం రెవెన్యూలోటు నిధుల విడుదల చేయడంతో సహా వివిధ అంశాలపై మాట్లాడుతూ ఏంపీగా అవినాష్‌రెడ్డివ ఒక బాధ్యత కలిగిన ఎంపీ అన్నారు.ఆయన సీబీఐ ఎన్నిసార్లు విచారణకు పిలిచినా సహకరిస్తున్నారన్నారు.ఇప్పటికే ఆరేడుసార్లు సీబీఐ విచారణకు హాజరయ్యారన్నారు. తన తల్లికి బాగోలేక పోవడంతో విచారణకు హాజరుకాలేనని అవినాష్ సీబీఐకి చెప్పారన్నారు. విచారణకు వచ్చేందుకు మరి కొంత సమయం ఇవ్వాలని కోరారన్నారు. అవినాష్ అరెస్ట్‌కు కర్నూలు ఎస్పీ సహకరించడం లేదడనం ఊహాజనితం శాలను ప్రచారం చేయడం అవుతుందన్నారు.అవినాష్ విషయంలో ఏమిటీ అన్యాయమని అనుకునేవారు కర్నూలుకు వస్తున్నారన్నారు,తరచు ఆర్థిక పరమైన అంశాలు ఎదుర్కొకుండా రాష్ట్రానికి రూ.10వేల కోట్లు రెవెన్యూ లోటు నిధులను ఇచ్చిందని తెలిపారు,ఇందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎంతో కృషి చేసారన్నారు.ఆయన ప్రధాని వద్దకు ఢిల్లీకి వెళ్ళితే టీడీపీ కట్టు కథలను అల్లిందన్నారు.సీఎం జగన్ నిధులను సాధిస్తే గత ప్రభుత్వంలో ఎందుకు ఇవ్వ లేదని చంద్రబాబు అనుకూల మీడియా ఈర్ష్యతో రాతలు రాస్తుందన్నారు.నిజమైన మీడియాతో పనిచేస్తున్న వారిపై దాడి జరుగలేదన్నారు.గతంలో రాష్ట్రానికి రావాల్సిన నిధులనే కేంద్రం ఇప్పుడు ఇచ్చిందన్నారు.గత ప్రభుత్వం ఈ విషయంలో తగిన ప్రయత్నాలు చేయలేద న్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నిధుల విడుదల కోసం ఎంతో పరిశ్రమిం చారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాల చేయడంవల్ల నిధులు విడుదలయ్యాయన్నారు.నిధులు రాకపోయినా పట్టుదలగా సంక్షేమ పథకాలను సీఎం జగన్ అమలు చేస్తున్నామన్నారు. అవినాష్ విషయంలో డ్రామాలు, నాటకాలు ఆడుతున్నారంటే ఎవరికైనా కడుపు మండకుండా ఉంటుందా? అన్నారు.ఎవరికో ఆవేశం వస్తే ప్రశ్నిస్తారు.దీనిపై మీడియాపై దాడి అని అంటున్నారన్నారు. కర్నూలుకు కేంద్రబలగాలు వస్తున్నాయని కొన్ని మాధ్యమాల్లో అసత్య కథనాలు ప్రచారం చేసారన్నారు.



29వ తేదీన ప్రయోగించనున్న ఎన్‌విఎస్ 01 ఉపగ్రహం

# ఎన్‌విఎస్ 01 ఉపగ్రహ ప్రయోగానికి సిద్ధమవుతున్న షార్ జిఎస్ఎల్‌వి ఎఫ్12 ద్వారా ప్రయోగం

**శ్రీహరికోట (తడ), మే 22 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ మరో కీలక రాకెట్ ప్రయోగానికి సిద్ధమవుతోంది. శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం (షార్) నుంచి ఎన్‌విఎస్ 01 ఉపగ్రహాన్ని ఈ నెల 29న ప్రయోగిస్తున్నారు. జియో సింక్రనస్ లాంచ్ వెహికల్ (జిఎస్ఎల్‌వి) ఎఫ్12 రాకెట్ ద్వారా షార్‌లోని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి ఈ ఉపగ్రహ ప్రయోగం చేపడుతున్నారు. 2232 కిలోల బరువు ఉన్న ఎన్‌విఎస్ 01 ఉపగ్రహం నావిక్ సేవల కోసం ఉద్దేశించబడిన రెండవ తరం ఉపగ్రహాలలో మొదటిది. జియో సింక్రనస్ ట్రాన్స్ ఫర్ ఆర్బిట్‌లో ఈ ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టడానికి శాస్త్రవేత్తలు సిద్ధమయ్యారు. ఇందుకు సంబంధించి శ్రీహరికోటలో రాకెట్ అనుసంధాన పనులు వేగం పుంజుకున్నాయి. ప్రస్తుతానికి ఈ నెల 29న ఉదయం 10.42 గంటలకు ప్రయోగ సమయాన్ని నిర్ధారించారు. అయితే తదనంతర సమావేశాలు, పరీక్షల అనంతరం ప్రయోగ సమయాన్ని ఖచ్చితంగా చెప్పే అవకాశముంది. రాకెట్ ప్రయోగ నేపథ్యంలో శ్రీహరికోటలో రాత్రింబవళ్ళ శాస్త్రవేత్తలు కష్టపడుతున్నారు.

# తొత్తు సంఘాలు ఉద్యమాన్ని నిలుపుదల చేయలేవు: బొప్పరాజు
### ఎపిఎన్‌జిఒ క్రిందిస్థాయి నేతల అనుచిత వ్యాఖ్యలు సరికాదు, 27న ఏలూరులో ఉద్యోగుల ప్రాంతీయ సదస్సు

**ప్రభాతవార్త-ఏలూరు:** ప్రభుత్వానికి తొత్తులుగా వున్న కొన్ని ఉద్యోగసంఘాల ద్వారా లక్షలాది మంది ఉద్యోగులకు ప్రయోజనం చేకూర్చే పోరాట ఉద్యమాన్ని నిలుపుదల చేయలేరని ఏపిజెఏసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు విమర్శించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చేపట్టిన ఉద్యమాన్ని ఏపిజెఏసి క్రింది స్థాయి నేతలు సామాజిక మాధ్యమాల్లో కించపరుస్తూ వ్యాఖ్యానించడం సరికాదన్నారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకు వెనుకంజ వేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. మంగళవారం ఏలూరులోని రెవెన్యూ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బొప్పరాజు మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా వున్న 13 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగ, పింఛనర్ల, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల కోసం గత 76 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే ప్రభుత్వం దృష్టికి ఉద్యోగుల సమస్యలను తీసుకువెళ్ళేందుకు నిరసన, ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామ న్నారు. ఈ నెల 27వ తేదీన ఏలూరులో, 8వ తేదీన గుంటూరులో ప్రాంతీయ సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సదస్సులో ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ సుమారు 110 మంది ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు అందించగా వారు కూడా సానుకూలంగా స్పందించి తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామని హామీలు ఇచ్చారన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 3 సంవత్సరాల క్రితం ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని విమర్శించారు. ఆ సమయంలో అనేక పోరాటాలు చేయడంతో ఏడాది క్రితం ఉద్యోగ సంఘాల నేతలతో చేసుకున్న అనేక ఒప్పందాలు ఇప్పటి వరకు ప్రభుత్వం నెరవేర్చలేదని ఎద్దేవా చేశారు. ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తుందని చెప్పారు. ఎన్నో పోరాటాల ఫలితంగా కొది పాటి ఆర్థికేతర సమస్యలు ప్రభుత్వం పరిష్కరించిందని చెప్పారు. ఉద్యోగుల సొమ్మును వినియోగించుకున్న రాష్ట్ర ప్రభుత్వం ఏపిజెఏసి అమరావతి పోరాట ఫలితంగానే సుమారు రూ.5,600 కోట్లు తిరిగి ఉద్యోగుల ఖాతాలకు జమ చేయడం జరిగిందన్నారు. ప్రధానంగా డిఏ, పిఆర్‌సి ఎరియర్స్, 12వ పిఆర్‌సి, పాత డిఏ, కొత్త డిఏలు పెండింగ్‌లో వున్నాయని వీటిపై ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. అదే విధంగా మున్సిపల్ ఉద్యోగుల సమస్యలను సైతం నేటి వరకు పరిష్కరించలేదన్నారు. అందువల్ల ఉద్యోగులు ఉద్యమ బాట పట్టారని, ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించని పక్షంలో ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని హెచ్చరించారు. తొత్తులుగా వున్న కొన్ని సంఘాలను నిలుపుదల చేయడం వల్ల ఉద్యోగులు నీరుగారిపోతారని ప్రభుత్వం భావిస్తోందన్నారు. ఉద్యోగుల సమస్యల పక్షాన ఎల్లవేళలా ఏపిజెఏసి అమరావతి పోరాడుతూనే వుంటుందని స్పష్టం చేశారు. తాము కేవలం ఉద్యోగులు సమస్యలు పరిష్కారం కోసం మాత్రమే ఉద్యమిస్తున్నామని చెప్పారు. అయితే ఏపిఎన్‌జిఒ క్రింది స్థాయి నేతలు సామాజిక మాధ్యమాల్లో ఉద్యమాన్ని కించపరిచినట్లు సరికాదన్నారు. ఉద్యోగులను చులకన చేసే మాటలు మాట్లాడవద్దని హితవు పలికారు. ఏపిజెఏసి అమరావతి జిల్లా చైర్మన్ కె.రమేష్ కుమార్ మాట్లాడుతూ 27వ తేదీన ఏలూరులోని పాతబస్టాండ్ సెంటర్‌లోగల టుబాకో మర్చంట్ కళ్యాణ మండపంలో ఏలూరు, పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాల సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సదస్సుకు ఉద్యోగ, ఉపాధ్యాయ, పింఛనర్లు, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఇటీవల కాలంలో పోలీసు శాఖకు రూ.550 కోట్లు నిధులు విడుదల చేయడానికి కారణం ఏపిజెఏసి అమరావతి ఉద్యమ ఫలితమేనన్నారు. తాము ఉద్యోగుల పక్షాన నిస్పక్షపాతంగా పోరాడున్నామని, ఉద్యోగుల సమస్యలపై వెనుకంజ వేసే ప్రసక్తే లేదన్నారు. సిఐటియు నాయకులు సోమయ్య మాట్లాడుతూ సిఎం జగన్మోహనరెడ్డి ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. ఏఐటియుసి నాయకులు కృష్ణమాచార్యులు మాట్లాడుతూ ఉద్యోగ, కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఈ సమావేశంలో రాష్ట్ర, జిల్లా స్థాయి నేతలు పాల్గొన్నారు.



ఏలూరులోని రెవెన్యూ భవన్‌లో జరిగిన మంగళవారం జరిగిన మీడియాసమావేశంలో మాట్లాడుతున్న ఏపిజెఏసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు

## నూతన సాంకేతిక పరిజ్ఞానంతో
# భద్రతా సవాళ్లు ఎదుర్కొందాం
### బంధన విధానం ద్వారా ఏకీకృత విధులు
### తిరుమల భద్రతపై ఉన్నతస్థాయి సమీక్షలో ఉన్నతాధికారులు

**తిరుమల,మే 23 ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోని ప్రసిద్ధిచెందిన హిందూ పుణ్యక్షేత్రం, ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధీనంలోని తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ భద్రతకు సంబంధించి



మారుతున్న కాలానికనుగుణంగా సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అమలుచేసి సవాళ్ళను ఎదుర్కొనేలా పనితీరు సాగించాలని పోలీసు ఉన్నతాధికారులు సమాలోచనలు చేశారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుని, భద్రతాపరమైన సవాళ్ళను ఎదుర్కొనేలా తిరుమలలో పనిచేసే వివిధ విభాగాలు బంధన విధానం ద్వారా ఏకీకృతంగా, సమిష్టిగా విధులు నిర్వహించేలా ఎస్పీ స్థాయి అధికారి పర్యవేక్షణ సాగించాలని నిర్ణయించారు. కలియుగవైకుంఠం తిరుమలలో అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు, ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంతో బాటు లక్షలసంఖ్యలో తరలివస్తున్న భక్తుల భద్రతకు సంబంధించి అనుసరించాల్సిన భద్రతాపరమైన అంశాలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హోంశాఖ ప్రధాన కార్యదర్శి హరీష్ కుమార్ గుప్తా సమక్షంలో మంగళవారం తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో ఉన్నత స్థాయి సెక్యూరిటీ ఆడిట్ జరిగింది.ఐఎస్‌డబ్ల్యు ఐజి శశిధర్‌రెడ్డి ,అనంతపురం రేంజి డిఐజి ఆర్ఎన్ అమ్మిరెడ్డి, తిరుపతి జిల్లా ఎస్పి పరమేశ్వరరెడ్డి, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఇంటెలిజెన్స్ ఎస్పి సుమిత్, ఇంటెలిజెన్స్ బ్యూరో ఎస్పి శ్రావణి, అదనపు ఎస్పీలు,డిఎస్పీలు, సిఐలు, టిటిడి విజిలెన్స్‌సెక్యూరిటీ విభాగం అధికారులు పాల్గొన్నారు. తిరుమల పుణ్యక్షేత్రంలో అత్యవసర సమయాల్లో, ఏదేని ఉపద్రవాలు తలెత్తిన సమయంలో అలారం సిస్టమ్‌ను ఏర్పాటుచేసేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు కమిటీఏర్పాటుచేయాలని నిర్ణయించారు. శ్రీవారి ఆలయ పరిసర ప్రాంతాలపై మాఢవీధుల్లో పూర్తి ఆయుధాలతో క్యూఆర్‌టి టీమ్‌లను ఏర్పాటుచేసి, నిరంతరం గస్తీ ఉండేలా నియమించనున్నారు. తిరుమలలో భద్రతత విభాగాల్లో విధులు నిర్వహించే వారికి ప్రత్యేక శిక్షణ నిచ్చేలా తీర్మానించారు. తిరుమలలో ఆలయ మాఢవీధుల్లో 24/7 యాక్సెస్‌కంట్రోల్ ఉండేలాగా ఏర్పాటుచేస్తూ, అవసరమైన బిడి టీమ్, సాయుధదళాలను ఏర్పాటుచేసి,మూడంచెల భద్రత వ్యవస్థను బలోపేతం చేసేదిశగా చర్చించారు. కొవిడ్‌అనంతరం తిరుమలకు యాత్రికులు పెరగడం, వాహనాల రద్దీ పెరగడంతో భద్రతను ఎలా పెంచాలనే అంశంపై జరిగిన సమావేశంలో టిటిడి భద్రతాధికారులు, పోలీసు శాఖ, ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ మేరకు హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ తిరుమలకు పటిష్టమైన భద్రత అందించాలంటే అన్ని దళాలను ఒకే గొడుగు కిందకు తీసుకురావాలని చెప్పారు. అంతకుముందు టిటిడి సివిఎస్వో నరసింహ కిషోర్, తిరుపతి ఎస్పీ పరమేశ్వరరెడ్డి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. తిరుమలకు సంబంధించి ఇప్పటికే ఏర్పాటుచేసిన భద్రత, ఇంకా భద్రతను మరింత పటిష్టం చేయవలసిన ప్రదేశాల గురించి వివరించారు. ఇంకా ఈ సమీక్షలో ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్,ఆక్టోపస్,ఎస్పీఎఫ్ ,జిల్ల పోలీసు, అటవీ,అగ్నిమాపక అధికారులు,టిటిడి సీఇ నాగేశ్వరరావు,ఎస్ఈ2 జగదీశ్వర్‌రెడ్డి, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ శ్రీదేవి, విజిఒలు బాలిరెడ్డి, మనోహర్, గిరిధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి శ్రీవేంకటేశ్వర బధిర పాఠశాలలో ప్రవేశాలు



**తిరుమల,మే 23ప్రభాతవార్త ప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో చేపడుతున్న విద్య,వైద్య రంగాల్లో భాగంగా తిరుపతిలోని అలిపిరి వద్ద నడుపుతున్న శ్రీవేంకటేశ్వర బధిర పాఠశాలలో మూగ,చెవుడు పిల్లల విద్యనభ్యసిం చేందుకు ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. 2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించి 1వతరగతి నుంచి 9వ తరగతి వరకు ప్రవేశాలు జరుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలకు చెందిన సంబంధిత సమస్యలతో ఉంటున్న పిల్లలను తిరుపతి ఎస్వీబధిర పాఠశాలలో చేరేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. పాఠశాలలో హాస్టల్‌వసతి కూడా కలదు. బధిర విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేలాపాఠశాలలో విద్యాబోధన ఉంటుంది. మరిన్ని వివరాలకు 0877-2264616, 9490046318 నంబర్లకు గానీ, పాఠశాల ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలని కోరారు.



# శాస్త్రోక్తంగా గోవిందరాజస్వామి ఆలయ మహాసంప్రోక్షణ

**తిరుపతి,మే 23 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలోని శ్రీగోవిందరాజస్వామి ఆలయంలో మహాసంప్రోక్షణలో భాగంగా మంగళవారం శాస్త్రోక్తంగా వైదిక కార్యక్రమాలు జరిగాయి.ఆలయంలో ఏర్పాటుచేసిన యాగశాలలో హోమగుండాలు వెలిగించి పుణ్యాహవచనం,విష్వక్సేనారాధాన,కుంభారాధన, పంచగవ్యారాధన విశేషపూజలు,సాయంత్రం 6నుంచి రాత్రి 8.30 గంటల వరకు వైదిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమంలో పెద్ద జీయర్‌స్వామి, చిన్న జీయర్ స్వామి, టిటిడి బోర్డు సభ్యులు పోకల అశోక్ కుమార్, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస దీక్షితులు,ఆలయడిప్యూటీ ఇవోశాంతి,ఏఇవో రవికుమార్, సూపరింటెండెంట్లు మోహన్‌రావు,నారాయణ,టెంపుల్ ఇన్స్పెక్టర్లు,ధనుంజయులు,రాధాకృష్ణ పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలపై కఠిన చర్యలు
### బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు జిల్లా స్థాయిలో సమీక్షా సమావేశాలు
### బాల్యవివాహాల నిర్మూలనకు చర్యలు
### బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు

**సచివాలయం, మే 23, ప్రభాతవార్త:** కార్పోరేట్ విద్యాసంస్థలు, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు తప్పనిసరిగా ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలని, అలా పాటించని ప్రవేటు పాఠశాలలు, కళాశాలలపై కఠిన చర్యలు తీసుకు ంటామని బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు అన్నారు. మంగళవారం మంగళగిరిలోని బాలల హక్కుల పరిరక్షణ కార్యాలయంలో బాలల పరిరక్షణ కమిషన్ కమిటీ సభ్యులు, సిబ్బందితో కలిసి చైర్మన్ అప్పారావు బాలల సమస్యలు, చేపట్టవలసిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా చైర్మన్ అప్పారావు మాట్లాడుతూ ఇటీవల కాలంలో పలు కార్పొరేట్ విద్యాసంస్థల తీరుపై విమర్శలు వస్తున్నాయన్నారు. అధిక ఫీజులు, సెలవుల్లో తరగతులు నిర్వహణ, ఆత్మహత్యలు, వేధింపులు, శారీరక దండనలు వంటి అనేక బాలల సమస్యలు బాలల కమిషన్ దృష్టికి వస్తున్నాయన్నారు. ఇందులో భాగంగా వీటిపై రాష్ట్ర. జిల్లా, మండల స్థాయి అదికారులకు పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించడం జరిగిందన్నారు. విద్యా హక్కుచట్టం ప్రకారం నిరుపేద కుటుంబంలో విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థులకు ప్రవేశాలు కల్పించాలని, దీనిపై కూడా సంబంధిత అధికారులు పరిశీలనచేయాలని సూచించారు. బాల్య వివాహాలను పూర్తిస్థాయిలో నిర్మూలించడానికి గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికార యంత్రాంగాన్ని సమన్వయం చేశామనా న్నరు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, మహిళ పోలీసులు సమన్వయంతో పలు కార్యక్రమాలను రూపొందించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 26జిల్లాల్లో బాల కార్మికుల నిర్మూలనకు జిల్లా స్థాయి అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించి కార్యాచరణ ప్రణాళికను తయారు చేసి అమలు చేస్తామని బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యులు జంగం రాజేంద్ర ప్రసాద్, గోండు సీతారాం, ఆదిలక్ష్మి, బత్తుల పద్మావతి, ఎం. లక్ష్మీదేవి, మెంబర్ సెక్రటరీ టి.వి.శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# డిఏ, పిఆర్సీ బకాయిలు చెల్లించాలి
### రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్ అధ్యక్షుడు గోపాల్ డిమాండ్

**తిరుపతి (విద్య), మే 23, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు 2018 నుండి బకాయిపడ్డ డిఏ అరియర్స్, పిఆర్‌సిలో పేర్కొన్నట్లుగా ఏప్రిల్ 2020 నుండి డిసెంబర్ 2021 వరకు 21 నెలల పాటు ఉద్యోగులకు, పెన్షనర్లకు చెల్లించాల్సిన పిఆర్‌సి అరియర్స్ కొత్త వేతన స్థిరీకరణ వల్ల చెల్లించాల్సిన డిఏ, బేసిక్ డిఫరెన్స్ అరియర్స్ ప్రభుత్వ ఉద్యోగులకు ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు చెల్లించాలని రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం తిరుపతి జిల్లా సహాధ్యక్షులు గోపాల్ డిమాండ్ చేసారు. మంగళవారం తిరుపతి జిల్లా పెన్షనర్ల సంఘ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా ఉద్యోగులు పెన్షనర్లు కేవలం నెలజీతాలు, పెన్షన్లు కోసమే ఎదురు చూసే పరిస్థితి ఏర్పడిందని వారికి న్యాయబద్ధంగా బకాయిపడ్డ అరియర్స్ గాని, పిఆర్‌సి అరియర్స్‌గానీ 2023 ఏప్రిల్ తర్వాత చెల్లించండి అనే కోరడం జరిగిందని కానీ రెండు నెలలు గడిచిన ఖజానా శాఖ వారి నుంచి మార్గదర్శకాలు రాకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ సమావేశంలో తిరుపతి నగర శాఖ సహాధ్యక్షులు టివి రమణ, టిఆర్ సురేష్ బాబు, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి పెద్దపాలెం పాపయ్య, కార్యవర్గ సభ్యులు అల్లాబక్ష, శ్రీనివాస్ రెడ్డి, భాగ్యలక్ష్మి, రాజేశ్వరి, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.



మంగళవారం తిరుపతిలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న గోపాల్

వార్త

మార్పు అనేది మనుషులకు సహజగుణం. కొన్నిసార్లు అది ముఖ్యం కూడా.

- షేక్స్పియర్

# విస్తరిస్తున్న రేబిస్

దేశవ్యాప్తంగా ఇటీవల కాలంలో చిన్నారులు, పెద్దలపై వీధికుక్కల దాడులు పెరిగిపోతున్నాయి. కుక్కకాట్లకు గురైన బాధితుల్లో కొందరు ప్రాణాలు కోల్పోతుండగా, మరి కొందరు రేబిస్ వ్యాధికిగురై అసువులు బాస్తున్నారు. ఎప్పటికప్పుడు పాలకులు కుక్కకాట్లకు గురికాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పదేపదే ప్రకటిస్తున్నా ఇవేమీ ఆగడం లేదు. తెలుగురాష్ట్రాల్లో అంతకంతకు పెరిగిపోతున్నాయి. ప్రాణాలు పోయినప్పుడో, లేక చావుబతుకుల మధ్య ఆస్పత్రికి చేరినప్పుడో ఈ కుక్కకాట్లు వెలుగు చూస్తున్నాయే తప్పమామూలుగా కుక్కకాట్లకు గురైనవారి గురించి బయటప్రపంచానికి అంతగా తెలియడం లేదు. మొన్న వరంగల్ జిల్లా కాజీపేటలో ఉత్తరభారతదేశం నుంచి జీవనోపాధి కోసం వచ్చిన కార్మికుడి కుమారుడిని వీధికుక్కలు దారుణంగా కరిచి పొట్టన పెట్టుకున్నాయి. ఆ మృతదేహాన్ని ఒడిలోపెట్టుకొని ఆ చిన్నారి సోదరుడు విలపించడం అందరిని కలచివేసింది. అలాగే ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో ఇటీవలే ఈ సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో కూడా తరుచుగా జరుగుతున్నాయి. గతంలో అమరావతికి కూతవేటు దూరంలో మధ్యాహ్నం ఘోరం చోటుచేసుకున్నది. రెక్కాడితేకానీ డొక్కాడని దంపతులు ఇరువురు కూలి పనికోసం వెళ్లిన సమయంలో వారి నాలుగేళ్లకుమారుడు ఆడుకుంటుండగా కుక్కల గుంపు దాడికి తెగబడింది. ఎక్కడపడితే అక్కడ కొరికివేశాయి. నడిరోడ్డుపై కుక్కలు విచక్షణారహితంగా కరుస్తుంటే ఆ బాలుడు చేసిన ఆర్త నాదాలు రక్షించలేకపోయాయి. తీరా అడ్డుకునేసరికి జరగాల్సింది జరిగిపోయింది. ఇటీవల హైదరాబాద్‌లో అలాంటి సంఘటనే మరొకటి జరిగింది. కుక్కల దాడిలో మరణించడం అది మొదటిది కాదు. ఎన్నో జరుగుతున్నాయి. ఇలా ఎందరో ప్రాణాలు కోల్పోయారు. మరెందరో ఆస్పత్రులపాలై సకాలంలో వైద్యం అందక పరలోకానికి పయనం కట్టారు. దాడులు కాకపోయినా కుక్క కరిస్తే తద్వారా వ్యాపించే రేబిస్ వ్యాధి ప్రాణాంతకంగా మారుతున్నది. ప్రపంచ ఆరోగ్యసంస్థ (డబ్ల్యుహెచ్ఒ) లెక్కల ప్రకారం విశ్వవ్యాప్తంగా యేటా యాభైవేల మందికిపైగా రేబిస్ వ్యాధి వల్ల మృత్యువాతపడుతున్నట్లు బయటపడింది. భారతదేశానికి సంబంధించి యేటా ముప్పైవేల మందివరకు రేబిస్ కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారు. ముఖ్యంగా భారత్‌లో గ్రామసీమల్లో ఈ రేబిస్ వ్యాధి విజృంభిస్తున్నట్లే చెప్పొచ్చు. కుక్క కరిచిన వెంటనే ఈ వ్యాధి లక్షణాలు కన్పించకపోవడం వల్ల నిర్లక్ష్యం చేస్తున్నారు. కరిచిన మూడు, ఆరువారాల మధ్య కానీ ప్రభావం చూపే అవకాశాలులేవు. ఒక్కోసారి మూడు నెలలవరకు కూడా కన్పించకపోవచ్చు. కన్పించిన తర్వాత ఎలాంటి మందులు వాడినా ఫలితం ఉండదని డాక్టర్లు చెప్తున్నారు. అందుకే కుక్కకరిచిన వెంటనే వైద్యం చేయించుకోవడం అవసరం. కానీ గ్రామీణ ప్రజల్లో ఈ అవగాహన కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయనే చెప్పొచ్చు. కుక్కకాటువల్ల వచ్చే ఈ రేబిస్ వ్యాధితో సంభవిస్తున్న మరణాలు అధికశాతం భారత్‌లోనే జరుగుతున్నాయి. ఈ వ్యాధిని నిరోధించడానికి అనువైన టీకాలను సామాన్యులందరికి అందుబాటులో తెచ్చేందుకు చేసే ప్రయత్నాలు అంతగా ఫలించడం లేదు. ఇప్పటికీ తెలుగు రాష్ట్రాల్లో అనేక ఆస్పత్రుల్లో కుక్కకరిచిన తర్వాత జరగాల్సిన చికిత్సకు అవసరమయ్యే మందులు లేవని చెప్పాలి. మరొకపక్క పిచ్చికుక్కల విజృంభణ కూడా జరిగిపోతున్నది. ప్రధానంగా ఎండాకాలం తర్వాత వచ్చే వర్షాలతో కొత్తనీరురావడం, ఆ కలుషితనీరు తాగి కుక్కలు రకరకాల వ్యాధులబారిన పడుతున్నాయి. చికిత్స అంటూ ఏదీ లేకపోవడంతో వ్యాధులు ముదిరి పిచ్చిబట్టి జనంపై దాడులకు తెగబడుతున్నాయి. ఇలా జనంపైపడి విచక్షణారహితంగా కరిచే పిచ్చికుక్కలనుపట్టి దూరంగా వదిలివేసే శిక్షణ కలిగిన సిబ్బంది కొరత తీవ్రంగానే ఉంది. ఇక రేబిస్ నిరోధక టీకాల కొనుగోలు, సరఫరా అంతా ఒక మిథ్యగా మారిపోతున్నది. కోట్లాది రూపాయలు వ్యయం చేసి కొన్నట్లు చెప్తున్న మందులు మాత్రం అందుబాటులో ఉండడం లేదు. అలాగే కుక్కల సంఖ్య పెరగిపోకుండా తీసుకోవాల్సిన చర్యలు కూడా నామమాత్రంగానే మిగిలిపోతున్నాయి. శునకాలకు శస్త్రచికిత్స చేసినట్లు రికార్డుల్లో రాసుకుంటున్నారు. అవి ఎంతవరకు వాస్తవమో అందరికి తెలుసు. టీకాల ధరల విషయంలో కూడా నిర్దిష్టమైన విధానం లేకుండాపోతున్నది. కుక్కల నియంత్రణకు సంబంధించి అటు మున్సిపాలిటీల్లో కానీ, ఇటు పంచాయతీల్లో ప్రణాళికబద్ధమైన కార్యక్రమాలు తీసుకోకపోవడంతో అవి అంతకంతకు పెరిగిపోతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో అనేకమంది ఈకుక్కల బారినపడి ప్రాణాలు వదులుతున్నా పాలకులు అంతగా శ్రద్ధ తీసుకోవడం లేదనే వాదనకు జరుగుతున్న సంఘటనలు బలంచేకూరుస్తున్నాయి. కుక్కల నియంత్రణకు సంబంధించి స్థానిక సంస్థల కార్యాలయాలు, ఒకస్పష్టమైన నిబంధనలు ఏమీ లేవనే చెప్పొచ్చు. ప్రపంచ ఆరోగ్యసంస్థతోపాటు దేశంలోని కేంద్ర ఆరోగ్యసేవలు డైరెక్టర్ జనరల్ కార్యాలయం రూపొందించిన మార్గదర్శకసూత్రాలు త్రికరణశుద్ధిగా అన్నిస్థాయిల్లోనూ అమలు చేయాలి. ఇప్పటికైనా పాలకులు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ముఖ్యంగా కుక్కకాటుకు గురైనవారికి తక్షణ వైద్యసహాయం అందించే ఏర్పాటు చేయాలి. రేబిస్ చికిత్సకు అవసరమైన అన్ని మందులు మండల కేంద్రాల్లోనూ, ఆస్పత్రుల్లో అందుబాటులో ఉంచాలి. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా కుక్కకాటు, తద్వారా వచ్చే రేబిస్ వ్యాధి మరెందరినో కబళించక తప్పదు.

# నాణ్యమైన చదువులే కొలువులకు నెలవులు!

ఇకనైనా విద్యావ్యవస్థను సమూల ప్రక్షాళన గావించాలి. నూతన విద్యావిధానం అమలు చేస్తూనే మారుతున్న పరిస్థితులను ఎప్పటికప్పుడు బేరీజు వేసుకుంటూ, చదువుల్లో సంస్కరణలు తీసుకురావాలి. దేశ ఆర్థిక నిర్మాణాన్ని పటిష్టం చేయని చదువులు శుద్ధదండగ. దేశవ్యాప్తంగా అన్ని స్థాయిల్లోనూ ఒకే విధమైన పాఠ్యాంశాలుండాలి. వివిధ రాష్ట్రాల, కేంద్రపాలిత ప్రాంతాల్లోని ప్రజల మాతృ భాషల ఉనికిని కాపాడడం కోసం అదనంగా ప్రత్యేక పాఠ్యాంశాలు ప్రవేశపెట్టాలి. అత్యున్నత విద్యాప్రమాణాల ఏర్పాటుకు నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించాలి.



సుంకవల్లి సత్తిరాజు

ప్రపంచంలో ప్రస్తుతం నెలకొన్న ఆర్థిక మాంద్యం వలన అనే రంగాలు కుప్పకూలిపోతున్నాయి. ప్రైవేట్ ఉద్యోగులపై ఆర్థికసంక్షోభ ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశాలున్నాయి. ముఖ్యంగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు ప్రస్తుత పరిణామాలు శరాఘాతమనే చెప్పాలి. పరిస్థితులు ఇప్పుడే చక్కబడే సూచనలు కనిపించడం లేదు. అగ్రరాజ్యమైన అమెరికాలో లక్షలాది ఉద్యోగస్తుల ఆర్థికభద్రతకు ముప్పు ఏర్పడబోతున్నది. నలభై లక్షలకుపైగా ఉన్న యు.ఎస్.సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల్లో సుమారు సగం మంది భారతీయులే. విదేశాల్లో పనిచేసే మన భారతీయ ఉద్యోగులు ఈ ఆర్థిక సంక్షోభ పరిస్థితులను ఇప్పటివరకు తట్టుకుని నిలబడ్డారంటే దానికి కారణం వారిలో కష్టించేతత్వం, ప్రతిభ మాత్రమే కారణం. ఆషామాషి చదువులకు, నైపుణ్యత లేని డిగ్రీలకు భవిష్యత్తులో ఎలాంటి విలువ ఉండదు. 'గంగిగోవు పాలు గరిటెడైనను చాలు' అనే చందంగా లక్షలు వెచ్చించి చదివినా ఆ చదువుల్లో నాణ్యత లేకపోతే ఉద్యోగాలు లభించే అవకాశం ఇక మీదట ఉండదు. అండ ఉంటే కొండలైనా దాటవచ్చనే విధంగా ఇక మీదట కేవలం నైపుణ్యం ఉంటేనే ఉద్యోగాల్లో నిలదొక్కుకోగలరు. రోజురోజుకూ విద్యావంతుల శాతం పెరుగుతున్నది. అయితే నాణ్యమైన విద్యమాత్రం చాలా మందికి గగన కుసుమంలా మారింది. ప్రపంచాన్ని మార్చేది విద్య. అదే శక్తివంతమైన ఆయుధం. అలాంటి ఆయుధాన్ని సమర్థవంతంగా వినియోగించాలి. సంపద చదువు వలన సిద్ధిస్తుంది. కాబట్టి సంపద కంటే చదువు గొప్పది. అన్నం ఆకలిని తాత్కాలికంగా తీరిస్తే, విద్య జ్ఞానమనే ఆకలిని శాశ్వతంగా తీర్చి, జనజీవితాల్లో వెలుతురును ప్రసాదించి, సంస్కారాన్ని చిగురింప చేస్తుంది. మంచి విద్య వలన మాత్రమే ఉత్తమమైన ఫలితాలు దేశానికి అందించగలం. ఇందుకు చిత్తశుద్ధి, కార్యదక్షత అవసరం. ఇకనైనా మనచదువుల్లో నాణ్యత పెరగాలి. నాణ్యత లేని చదువులు నిరుపయోగం. అందుకే పటిష్టమైన విద్యావ్యవస్థకు అంకురార్పణ జరగాలి. భారతదేశంలో నూతన విద్యావిధానం అమల్లోకి వచ్చిన తర్వాత దీని వలన జరిగే మేలెంత? కీడెంత? అనే సంశయం కలగడం సహజం. ఎన్.ఇ.పి ఫలితాల కోసం కొంతకాలం వేచి చూడాలి. ఎప్పటికప్పుడు సమీక్ష జరుపుకుంటూ మన విద్యావ్యవస్థను పటిష్టంగా తయారు చేయాలి. ప్రపంచం వేగంగా మారుతున్నది. చదువుకునే వారిసంఖ్య నానాటికీ పెరుగుతున్నది. గతంలో అక్షరాస్యతా శాతం తక్కువగా ఉండేది. భారతదేశంలో కూడా ఆంగ్లేయుల పాలనకు ముందు అక్షరాస్యతా శాతం కేవలం 12 శాతంగా ఉండేది. ఇప్పుడది 70 శాతానికి పెరిగింది. ఇందులో పురుషుల అక్షరాస్యత 84 శాతం, మహిళల అక్షరాస్యత సుమారు 71శాతం. గతంలో మాదిరిగా చదువుకోవడంలో నేడు ఎలాంటి లింగవివక్షత లేదు. అయితే ఉద్యోగాల్లో పురుషుల కంటే స్త్రీలు ఇంకా చాలా వెనుకబడి ఉన్నమాట వాస్తవం. కుటుంబ పరిస్థితుల నేపథ్యం వల్లనో, ఇతర కారణాల వల్లనో మహిళలు ఉద్యోగాలు చేయడంలో ఇంకా పూర్తి స్థాయిలో ఆసక్తి చూపడం లేదనే చెప్పాలి. అయితే భవిష్యత్తులో అందరూ లింగ వివక్షత లేకుండా ఆర్థిక పరిపుష్టి సాధించడం అవసరం. మనదేశం ఇటీవలనే చైనా, జనాభాను అధిగమించింది. జనాభా పెరుగుదలతోపాటు చదువుకునేవారిసంఖ్య కూడా బాగా పెరుగుతున్న నేపథ్యంలో భవిష్యత్తులో ఇప్పటి మాదిరిగా అందరికీ ఉద్యోగాలు కల్పించడం సాధ్యం కాకపోవచ్చు. కేవలం ప్రతిభ, సామర్థ్యం, నైపుణ్యం ఉంటనే ఉద్యోగావకాశాలు లభించే అవకాశం ఉంది. కాబట్టి మన చదువుల్లో నాణ్యత పెరగాలి. చదువుకున్న ప్రతీ ఒక్కరూ ఉద్యోగాలు చేయాలనే ధోరణి మారాలి. స్వయంఉపాధి కోసం ప్రయత్నించాలి. అత్యంత వేగంగా మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో, సామాన్యులు సైతం విజ్ఞానవంతులు కావాలి. తమ తమ వృత్తుల్లో నైపుణ్యం పెంపొందించుకోవాలి. నిరక్షరాస్యతను నిర్మూలించాలి. కేరళ, ఢిల్లీ, చండీఘర్, హిమాచల్‌ప్రదేశ్‌లు, మహారాష్ట్ర, లక్షద్వీప్, మిజోరం, గోవా, త్రిపురలు అక్షరాస్యతలో




ముందుంజలో ఉన్నాయి. ఎన్.ఎస్.ఒ గణాంకాల ప్రకారం కేరళ 94 శాతంతో అత్యధిక అక్షరాస్యత గల రాష్ట్రంగానూ, బీహార్ 62 శాతంతో అత్యల్ప అక్షరాస్యత గల రాష్ట్రంగాను గణాంకాలు చెబుతున్నాయి. భారతదేశంలో అర్బన్ ప్రాంతాల్లో 87శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 73 శాతం అక్షరాస్యత కలదు. భారతదేశంలో 6నుంచి 14 సంవత్సరాల వయసు గల బాలబాలికలందరికీ ఉచితనిర్బంధ ప్రాథమిక విద్య లభిస్తున్నది. భారత విద్యావ్యవస్థలో ప్రాథమిక విద్య మాధ్యమిక విద్య, ఉన్నత విద్య వంటి వివిధ స్థాయిల్లో విద్య లభిస్తున్నది. విద్యకున్న అవశ్యకతను గుర్తించి 1976వ సంవత్సరం వరకు రాష్ట్రాల పరిధిలో ఉన్న విద్యను రాజ్యాంగ సవరణ ద్వారా కేంద్ర ప్రభుత్వం ఉమ్మడి జాబితాలో చేర్చింది. భారతదేశంలో 1వ తరగతి చదివే విద్యార్థుల వయోపరిమితి ఆరు సంవత్సరాలు లేదా అంతకు పైబడి కూడా ఉండవచ్చు. అమెరికాలో కూడా 5 లేదా ఆరు సంవత్సరాల వయసులో పాఠశాలలో చేరవచ్చు. చైనా 9సంవత్సరాల ఉచిత నిర్బంధవిద్య అమల్లో ఉంది. ప్రపంచంలో అతిపెద్ద విద్యావ్యవస్థ చైనాలో ఉంది. చైనా స్థూల జాతీయ ఉత్పత్తిలో నాలుగు శాతం విద్యారంగానిదే. చైనాలో 99 శాతంపైగా పాఠశాల విద్యనుపొందారు. విద్యను ఆధునీకరించి, నాణ్యమైన విద్యను అందించడానికి చైనా కృషిచేస్తున్నది. చైనాలో ప్రపంచంలోని వివిధ దేశాల నుండివచ్చిన లక్షలాది మంది విద్యార్థులు చదువుతున్నారు. శాస్త్రీయ పెంపొందించడం, నైతికతకు ప్రాధాన్యతనిచ్చి, విలువలను పెంచడం, దేశం కోసం నాణ్యమైన విద్యను అందించడం చైనా విద్యావ్యవస్థలో అంతర్లీనంగా చోటు చేసుకున్న ఒక విప్లవాత్మకమైన పరిణామం. ఇక అమెరికా విషయానికొస్తే ఇక్కడ ప్రభుత్వ ప్రైవేట్ రంగాల్లో విద్య లభిస్తున్నది. అమెరికా ప్రభుత్వం నాణ్యమైన విద్యకోసం ప్రతి విద్యార్థిపై అధిక మొత్తం ఖర్చు చేస్తున్నది. ఇది ప్రపంచంలోని మిగిలిన దేశాలు విద్య కోసం కేటాయించే నిధులకంటే అధికం. యు.ఎస్‌లో పాఠశాల విద్య 18 సంవత్సరాల వయసు వరకు ఉంటున్నది. ఇక్కడ ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో విద్య లభిస్తుంది. యు.ఎస్‌లో విద్య శాస్త్రీయమైన, ఆచరణాత్మక పద్ధతిలో ఉంటుంది. ఇక్కడ ప్రాథమిక పాఠశాల ప్రవేశానికి ఒక సంవత్సరంపు కిండర్ గార్డెన్ విద్య ఉపకరిస్తుంది. అమెరికాలో ఆంగ్లం గణితం, విజ్ఞానశాస్త్రాలదే అగ్రతాంబూలం. కెనడా, యు.కె. జర్మనీ, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, స్వీడన్‌లలో ఉత్తమ ప్రమాణాలు గల విద్య లభిస్తున్నది. యు.కెలో సుమారు 78 శాతం, యు.ఎస్‌లో 72 శాతం, ఆస్ట్రేలియా, స్వీడన్లలో సుమారు 70 శాతం వరకు నాణ్యమైన విద్య లభిస్తున్నది. ఇక్కడ ఉద్యోగావకాశాలు కూడా 60 నుంచి 70 శాతం వరకు ఉన్నాయి. డెన్మార్క్, ఫిన్లాండ్, జపాన్, ఇజ్రాయిల్, సింగపూర్‌లలో కూడా ఉత్తమ విద్యావ్యవస్థ ఉంది. ఇథియోపియా, మాలి, పాకిస్థాన్, అంగోలా, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్‌లు నాణ్యత లేని విద్యతో అత్యంత దయనీయ స్థితిలో ఉన్నాయి. విద్యావ్యవస్థ పటిష్టంగా లేకపోతే దేశ ఆర్థిక వ్యవస్థకు జవసత్వాలు సమకూరవు. భారతదేశంలో నూతన విద్యావిధానం వలన ప్రాథమిక పాఠశాలలు మూతపబడతాయనే ఒక వాదన ఉంది. ఇందులో వాస్తవమెంతో తెలియదు. కర్ణాటక కొత్త జాతీయ విధానం అమలు చేసిన మొదటి రాష్ట్రం. ఏదిఏమైనప్పటికీ నేటి విద్యావిధానంలో ఎన్నో మార్పులు రావాలి. ప్రభుత్వ విద్యకు ప్రైవేట్ విద్యకు గల అంతరాన్ని తొలగించాలి. చదువుల్లో ఒత్తిడి తగ్గించాలి. నాణ్యత పెంచాలి. విద్య అంటే జ్ఞానంతో మానసికంగా ఎదగాలి. చదివే చదువులకు, చేసే ఉద్యోగాలకు సంబంధం లేదు. అరకొర జీతాలతో కూలీల కంటే అత్యంత దారుణంగా పనిచేస్తున్న ప్రైవేట్ ఉద్యోగులను చూస్తున్నాం. ఇరవైఏళ్ల తరువాత వచ్చే ఉద్యోగాల కోసం చిన్న వయసు నుంచే ప్రణాళికలు ఏర్పాటు చేసుకుంటూ మానసిక పరిపక్వత లేకుండా చేస్తూ, బాహ్యప్రపంచంతో సంబంధాలను విధ్వంసం చేస్తున్న నేటి చదువులను పరిశీలిస్తున్నవారు ఎందుకొచ్చిన చదువులంటూ చదువులకు స్వస్తిచెప్పే రోజులొస్తున్నాయి. చదువులు లేకపోయినా, శిక్షణతో స్వయంఉపాధి పొందుతూ లక్షలాది రూపాయలను సంపాదిస్తూ, నేటి విద్యావంతులను, వారి ఉద్యోగాలను సవాల్ చేస్తున్న వారిని మనంగమనించాలి. ఏదోరకంగా చదివేస్తే చాలు డిగ్రీలు సంపాదిస్తే చాలు తిండి ఖర్చులు సంపాదిస్తే చాలు, జీవితం ఏదోలా గడిచిపోతుందనే ఒక భావన నేటి యువతలో ఏర్పడింది. అహరహరం శ్రమించి ఉత్తమమైన ర్యాంకులను సంపాదించిన వారికి, సాదాసీదా మార్కులతో ఉద్యోగాలు సంపాదిస్తున్న వారికి గత వ్యత్యాసం ఏమిటి? ఇకనైనా విద్యావ్యవస్థను సమూల ప్రక్షాళనగావించాలి. నూతన విద్యావిధానం అమలు చేస్తూనే మారుతున్న పరిస్థితులను ఎప్పటికప్పుడు బేరీజు వేసుకుంటూ, చదువుల్లో సంస్కరణలు తీసుకురావాలి. దేశ ఆర్థిక నిర్మాణాన్ని పటిష్టం చేయని చదువులు శుద్ధ దండగ. దేశవ్యాప్తంగా అన్ని స్థాయిల్లోనూ ఒకే విధమైన పాఠ్యాంశాలుండాలి. వివిధ రాష్ట్రాల, కేంద్రపాలిత ప్రాంతాల్లోని ప్రజల మాతృ భాషల ఉనికిని కాపాడడం కోసం అదనంగా ప్రత్యేక పాఠ్యాంశాలు ప్రవేశపెట్టాలి. అత్యున్నత విద్యాప్రమాణాల ఏర్పాటుకు నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించాలి. ●

మనుషులకు వారి అవసరాలు గుర్తుంటాయేకానీ వారి సామర్థ్యాలు గుర్తుండవు.



నెపోలియన్

మానవుడు పక్షిలా ఆకాశంలో ఎగరడం, చేపలా నీటిలో ఈదడం నేర్చుకున్నాడు కానీ మనిషిగా భూమి మీద బతకడం నేర్చుకోలేదు.



బెట్రాండ్ రస్సెల్

# ప్రజావాక్కు



## కనీస సౌకర్యాలు లేని రైళ్లు!

ప్రతి శుక్రవారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ నుంచి ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్ వెళ్లే సుబేదారు గంజు ఎక్స్‌ప్రెస్‌రైలులో కనీస సౌకర్యాలు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకుగురవుతున్నారు. సుమారు ముప్పయిఅయిదు గంటలపాటు సాగే ఈ ప్రయాణంలో రైల్‌లో కిచెన్ సెంటర్ లేకపోవడంతో టీ, కాఫీ, టిఫిన్, భోజనం లేకుండా ప్రయాణికులు వెళ్లే పరిస్థితి ఉంది. మంచినీటి బాటిళ్లు కూడా దొరకని పరిస్థితి. అదే విధంగాస్పెషల్‌ట్రెన్ అయిన ఈరైల్ ఖచ్చితంగా సమయపాలన పాటించకుండా అయిదు గంటలు ఆలస్యంగా బయలుదేరడం మాత్రమే గాక ఆగిన చోట గంటలపాటు నిలిపి వేరే రైల్‌లను పంపడం ప్రయాణికులు నానా యాతన పడుతూ ఎందుకు ఎక్కాముబాబోయ్ అనే ఫీలింగ్ కలుగుతుంది. వేసవి సెలవుల్లో ఉద్యోగ, ఉపాధ్యాయులు, మిగతవ్యాపారాలు చేసేవారు కుటుంబ సభ్యులతో కాశి, ప్రయాగరాజ్, గయ, అయోధ్య లాంటి దర్శనీయ స్థలాలు వెళ్లడానికి మూడు నెలల ముందు టికెట్స్ బుక్ చేసుకుని వారం పాటు ఎంజాయ్ చేద్దామని బయటుదేరితే రైల్వే అధికారుల నిర్లక్ష్యం వల్ల ఆలస్యంగా రైల్ నడపడం వల్ల శారీరకంగా, మానసికంగా కృంగిపోతున్నారు. ఇకనైనా ఈ స్పెషల్ ట్రెన్‌లోని అన్ని వసతులు కల్పించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## టిడిపికి బురద పూస్తారా?

తండ్రి హంతకులను శిక్షించాలని హత్యకు గురైన వివేకానందరెడ్డి కుమార్తెన్యాయపోరాటం చేస్తుంటేప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఆవిడ తెలుగుదేశం పార్టీతో కుమ్మక్కైందని నిందలు వేయడం విడ్డూరంగా ఉంది. వివేకానందరెడ్డి స్వయాన డా.వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి గారిసోదరుడు. రాముడికి లక్ష్మణుడు లాంటి బంధంవారిది. అలాంటి వివేకానందరెడ్డిని కిరాతకంగా చంపి, చంద్రబాబునాయుడు హత్య చేయించాడని తప్పుడు కథనాలు సొంత పత్రికలలోరాసిన ఘనత ఎవరికి దక్కాలో వారికే దక్కింది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## నోట్ల రద్దుతో ప్రయోజనం లేదు

పెద్దనోటును రద్దు చేయడంవల్ల ప్రయోజనం లేదు. వ్యవస్థలు సక్రమంగా పనిచేస్తే పెద్దనోట్లరద్దు అవసరం లేదు. ఎన్నికల్లో డబ్బుపంపిణీ పెద్దనోటు, చిన్ననోట్లతో సంబంధం లేదు. కాకపోతే నోట్ల బదులు వస్తువులు, సారా పంపిణీ జరుగుతుంది. ప్రస్తుతం ఎక్కువగా డిజిటల్ మనీ చెలామణి అవుతుంది. ఈ విధంగా నోట్ల రద్దుతోప్రజలు ఇబ్బందిపడవలసి వస్తుంది.

-డి.చాంద్‌బాషా, కర్నూలు

## మోసం చేస్తున్న పెట్రోల్ బంకులు

కొన్ని పెట్రోలు బంకులు వాహన వినియోగదారులను వివిధ రకాలుగా మోసంచేస్తున్నాయి. పెట్రోల్‌లోనాఫ్తా అనే రసాయన మిశ్రమం కలపడం ద్వారా కల్తీకి పాల్పడుతున్నారు. అలాగే ఇంధనం సాంద్రతను చూపకపోవడం, వాస్తవం కంటే ఎక్కువ రీడింగ్ చూపించేటట్లుగా మీటర్‌లను అమర్చడం, పొడవైన పైపుల ద్వారా వాహనాలలోనికి ఇంధనాన్ని నింపడం ద్వారాను, ఇంధనం కొలత సరిచూడటానికి తగిన కొలత పాత్రలను అందుబాటులోఉంచకపోవడం, ఇంధనం నింపేటప్పుడు మీటర్‌ను జీరోచేయకపోవడం వంటిచర్యలతో వినియోగదారులనుమోసం చేస్తున్నారు. ఇలాచేయడం వలన వాహనాల ఇంజన్ దెబ్బతిన డమేకాక వాహనదారుల జేబులు ఖాళీఅవుతున్నాయి. ఫిర్యాదు పుస్తకాన్ని ఇవ్వడానికి కూడా బంకు యజమాన్యాలు నిరాకరిస్తున్నారు. ఇటువంటి వారిపై సంబంధిత అధికారులుదాడులు జరిపి వినియోగదారులకు నాణ్యమైనసేవలు అందించేలాచూడాలి.

-డి.జె.మోహన్‌రావు, శ్రీకాకుళంజిల్లా

## రోడ్ల మీద వడ్ల కుప్పలేంటి?

ఈ మధ్యకాలంలో రైతులు వరిపంట గింజలని ఎండబోసేందుకు రోడ్లనివిచ్చలవిడిగా వాడుతున్నారు. ఒకరకంగా చెప్పాలంటే దీనికి కారణం ప్రభుత్వమే. ధాన్యాన్ని ఎండపోసుకునేందుకు స్థలాలనికేటాయించకపోవడం వల్లనే రైతులు రోడ్ల మీద వడ్లని ఎండబోస్తున్నారు. ఫలితంగా రాత్రివేళవాహనాలు నడిపే వారికి ఇవి ప్రమాదంగా మారాయి. చాలాసందర్భాల్లో ద్విచక్ర వాహనదారులు వడ్లకుప్పలు ఎక్కించి పడిన దాఖలు ఎన్నో ఉన్నాయి. తీవ్ర గాయాలైన వారుఉన్నారు. అక్కడికక్కడే ప్రాణాలుకోల్పోయిన అమాయకులు ఉన్నారు. కాబట్టి ప్రభుత్వం ధాన్యం ఎండబోసుకునేందుకు అవసరమైనంత స్థలాన్ని ఏర్పాటు చేయాలి.

-ముక్కపల్లి సాగర్, సిద్ధిపేటజిల్లా

## పెండింగ్ డిఎలను ప్రకటించాలి

తెలంగాణ రాష్ట్రంలో జులై 2021 నుంచి చెల్లించాల్సిన ఒక విడత కరవుభత్యం 2.73శాతాన్ని ఈ ఏడాది జనవరిలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరుచేసింది. ఇదే చివరిసారిగా మంజూరు చేసిన కరవుభత్యం. కానీప్రభుత్వం జనవరి2022లో 2.73 శాతం, జులై 2022లో3.64శాతం, జనవరి 2,023లో 3.64 శాతం తోమొత్తం10.01శాతం డిఏను మంజూరు చేయాల్సి ఉండగా, పెండింగులో పెట్టారు. కేంద్రం మంజూరు చేసి నెలలు గడుస్తున్నా మూడు డిఏలు పెండింగ్‌లో పెట్టడం వల్ల ఉద్యోగ వర్గాలు తీవ్రఆవేదనలోఉన్నారు. రాష్ట్రప్రభుత్వం సానుకూలంగా స్పందించి పెండింగ్‌లో ఉన్న మూడుడిఏలను వెంటనే ప్రకటించాలి.

-పిన్నింటి బాలాజీరావు, హనుమకొండ

# పాలమూరు ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలు!

మన్నారం నాగరాజు

పాలమూరు, రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. కానీ సిఎం కేసిఆర్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీమేరకు ఆ ప్రాజెక్టు నిర్మాణం సాగడం లేదు. 2014, 2018 అసెంబ్లీతోపాటు, పార్లమెంటు ఎన్నికల్లోనూ మహబూబ్‌నగర్ గడ్డమీద షాద్‌నగర్ నియోజక వర్గానికి పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టు నుంచి నీరు ఇస్తామని చెప్పారు. కానీ గత కొద్ది రోజులుగా జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే స్థానిక ఎమ్మెల్యే, అధికార పార్టీ ప్రజాప్రతినిధులు కనీసం నిరసననో, స్పందన ఇవ్వకపోవడం దారుణం. ఈ ప్రాజెక్టు 2015, జూన్ 11న మహబూబ్‌నగర్ జిల్లా బూత్పూర్ మండలం కరివెన గ్రామంలో సిఎం కేసిఆర్ శంకుస్థాపన చేశారు. ప్రాజెక్టును పూర్తిస్థాయిలో రీడిజైన్ చేసినసంగతి తెలిసిందే. జూరాలముందు భాగం నుంచి కాకుండా శ్రీశైలం ప్రాజెక్టు ముందుభాగం నుంచి నీటిని ఎత్తిపోయడానికి (లిఫ్ట్) చేయడానికి ఉద్దేశించారు. ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టు ముందుభాగంలో రేగుమానుగడ్డ వద్ద కల్వకుర్తి ఎత్తిపోతల పథక ప్రాంతానికి ఉత్తరం వైపున పాలమూరు ఎత్తిపోతలకు సర్కారు శ్రీకారం చుట్టిన విషయం విదితమే. అక్కడి నుంచే కొయిల్ సాగర్‌కు మూడు టిఎంసిల నీళ్లు ఇవ్వాలి. జూరాలకు మొదట పంచెదిన్నెలపాడు లిఫ్ట్‌ద్వారా కొయిల్ సాగర్‌కు నీళ్లు ఇచ్చేందుకు ప్రణాళిక రూపొందించారు. దీంతో ఈ లిఫ్ట్ మూలంగా ఏడు లక్షలనుంచి 12.30 లక్షల ఎకరాలకు ఆయకట్టు పెరిగిందని అధికారిక అంచనా. మహబూబ్‌నగర్‌లో 4,13,167 ఎకరాలు, వికారాబాద్‌లో 3,22,375, నాగర్ కర్నూల్‌లో 1,00,014, రంగారెడ్డిలో, 3,63900, నల్గొండలో 30వేల, వనపర్తిలో 44వేల ఎకరాలుఉంది. ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం 26,851 ఎకరాల భూమిని సేకరించాలి. ఇందులో పట్టా భూమి 21375ఎకరాలకుగాను 15,571ఎకరాలు, ప్రభుత్వ భూమి 5,475 ఎకరాలకు 4,646 ఎకరాలను సేకరించారు. అధికారిక లెక్కల ప్రకారం ఇప్పటివరకు 40వేల కోట్లు ఖర్చు పెట్టారు. సమగ్ర ప్రాజెక్టు నివేదిక ప్రకారం రూ. 29,595 కోట్ల నిధులు అవసరమని ప్రభుత్వ లెక్క. గత 2019 మార్చి నాటికి రూ.4,872 కోటు ఖర్చయింది. 2020-21 లో రూ.800 కోట్లు వ్యయం చేశారు. మొత్తం ఇప్పటిదాకా రూ. 5,672 కోట్లు వ్యయం చేశారు. 2021-22లో రూ.960 కోట్లు ఇచ్చారు. కాగా ఈ ప్రాజెక్టు నిర్మాణం సాధ్యం కాదని అంటున్న వారూ లేకపోలేదు. కాగా ప్రస్తుతం ఖర్చు రూ.60వేలకోట్ల అంచనా వ్యయం ఎక్కువ కావడంతోపాటు 2,800 మెగావాట్ల విద్యుత్ అవసరమని చెబుతున్నారు. మొదటి ప్రాజెక్టును రీడిజైన్‌తో 165 అడుగుల ఎత్తుకు అదనంగా నీటిని తోడాల్సివస్తున్నది. 75 మీటర్లు ఉండాల్సిన ఆయకట్టు కాలువ 103కిలో మీటర్ల దూరంపెరిగింది. పైగా శ్రీశైలంలో 840అడుగుల నీరు ఉన్నప్పుడే ఈ పథకంతో ఉపయోగం. ప్రస్తుతం శ్రీశైలం నుంచి అన్ని అవసరాలకు గాను రోజుకు ఎనిమిది టిఎంసిలు వాడుకుంటున్నారు. ఏడాదిలో రెండు, మూడు నెలలు మాత్రమే ఈ పథకానికి నీటి లభ్యత ఉంటుంది. శ్రీశైలం రిజర్వాయర్‌కు నీరు రావడానికి జూరాలద్వారానే సాధ్యం. అక్కడి నుంచి 70నుంచి 80 టిఎంసిల నీటిని తోడడానికి అవకాశాలున్నాయి. ఈ ప్రాజెక్టు చిన్నదేకానీ ఎగువ నుంచి నీరువస్తుంది. పైగా వరదలు వచ్చినప్పుడు జూరాల ద్వారా ఇతరప్రాజెక్టులనూ నింపుకోవచ్చు. అంచనా వ్యయం కూడా రూ. 40 వేల కోట్లల్లో రూ.10వేల కోట్లు తగ్గుతుంది కూడా. సాంకేతిక విషయాలు పట్టించుకోకుండా ప్రభుత్వాలు ఏవిధంగా కావాలని కోరితే ఆ విధంగా ఇంజినీర్లు డిపిఆర్లను తయారు చేయడం మూలంగానష్టం జరుగుతున్నది. వ్యాప్‌కోస్ ఇచ్చిన నివేదిక ఇందుకు సాక్ష్యం. ఆయా సంస్థల ద్వారాప్రాజెక్టుల కోసం తెచ్చిన అప్పును లెక్క వేస్తే రూ.80వేలకోట్లు. కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా కోయిల్ సాగర్ పథకాల కింద కాలువల పనులను చేపట్టకపోవడం. ప్రాజెక్టులను పూర్తి చేయకపోవడం మూలంగా జిల్లా ప్రజలకు సాగునీరు ఇస్తామన్న ప్రకటనలు కాగితాలకే పరిమితమయ్యాయి. ●

# అలంకారప్రాయంగా మిగిలిపోతున్న కామన్వెల్త్



రామకిష్టయ్య సంగనభట్ల

కామన్వెల్త్ అనేది ఆయా దేశాలుఎలాంటి లాంఛనాప్రాయమైన కట్టుబాట్లు లేకుండా సుహృద్భావంతో స్నేహపూర్వకంగా చారిత్రక సంబంధాలను కొనసాగిస్తూ కలిసి ఉండటానికి గల ఒక మార్గం. కామన్వెల్త్ ప్రపంచంలోని మూడోవంతు జనాభా గల దేశాల కూటమి. ఎన్నో మతాలు, జాతులు, భాషలు, సంస్కృతుల వారు ఇందులో భాగంగా ఉన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యం దాని వలస రాజ్యాల స్థాపన ప్రక్రియను ప్రారంభించినప్పుడు మాజీ బ్రిటిష్ కాలనీల నుండి స్వతంత్ర రాష్ట్రాల ఏర్పాటుకు, గతంలో సామ్రాజ్యంలో భాగమైన దేశాల సంస్థ అవసరం ఏర్పడింది. కామన్వెల్త్ దినోత్సవాన్ని అంతకు ముందు ఎంపైర్ డే అని పిలిచేవారు. అప్పటి రాయల్ కామన్వెల్త్ సొసైటీ అయిన రాయల్ కలోనియల్ ఇన్స్టిట్యూట్ కెనడియన్ శాఖ ఎంపైర్ డే జరపాలన్న సూచన చేసింది. ఈ ప్రతిపాదనను 1898లో కెనడియన్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ సమావేశంలో ప్రవేశపెట్టగా ఏకగ్రీవంగా ఆమోదించారు. అలా ఎంపైర్ డే ఓ జాతీయ కార్యక్రమైనది. 1884లో లార్డ్‌రోజ్‌బెరి అనే బ్రిటిష్ రాజకీయ నాయకుడు మారుతున్న బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కామన్వెల్త్ ఆఫ్ నేషన్స్‌గా అభివర్ణించాడు. ఇరవయ్యో శతాబ్దం ఆరంభంలో బ్రిటిష్ వలస పాలనలోని పలు దేశాలు స్వాతంత్ర్యం పొందడం ప్రారంభమైనది. ఆ క్రమంలో ఆయా దేశాలకు బ్రిటన్‌కు మధ్య, ఆయా దేశాల మధ్య సంబంధాలు ఎలా ఉండాలనేందుకు ఒక రాజ్యాంగ బద్ధమైన వ్యవస్థ అవసరమైంది. 1916 మే 24వ తేదీన యునైటెడ్ కింగ్డమ్‌లో తొలిసారిగా ఎంపైర్ డేను దేశవ్యాప్తంగా జరుపుకున్నారు. 70వేల స్కూళ్లు, స్టాక్ ఎక్స్ఛేంజ్ వంటి సంస్థలు జెండా వందనం చేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. 1921 జనవరిలో ఎంపైర్ డేఉద్యమాన్ని వీలైనంతగా ముందుకు తీసుకువెళ్లాలని భావించిన మీథ్ రాయల్ కలోనియల్ ఇన్స్టిట్యూట్‌ను లాంఛనంగా ఆహ్వానించారు. ఇన్స్టిట్యూట్ సభ్యులతో ఏర్పాటుచేసిన కమిటీ మీథ్ బృందాన్ని కలిసి ఉద్యమ కార్యక్రమాలను రూపొందించారు. 1927 నుండి 1929 వరకు ఉద్యమ తొలి అధ్యక్షుడుగా మీథ్ కొనసాగాడు. 1901లో మరణించిన క్వీన్ విక్టోరియా జన్మదినం అయిన మే 24వ తేదీన యేటా ఎంపైర్ డే నిర్వహించాలని నిర్ణయించారు. అలా 1931లో బ్రిటిష్ కామన్వెల్త్ ఆఫ్ నేషన్స్ ఏర్పడింది. 1931లో యునైటెడ్ కింగ్‌డమ్ కెనడా, ఐరిష్ ఫ్రీ స్టేట్, న్యూ



ఫౌండ్లాండ్, యూనియన్ ఆఫ్ సౌత్ ఆఫ్రికాతో ఐదు ప్రారంభ సభ్యులతో బ్రిటిష్ కామన్వెల్త్ నేషన్స్ వెస్ట్ మినిస్టర్ శాసనం కింద స్థాపించబడింది. 1931లో బ్రిటిష్ కామన్వెల్త్ ఆఫ్ నేషన్స్ ఏర్పడగా 1949లో ఆ పేరు నుండి బ్రిటిష్ పదాన్ని తొలగించారు. ఆ కూటమిలో చేరటమనేది ఆయాదేశాల యిష్టాయిష్టాల మేరకే జరుగుతుంది. అలా 53 దేశాలు ఇందులో సభ్యులుగా చేరాయి. చివరిగా చేరిన మొజాంబిక్, రువాండాలకు బ్రిటిష్ వలస రాజ్యంతో ఎలాంటి సంబంధంలేదు. బ్రిటిష్ వలస పాలన నుంచి విముక్తమైన దేశాల కూటమిగా అది మారింది. ఆధునిక కామన్వెల్త్ కూటమి మొదట ఆస్ట్రేలియా, కెనడా, భారత్, న్యూజిలాండ్, పాకిస్థాన్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, యూకెలు సభ్యదేశాలుగా స్వతంత్ర దేశాల ఫ్రీ అసోసియేషన్ పేరుతో అది ఏర్పడింది. ఆ తర్వాత అది కామన్వెల్త్ నేషన్స్‌రూపాంతరం చెందింది. కామన్వెల్త్ కూటమిలో భాగమైన అత్యధిక దేశాలు బ్రిటిష్ సామ్రాజ్య పాలనతో ఏదో విధంగా సంబంధం ఉన్నవే. రువాండా, మొజాంబిక్ లాంటి దేశాలు మాత్రమే వాటికి అతీతం. రువాండా 2009లో మొజాంబిక్ 1995లో కామన్వెల్త్ దేశాల కూటమిలో భాగమయ్యాయి. అవి గతంలో బ్రిటిష్ పాలనలో లేవు. ప్రపంచ దేశాలన్నింటి విస్తీర్ణంలో పావు భాగాన్ని కామన్వెల్త్ దేశాలే ఆక్రమిస్తున్నాయి. విస్తీర్ణం పరంగా కెనడా కామన్వెల్త్ కూటమిలో తొలిస్థానంలో, ప్రపంచంలో రెండోస్థానంలో ఉంది. ఆస్ట్రేలియా, భారత్‌లు కూడా విస్తీర్ణం పరంగా చాలా పెద్దవి. సమోవా, టువాలు, ఆంటిగ్వా లాంటి చిన్న దేశాలు కూడా కూటమిలో భాగంగా ఉన్నాయి. దాదాపు 790 కోట్ల ప్రపంచజనాభాలో 260కోట్ల మంది అంటే మూడోవంతు ప్రజలు కామన్వెల్త్ కూటమిలో భాగమైన 53 దేశాల్లోనే జీవిస్తున్నారు. ఈ దేశాల్లో ఎక్కువ మంది 30ఏళ్లలోపువారే. ఈ కూటమిలో జనాభా పరంగా భారత్ అతిపెద్ద దేశం. మొత్తం కామన్వెల్త్ కూటమి దేశాల జనాభాలో సగం భారత్‌లోనే ఉంది. కూటమిలోని 31 దేశాల జనాభా 16 లక్షలు కంటే తక్కువే. 2012 దాకా కామన్వెల్త్ కూటమికి ఎలాంటి రాజ్యాంగం లేదు. ఆ తర్వాతే ప్రజాస్వామ్యం, లింగ సమానత్వం, శాంతిభద్రత, లాంటి 16 విలువలకు సభ్య దేశాలు కట్టుబడి ఉండాలని తీర్మానించుకున్నాయి. కామన్వెల్త్ సెక్రటేరియట్ లండన్‌లో ఉంది. విద్యారంగం నుంచి పట్టణ ప్రణాళిక వరకూ అనేక రంగాల్లో కామన్వెల్త్ సంస్థలు కృషి చేస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో ఆయా దేశాల్లో ఎన్నికలు సక్రమంగా జరిగేలా చూసేందుకు పరిశీలకులు కూడా హాజరవుతుంటారు. అంతర్జాతీయ వ్యవహారాల్లో ఇతర దేశాల మీద ఆ కూటమి చూసే ప్రభావం ఏదీ లేదనే చర్చ ఉంది. సభ్య దేశాల మధ్య వాణిజ్య సంబంధాల కోసం కామన్వెల్త్ చేస్తున్నదేమీ లేదు. ఇందుకోసం అన్ని దేశాలూ ఏదో ఒక ప్రాంతీయ కూటమిలోనే అంతర్జాతీయ కూటమిలోనో భాగస్వాములుగా ఉన్నాయి. కామన్వెల్త్ అనేది రెండేళ్లకోసారి కామన్వెల్త్ దేశాల రాజకీయ అధినేతల సమావేశం, నాలుగేళ్లకోసారి కొన్ని పతకాల కోసం క్రీడలను నిర్వహించే అలంకారప్రాయమైన సంస్థగా మిగిలిపోతున్నదనే విమర్శలుకూడా లేకపోలేదు. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

విజయవాడ వార్త

# సిఎం జగన్‌కు ఘనస్వాగతం

**గుంటూరుసిటీ, మే 23, ప్రభాతవార్త:**
మంగళవారం నగరానికి విచ్చేసిన సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి గుంటూరులోనిపోలీసు పరేడ్ గ్రౌండ్స్ వద్ద ఏర్పాటు హెలిప్యాడ్ వద్ద మంత్రులు, అధికారులు ఘనస్వాగతం పలికారు. మంత్రులు



మేరుగ నాగార్జున, విడదల రజనీ, గుంటూరు మేయర్ కావటి మనోహర్‌నాయుడు మండలి ప్రభుత్వ చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, గుంటూరు జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్,ఎమ్మెల్సీలు అప్పిరెడ్డి, మురుగుడు హనుమంతరావు, చంద్ర గిరి ఏసురత్నం,జడ్పీచైర్‌పర్సన్ హెనీ కత్తెర క్రిస్టినా పుష్పగుచ్చాలు అందించి సిఎంకు సాదరంగా స్వాగతం పలికారు.. ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్,మేకతోటి సుచరిత, అన్నాబత్తుని శివకుమార్, కిలారి వెంకట రోశయ్య, జెసి రాజకుమారి, జిడిసిసి చైర్మన్ రాంతశెట్టి సీతారామాంజనేయులు,మాజీ ఎంపి మోదుగుల, గుంటూరు ఆర్డీఓ ప్రభాకరరెడ్డి, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్లు వనమా వజ్రబాబు,షేక్ సజీలా ఉన్నారు.

### వివిధ రకాలైన బాధితులకు
## సిఎం ఇచ్చిన హామీల అమలు

**గుంటూరు, మే 24, ప్రభాతవార్తప్రతినిధి:**
వివిధ రకాలైన బాధితులకు సిఎం ఇచ్చిన హామీలను అమలుచేస్తూ మంగళవారం



**సిఎం జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన బాధితులకు సిఎం ఇచ్చిన హామీ మేరకు వారికి సహాయం అందించిన జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి**

సాయంత్రం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ఎం.వేణుగోపాల్‌రెడ్డి జడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, జెసి రాజకుమారి, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావుతోకలిసి ఆర్థిక సాయం చెక్కు, ఇంటి స్థలం పట్టా, ఉద్యోగం ఉత్తర్వులు అందించారు..

## ఉపాధ్యాయ బదిలీల్లో అసంబద్ధ నిర్ణయాలను సవరించాలి

**గుంటూరు విద్య, మే 23, ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వం విడుదలచేసిన ఉపాధ్యా బదిలీల్లో అసంబద్ధ నిర్ణయాలను సవరించాలని ఎస్టీయు రాష్ట్ర పూర్వ అధ్యక్షులు సిహెచ్ జోసఫ్ సుధీర్‌బాబు ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.ఎస్టీయు భవన్ గుంటూరులో జిల్లా అధ్యక్షుడు గేరా మోహనరావు అధ్యక్షతన ఉపాధ్యాయ బదిలీలు,పదోన్నతులపై నిర్వహించిన ఎస్టీయు ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న జోసఫ్ సుధీర్‌బాబు మాట్లాడుతూ ప్రమోషన్లు,బదిలీల విషయంలో విద్యాశాఖ వైఖరి,జారీ చేస్తున్న ఉత్తర్వులు ఉపాధ్యాయులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు.విద్యాశాఖ




మంత్రి సమక్షంలో జరిగిన చర్చల్లో అంగీకరించిన అంశాలుసైతం చేర్చలేదని పేర్కొన్నారు.తాత్కాలిక ప్రమోషన్లు కాకుండా పూర్తిస్థాయి రెగ్యులర్ ప్రమోషన్లు ఇవ్వాలని,సర్వీస్ నిబంధనల ప్రకారం రెండు ఇంక్రిమెంట్లతో కూడిన ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలని డిమాండ్ చేశారు.కేటగిరి 1,2,3ల్లో ఖాళీ పోస్టులు బ్లాక్ విధానాన్ని రద్దుచేయాలని కోరారు.ఎయిడెడ్ ఉపాధ్యాయులకు పాత సర్వీసుకు కూడా స్టేషన్ పాయింట్లు 50శాతం కేటాయించాలని డిమాండ్ చేశారు.ఉత్తర్వుల్లో అసంబద్ధాలను సవరించకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు.బదిలీ అయిన తర్వాత 50శాతం టీచర్లు రిలీవ్ కాకూడదని నిబంధన పెడితే బదిలీలకు అర్థం ఏముంటుందని తెలిపారు.ఉపాధ్యాయ ఖాళీల భర్తీ కోసం తక్షణమే డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.జివో 47ను సవరించకపోతే బాధిత ఉపాధ్యాయులు కోర్టును ఆశ్రయించక తప్పని పరిస్థితులు ఏర్పడతాయని తెలిపారు.రూ.2,500ల పదోన్నతుల పేరుతో సర్దుబాటుచేసిన ఉపాధ్యాయులను స్కూల్ అసిస్టెంట్లుగా కొనసాగించి నోషనల్ సీనియార్టీ కల్పించాలని,అవసరమైతే సూపర్ న్యూమరి పోస్టులు మంజూరు చేయాలని కోరారు.విద్యార్థుల నమోదు తేదిని 30-04-2023గా తీసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి చందా నరసింహారావు,జిల్లా ఆర్థిక కార్యదర్శి సిహెచ్ వెంకటేశ్వరరావు,ఎస్టీయు నాయకులు డి.ఎ.జోసఫ్,పేరేచర్ల శ్రీనివాసరావు,జి.జోజప్ప,వై.శ్యాంబాబు ,కె.వి.రమణ,ఎం.శ్రీనివాసరావు,రహంతుల్లా పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ బదిలీల ఉత్తర్వులపై ...హర్షం

**గుంటూరు కల్చరల్, మే 23, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ బదిలీల ఉత్తర్వులు విడుదల చేసినందుకు మేడ్ సంస్థ హర్షం వ్యక్తంచేస్తుంది.2025లోపు పదవి విరమణ పొందబోయే వారిని బదిలీల నుండి మినహాయిస్తున్నట్లు విద్యాశాఖ ఉత్తర్వులపై హర్షం వ్యక్తంచేశారు.ఉద్యోగులకు అనుకూలంగా తీసుకొనిన విప్లవాత్మకమైన నిర్ణయం పదవి విరమణ వయస్సు 2సంవత్సరాల పెంపు వేతన జీవుల జీవితాలకు మరొక 2సంవత్సరాలు ఆర్థిక భరోసా భద్రత కల్పించింది.2025 డిసెంబర్ 31లోపు పదవి విరమణ పొందే వారందరికి అనగా కేవలం 156మంది రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నవారికి బదిలీల్లో మినహాయింపు ఇవ్వాల్సిందిగా రాష్ట్ర అధ్యక్షులు మురికిపూడి దేవపాల్ విజ్ఞప్తి చేశారు.

## గుంటూరులో ఎక్స్‌పీరియన్స్ జోన్ ప్రారంభం

గుంటూరు విద్య, మే 23, ప్రభాతవార్త : భారతదేశపు మొట్టమొదటి ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ తయారీదారు టార్క్ మోటార్స్ తమ మొదటి ఎక్స్‌పీరియన్స్ జోన్‌ను గుంటూరులో ప్రారంభించింది.ఇది అమరావతి రోడ్డు,ప్రభుత్వ ఫీవర్ హాస్పటల్ ఎదురుగా,గోరంట్ల ప్రాంతంలో ఉంది.ఈ 3ఎస్ సౌకర్యం ఈ ప్రాంతంలోని కస్టమర్‌లు,ఔత్సాహిక కస్టమర్లకు అమ్మకాలు మరియు అమ్మకాల తర్వాత సేవలను కూడా అందించగలదు.ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కంపెనీ యొక్క మొదటి భౌతికషాప్‌గా నిలుస్తుంది.



గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మద్దాలి గిరి మాతృమూర్తి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన సిఎం జగన్‌మోహన్‌రెడ్డి (గుంటూరు -ప్రభాతవార్త ప్రతినిధి)

# ఉమ్మడి గుంటూరు జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**గుంటూరు, మే 24, ప్రభాతవార్త ప్రతినిధి:**
ఉమ్మడి గుంటూరు జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం కృషిచేస్తుందని జడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అన్నారు.. ఉమ్మడి



గుంటూరుజిల్లా అభివృద్ధిపై జడ్పీసమావేశ మందిరంలో జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జడ్పీ చైర్‌పర్సన్ అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర మంత్రి విడదల రజనీ,గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, బాపట్ల జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, పల్నాడు జిల్లా జెసి ఎ.శ్యామ్‌ప్రసాద్, ఎమ్మెల్సీలు మర్రి రాజశేఖర్,కెఎస్ లక్ష్మణరావు, ప్రభుత్వ విప్ జంగా కృష్ణమూర్తి, పొన్నూరు ఎమ్మెల్యే కిలారి రోశయ్య పాల్గొన్నారు. జడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ, జిల్లాలోప్రధానంగా వ్యవసాయం, అనుబంధ శాఖల అభివృద్ధితోపాటువిద్య, వైద్యఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వీటితోపాటు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అమలుకు సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు.. వ్యవసాయ అభివృద్ధితోపాటుగా ప్రజలకు మంచినీరు, సాగునీరు సకాలంలో అందించేలా కృషిచేస్తున్నామని తెలిపారు. మంత్రి రజనీ మాట్లాడుతూ,ప్రతి గ్రామంలో రైతు గ్రూపులను ఏర్పాటుచేయటం జరిగిందని, ఎక్కడైనా సమస్య వస్తే వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేయాలని సూచించారు. గుంటూరుజిల్లా కలెక్టర్



ఎం.వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ, కౌలు రైతులకు విరివిగా రుణాలు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు.

## నేటి నుంచి ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం

**గుంటూరు విద్య, మే 23, ప్రభాతవార్త :** ఉమ్మడి గుంటూరు జిల్లా వా ్యప్తంగా ఈనెల 24నుంచి జరగనున్న ఇంటర్ మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆర్ఐవో గర్నెపూడి



సునతీ తెలిపారు.స్థానిక సాంబశివపేటలోని కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.ఉమ్మడి జిల్లా వ్యాప ్తంగా ఏర్పాటుచేసిన 100పరీక్షా కేంద్రాల పరిధిలో 49,771మంది విద్యార్థులు హాజరు కానున్నారని చెప్పారు.వీరిలో ప్రథమ సంవత్సరం 36173,ద్వితీయ సంవత్సరం 13598మంది ఉన్నారని వివరించారు.గుంటూరు జిల్లా పరిధిలోని 54కేంద్రాల్లో 28149,పల్నాడు జిల్లాలోని 34కేంద్రాల్లో 16631,బాపట్ల జిల్లా లోని 12కేంద్రాల్లో 4991మంది చొప్పున హాజరు కానున్నట్లు తెలిపారు.జూన్ 2న ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్,3న జరగనున్న ఎన్విరాన్‌మెంట్ పరీక్షలకు గతంలో తపి ్పన,గైర్హాజరైన ఫస్టియర్ విద్యార్థులు విధిగా హాజరుకావాలన్నారు.

**-ఉదయం,మధ్యాహ్నం రెండు విడతల్లో ....**
ప్రథమ సంవత్సరం పరీక్షలు ఉదయం 9.నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు,ద్వితీయ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం 2.30నుంచి సాయంత్రం 5.30వరకు నిర్వహిస్తారు.

**-ప్రత్యేక నిఘా...విస్తృత తనిఖీలు**
-ఉమ్మడి గుంటూరు జిల్లాలోని 100పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశారు.
-ఇంటర్‌బోర్డు నుంచి ఉన్నతాధికారులు లైవ్ స్ట్రీమింగ్ విధానంలో ప్రత్యక్షంగా పరిశీలిస్తారు.
-పరీక్షా కేంద్రాల్లో మాల్ ప్రాక్టీసుల నిరోధానికి బోర్డు నుంచి ఫ్లయింగ్,సిట్టింగ్ స్క్వాడ్ బృందాలతో పాటు మూడు జిల్లాల కలెక్టర్ల సారధ్యంలో తహసీల్దార్లతో ఏర్పాటుచేసిన ప్రత్యేక బృందాలు విస్తృత తనిఖీలు నిర్వహిస్తాయి.
-సమస్యలు,సందేహాల పరిష్కారానికి గుంటూరు ఆర్ఐవో కార్యాలయంలో కంట్రోల్‌రూమ్ 0863-2228528 ఏర్పాటుచేశారు.

## తెలుగుసమాజం గర్వించదగ్గ కథకుడు, ప్రతిభాశాలి కేతు విశ్వనాథరెడ్డి

గుంటూరు కల్చరల్, మే 23, ప్రభాతవార్త : రాయలసీమ కథకుడు,నవలాకారుడు,సాహిత్య విద్యాప్రచురణల సంపాదకుడు,అభ్యుదయ సాహితో ్యద్యమనేత,విద్వాంసుడు,ప్రజాస్వామిక స్నేహశీలి కేతు విశ్వనాథరెడ్డి మరణం సాహితీప్రియులకు, అభ్యుదయ ప్రజాస్వామ్య వాదులకు తీరని లోటని అవగాహన సంస్థ నివాళులర్పిస్తుంది.ఆర్థిక సమస్యలను,దోపిడి దురి ్భక్షాలను మాత్రమే చిత్రించి ఊరుకోలేదని మానవ సంబంధాలు,పరిస్థితుల మధ్య విలవిల్లాడే నైతికతలను ఆయన పట్టుకున్నారని అవగాహన సంస్థ నివాళులర్పిస్తుంది.కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం లాంటి గొప్ప పురస్కారాలను పొందిన విశ్వనాథరెడ్డి మృతి సాహిత్యప్రియులందరికీ తీరని లోటని,అవగాహన సంస్థ సభ్యులు సంతాపం ప్రకటిస్తుంది.

## విలక్షణ నటనతో చెరగని ముద్రవేసిన శరత్‌బాబు

**గుంటూరు కల్చరల్, మే 23, ప్రభాతవార్త :**
మంచినటనతో,చక్కని వాచకంతో ప్రేక్షకులను ఆకట్టుకున్న విలక్షణ నటుడు శరత్‌బాబు ని,చలనచిత్రలో ఎన్నో గుర్తుండిపోయే పాత్రలు పోషించారని వారి మరణం భాదాకరమని అవగాహన సంస్థ సభ్యులు నివాళులర్పించారుకార్యక్రమంలో గాయకుడు మురళీకృష్ణ మాటా ్లడుతూ మనోహరమైన రూపంతో ప్రత్యేకమైన స్వరంతో ఎలాంటిపాత్రల్లో నైనా ఒదిగిపోయి వాటికి సహజత్వాన్ని తీసుకొచ్చిన ప్రతిభాశాలి శరత్‌బాబు అన్నారు.మంచి సినిమాల అభిమాన సంఘం బాధ్యుడు,విశ్రాంత అధికారి సిహెచ్ ప్రసాద్ మాట్లాడుతూ కథానాయకుడు,ప్రతి నాయకుడు ఇలా ఏలాంటి పాత్రలో అయిన ఒదిగిపోయిన అందాల నటుడు శరత్‌బాబు అన్నారు.కార్యక్రమంలో అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి,సంస్థ సీనియర్ సభ్యులు జనార్ధనరావు,తదితరులు శరత్‌బాబు నటనను కొనియాడుతూ నివాళులరి ్పంచారు.

## ప్రతి పార్లమెంట్ సెగ్మెంట్‌లో మూడు స్థానాలు కేటాయించాలని డిమాండ్

**-బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి కుమ్మర క్రాంతికుమార్**

**గుంటూరు క్రైమ్, మే 23, ప్రభాతవార్త :**
గుంటూరు బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన కార్యాలయంలో కుమ్మర క్రాంతికుమార్ మాట్లాడుతూ..రాష్ట్రంలో రాజకీయ పార్టీలు అన్నీ కూడా బిసిల జపం చేస్తున్నాయని,కానీ ఏపార్టీ కూడా బిసి డిక్లరేషన్ చేయలేదు.ఎలక్షన్స్ దగ్గర పడుతున్న




తరుణంలో బీసీలే పార్టీలకు వెన్నెముక అని దొంగ ప్రచారాలు చేసుకొని గెలిచిన తర్వాత బీసీలకు నమ్మకు ద్రోహం చేస్తున్నారని తెలిపారు.ఏ రాజకీయ పార్టీ అయినా దమ్ముంటే బీసీలకు ప్రతి పార్లమెంట్ సెగ్మెంట్‌లో మూడు స్థానాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.నిజంగా దమ్ముంటే పార్టీల్లో ఉన ్న ఏ నాయకుడైనా బీసీలకు 50శాతం టికెట ్స ఇస్తానని చెప్పలేదు.పార్టీలు బిసి రౌండ్ టేబుల్ సమావేశాలు సదస్సులు పెట్టి మీ సమస్యలు చెప్పండి అని అనడం సిగ్గుచేటు..బిసి స్థితిగతుల గురించి పార్టీలకు తెలియదా? ఇది కేవలం బీసీల ఓటు బ్యాంకు రాజకీయం కోసం పెడుతున్న సమావేశాలు అని తెలియజేశారు.అదేవిధంగా బీసీలకు రావలసిన రాయితీలు సబ్‌ప్లాన్ గురించి ఏ పార్టీ అయినా ఆలోచించిందా? రౌండ్‌టేబుల్ సమావేశాల్లో 34శాతం రిజర్వేషన్లు కోల్పోతున్నప్పుడు పార్టీల్లో ఉన్న బీసీ నాయకులు ఏమి చేస్తున్నారు.వాటి గురించి మీ అధినాయకులకు తెలియజేశారా? అని ప్రశ్నించారు.అలాగే రాబోయే ఎలక్షన్‌లో బీసీలకు టికెట్ కేటాయించారో అక్కడ బీసీలను ఏకగ్రీవంగా నిలబెట్టి ఆ పార్టీలను ఓడిస్తామని హెచ్చరించారు.త్వరలో బీసీ యువగళం యాత్రపెట్టి,బీసీల స్థితిగతుల గురించి రాష్ట్రంమొత్తం తెలియజేస్తున్నామని దానికి సంబంధించిన కార్యాచరణ ఏర్పాటు చేస్తున్నామని క్రాంతికుమార్ తెలిపారు.కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కొల్లూరి హనుమంతరావు పాల్గొన్నారు.

## ఏఎన్‌యు ఫోటోగ్రాఫర్ సునీల్‌కు అంతర్జాతీయ గుర్తింపు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మే 23, ప్రభాతవార్త : గడిచిన 170సంవత్సరాల కాలంలో భారతీయులు,తెలుగువారు అతికొద్దమందికి మాత్రమే లభించిన బ్రిటిష్ రాయల్ ఫోటోగ్రాఫిక్ సొసైటి నుండి "అసోసియేట్ హానర్" ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని విశ్వవిద్యాలయ ఫోటోగ్రాఫర్ గుత్తా సునీల్‌కుమార్‌కు లభించింది.1853వ సంవత్సరంలో లండన్ కేంద్రంగా ప్రారంభించబడిన రాయల్ ఫోటోగ్రాఫిక్ సొసైటీ ఫోటోగ్రఫీ రంగంలో విశేషంగా కృషిచేసిన చాయాచిత్రకారులను గుర్తించి పురస్కారాలతో సత్కరిస్తుంది.ఈ నేపధ్యంలో ఈసారి ప్రపంచవ్యాప ్తంగా 13మంది కళాకారులు పంపిన పోర్టుపోలియోలను పరిశీలించిన న్యాయ నిర్ణేతలు సునీల్‌కుమార్ ఒక్కరే ఈ అవార్డుకు అర్హులుగా ప్రకటించారు.ఓరిస్సాలోని కోరాపుట్,కైరాపూట్ కొండలపై నివాసం ఉండే అతి పురాతనమైన 'బొండా' తెగల గిరిజనుల జీవనశైలిని కళ్ళకు కట్టినట్లు తన డాక్యుమెంటరీలో చూపిన విధానం న్యాయమూర్తులను అబ్బురపరిచింది.ఎన్నో ఏళ్ళుగా కొండలుగుట్టలపై నివాసం ఉంటూ ఆధునిక ప్రపంచానికి దూరంగా ఉండే అతి పురాతనమైన తెగవారి జీవన విధానాన్ని గత 6సంవత్సరాలుగా అనేక ఋతువులను కెమెరాలో బంధించేందుకు సునీల్‌కుమార్ కృషిచేశారు.ఎంతో ప్రత్యేకమైన వారి జీవన విధానాన్ని ప్రపంచ ప్రేమికుల ముందుకు తీసుకురావాలనే ప్రయత్నంలో భాగంగా సునీల్‌కుమార్ తన డాక్యుమెంటరీని బ్రిటిష్ రాయల్ ఫోటోగ్రాఫిక్ సొసైటీ కి పంపడం జరిగింది.అక్కడి స్త్రీలు నేటికి వారి సాంప్రదాయాన్నా కొనసాగిస్తూ ఓ ప్రత్యేకతను సంతరించుకొని జీవనాన్ని సాగించడం విశేషం,నేటికి మట్టి కుండలు వాడడం,జంతువులతో సహావాసం,గుంటు,కొండలపై జారిపే సెలయేళ్ళ నుంచి నీటి సేకరణ,సాయి విధానం లాంటి అనేక అంశాలను రెండువేలకు పైగా ఫోటోలను తీసి వాటిలో కొన్నింటిని ఎంపిక చేసి డాక్యుమెంటరీలో చూపించడంతో న్యా నిరే ్ణతలు మంత్రముగ్ధులై "అసోసియేట్ షిప్" పురస్కారానికి పూర్తి అర్హుడిగా గుత్తా సునీల్‌కుమార్ పేరును చైర్మన్ సైమన్ ప్రకటించారు.ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ జర్నలిజం,మాస్ కమ్యూనికేషన్ నుండి గత పది సంవత్సరాలుగా యూనివర్సిటీ ఫోటోగ్రాఫర్‌గా పనిచేస్తూనే ఖాళీ సమయాల్లో వివిధ అంశాలపై దృష్టిని సారించి పలు డాక్యుమెంటరీలు తీసినప్పటికి ప్రపంచంలోనే పేరుగాంచిన బ్రిటిష్ రాయల్ ఫోటోగ్రాఫిక్ సొసైటీ నుండి పురస్కారం లభించడం ఎంతో ఆనందం కలిగిందని సునీల్‌కుమార్ తెలిపారు.గత దశాబ్దంన్నర కాలంగా ఆంధ్రప్రదేశ్,ఒరిసా ్స,చత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లో ఫోటో డాక్యుమెంటరీలు రూపొందించి పలు జాతీయ,అంతర్జాతీయ,ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అనేక అవార్డులను సాధించారు.ఇండియా ఇంటర్నేషనల్ ఫోటోగ్రాఫిక్ కౌని ్సల్ నుండి



ఫెలోషిప్‌ను 2019లో పొందారు.అమెరికాలోని ఇమేజ్ కొలిగ్ సొసైటీ సంస్థ నుండి ఫెలోషిప్‌ను 2018లో సాధించారు.యునైటెడ్ స్టేట్స్ ఫోటోగ్రాఫిక్ ఎలయన్స్ సంస్థ నుండి ఎక్సలేన్సీ అవార్డును 2016లో సాధించారు.గత ఏడాది ప్రపంచంలో పురాతనమైన ఫెడరేషన్ ఆఫ్ ఇంటర్నేషనల్ డే ఆర్ట్ ఫోటోగ్రఫీ ఫ్రాన్స్ దేశం నుండి "అసోసియేట్ షిప్" అనే గౌరవాన్ని సాధించారు.ఫోటోగ్రాఫిక్ సొసైటి ఆఫ్ సింగపూర్,ఫోటోగ్రాఫిక్ సొసైటి ఆఫ్ ఆస్ట్రేలియా సంస్థల నుండి అసోసియేట్ షిప్ పురస్కారాలను ప్రపంచస్థాయిలో గుర్తింపులను సాధించారు.భారతదేశంలోని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫోటోగ్రఫీ సంస్థ నుండి ఎక్సలెన్సీ ఆఫ్ ఎఫ్ఐపి హానర్ ని పొందిన జాతీయ అంతర్జాతీయ స్థాయిల్లో ప్రతి పోటీల్లో పాల్గొంటూ అవార్డులను కైవసం చేసుకున్నారు సునీల్‌కుమార్.ఆంధ్రప్రదేశ్ ఫోటోగ్రఫీ అకాడమీ రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహించిన పలు అంశాల ఫోటోగ్రఫీ పోటీల్లో అవార్డులను కైవసం చేసుకున్నారు.భారతీయుల గ్రామీణ జీవన సౌందర్యం,గిరిజనుల జీవన పోరాట విధానాన్ని ప్రపంచ ఫోటోగ్రఫీ వేదికలపై చూపించి తనకంటూ ఓ ప్రత్యేకస్థానాన్ని సంపాదించుకున్న జి సునీల్‌కుమార్ రాయల్ ఫోటోగ్రాఫిక్ సొసైటీ పురస్కారాన్ని పొందటం పట్ల ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య పి.రాజశేఖర్ హర్షం వ్యక్తం చేసి ఘనంగా సన్మానించారు.విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ విశ్వవిద్యాలయ రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి,జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగాధిపతి డాక్టర్ జి.అనిత,పాత్రికేయ విద్యావిభాగ ఆచార్యులు డాక్టర్ కె.జ్యోతిర్మయి,డాక్టర్ జే.మధుబాబు,డాక్టర్ మాణిక్యరావు అభినందించారు.ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా చైర్మన్ టి.శ్రీనివాసరెడ్డి ఎఫ్ఆర్‌పిఎస్ గుంటూరుకు చెందిన అమ్మాజీ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ చైర్మన్ డాక్టర్ వెంకటరమణ స్వీయ సమన్వయంతో గొప్ప అవార్డులు రావడంతో పలువురు విశ్వవిద్యాలయ బోధన,బోధనేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

# అరాచక పాలనలో సామాన్యులకు అన్ని అనార్థలే

**- మాజీ మంత్రి ఆలపాటి**

**తెనాలి, మే 23, ప్రభాత వార్త :** ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అరాచక పాలనలో సామాన్య ప్రజలు ఎన్నో అనార్థలను చవిచూస్తున్నారని నిత్యావసర సరుకుల ధరలు నింగిని చూస్తున్నాయని, పెరిగిన విద్యుత్ బిల్లులు, పెట్రోల్, డిజీల్ ధరలు, మధ్య తరగతి ప్రజల నడ్డి విరిస్తున్నాయని జగన్ పాలనకు చర్మగీతం పాడే సమయం దగ్గర పడిందని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. మంగళవారం



పట్టణంలోని 15వ వార్డులో జనజాగృతి యాత్రలో భాగంగా ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని చేపట్టారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో పార్టీలోని వివిధ స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రాగా ఇంటింటికి వెళ్ళి జగన్ దుర్మార్గ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వారికి వివరిస్తూ వారి ద్వారా ప్రభుత్వ పనితీరును తెలుసుకుంటూ రాబోయే రోజుల్లో సైకో పాలనకు చెక్ పెట్టాల్సిన అవసరాన్ని వివరించారు. జగన్ పాలనలో జరుగుతున్న అరాచకాలు, మోసాలను ప్రజలకు తెలియజెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, మైనార్టీ రాష్ట్ర నాయకులు మహ్మద్ ఖుద్దూస్, గిరిగణేష్, తెలుగు యువత నాయకులు రావిసూర్యకిరణ్‌తేజ, సాంస్కృతిక విభాగం నాయకులు కుదరవల్లి శ్రీనివాస్, జిల్లా పార్టీ నాయకులు శాఖమూరి చిన్నా, మల్లవరపు విజయ్, జాఫర్,పలువురు మైనార్టీ నాయకులు, మహిళా నాయకులు, పార్టీలోని వివిధ స్థాయి శ్రేణులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై అఘాయిత్యం చేసిన నిందితుని అరెస్టు

**తెనాలి,మే 23, ప్రభాత వార్త :** స్థానిక వైకుంఠపురం పోతురాజు కాలనీలో నివాసముంటున్న కొప్పుల రాజు అలియాస్ సోకోడు ఇటీవల ఒక మైనర్ బాలికను అత్యాచారం చేసిన నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు డిఎస్పీ బి.జనార్ధనరావు తెలిపారు. మంగళవారం ఒన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నిందితుడి వివరాలను వెల్లడించారు. పోతురాజు కాలనీలో నివాసం ఉంటున్న కొప్పుల రాజుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉండగా మనస్పర్ధల కారణంగా తన భార్య, ఇద్దరు అతని నుండి దూరంగా ఉంటున్నారు. ప్రస్తుతం ఒంటరిగా ఉంటూ రాడ్‌బెన్నింగ్ పనులు చేసుకునే రాజు ఆదివారం రాత్రి తన



నివాసానికి సమీపంలో ఉన్న దుకాణానికి వెళుతున్న మైనర్ బాలికను పలిచి 100నోటు ఇచ్చి సిగిరేట్ పెట్టి తీసుకురమని చెప్పాడు. ఆ మైనర్ బాలిక చిల్లర కొట్టు వద్దకు వెళ్ళి తనకు కావాల్సిన తినుబండారాలను తీసుకుని రాజు ఇచ్చిన 100లకు సిగిరెట్ పెట్టె తీసుకుని ఇచ్చి వెళ్ళేందుకు అతని ఇంటి వద్దకు వెళ్ళింది. ఆమె మైనర్ బాలికను రాజు గదిలోకి లాగి తలుపు వేసి కత్తితో బెదిరించి అఘాయిత్యానికి పాల్పడినట్లు తమ విచారణలో తేలిందన్నారు. అర్ధరాత్రి తరువాత ఆ బాలికను వదిలాడు. ఆ పాప తన ఇంటికి వెళ్ళగా, అప్పటికే పాప కోసం వెతుకుతున్న తల్లికి బంధువులకు విషయం చెప్పింది. వారందరూ ముద్దాయి ఇంటికి వెళ్ళి చూసే సరికి అతని ఇంటి నుంచి పారిపోయినట్లు తెలిపారు. దీంతో బంధువులు 21వ తేది ఒన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో పాప తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఒన్‌టౌన్ సిఐ చంద్రశేఖర్ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారని, క్లూస్ టీమ్‌ను రంగంలోకి దింపి సాంకేతిక విభాగమైన క్లూస్ టీమ్‌తో ఆధారాలను సేకరించి దర్యాప్తును మరింత వేగవంతం చేశామని ఈ క్రమంలో సోమవారం సాయంత్రం 5గంటలకు మార్కెట్ ఏరియాలో అరెస్టు చేసినట్లు డిఎస్పీ తెలిపారు. నిందితుడిని మీడియా ముందు ప్రవేశపెట్టారు. అనంతరం నిందితుడిని కోర్టుకు హాజరు పర్చనున్నట్లు డిఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో సిఐ చంద్రశేఖర్, ఎస్ఐ ఉమామహేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# శివలింగేశ్వర భక్త బృంద సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదాన సేవలు

**తెనాలి,మే 23, ప్రభాత వార్త :** స్థానిక రైల్వేస్టేషన్ సెంటర్‌లో మంగళవారం జనసేన పార్టీ నాయకులు బోయిన వాసు వితరణతో అన్నదాన సేవలు నిర్వహించినట్లు సంస్థ అధ్యక్షులు కుర్రా శ్రీను పేర్కొన్నారు. గుంటూరు పట్టణానికి చెందిన జనసేన పార్టీ నాయకులు బోయిన వాసు తండ్రి సాంబశివరావు



ప్రధమ వర్ధంతిని పురస్కరించుకుని పేదలకు అన్నదాన సేవలు నిర్వహించేందుకు గాను తమ సంస్థను సంప్రదించిన క్రమంలో వాసు వితరణతో అన్నదాన సేవలను ఏర్పాటు చేసినట్లు శ్రీను తెలిపారు. దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని ఇందుకు సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బంగారు శ్రీనివాసరావు, గిరీష్, శివ, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# ట్యాంకర్ ద్వారా మంచినీటి సరఫరా


**భట్టిప్రోలు,మే 25, ప్రభాత వార్త :** పంచాయితీ పరిదిలో త్రాగునీటికి ఇబ్బంది లేకుండా పలు చర్యలు చేపట్టినట్లు గ్రామ సర్పంచ్ ధారా రవి కిరణ్మయి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయితీ పరిధిలోని అద్దేపల్లి దళితవాడలో డైరెక్ట్ పంపింగ్ ద్వారా నీటిని సరఫరా చేసే ఫిల్డర్ పాయింట్లునందు భూగర్భ జలాలు ఇంకిపోవడంతో నీరు రావడం లేదన్నారు. వేసవి కాలం దృష్ట్యా గత కొన్ని రోజుల నుండి



ప్రతిరోజు ఉదయం సాయంత్రం రెండు పూటల ట్యాంకర్ ద్వారా మంచినీళ్ళు సరఫరా జరుగుతుందని ఆమె తెలిపారు. ప్రజల అవసరాలను తీర్చడమే ప్రభుత్వ ధ్యేయమని అందులో భాగంగా పంచాయితీ పాలక వర్గం తగు చర్యలు చేపడుతుందని ఆమె పేర్కొన్నారు. సమావేశంలో పలువురు పంచాయితీ సభ్యులు పాల్గొన్నారు.

# భట్టిప్రోలు నుండి బాపట్ల మినీ మహానాడుకు బయలుదేరిన తెదేపా నాయకులు

**భట్టిప్రోలు,మే 23, ప్రభాత వార్త :**
తెలుగుదేశం పార్టీ ఈనెల 28,29తేదీల్లో నిర్వహించనున్న మహానాడు నేపథ్యంలో మంగళవారం జిల్లా కేంద్రమైన బాపట్లలో జరిగే మినీ మహానాడుకు రాష్ట్ర పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు కుక్కల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పలువురు నాయకులు, కార్యకర్తలు వాహనాల్లో బయలుదేరి వెళ్ళారు. వాహనాలకు సాయిబాబా పార్టీ జెండా ఊపి ప్రారంభించారు. అదే విధంగా మండల పరిధిలోని గ్రామాల నుండి మండల పార్టీ అధ్యక్షులు వాకా శేషుబాబు, బట్టు మల్లిఖార్జునరావు, మోటూరు పుణ్య శ్రీనివాసరావు, గుర్రం నాగబాబు, జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, మాచర్ల నాగరాజు, కూరపాటి రాఘురామయ్య, వేములపల్లి జగన్నాధం, రాయన ప్రసాద్‌రావు, వేజండ్ల సతీష్, బొర్రా గాంధీ, పరుచూరి భాస్కరరావు, గోవర్ధనగిరి అనిల్‌ల ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో బాపట్ల వెళ్ళారు.






# సాంకేతిక పరిజ్ఞానంతో నేరాల చెక్

**- ఎస్పీ జిందాల్**

**బాపట్లరూరల్,మే23,ప్రభాతవార్త :**
సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్ధవంతంగా వినియోగించుకుని భౌతిక ఆధారాలను సేకరించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.స్థానిక పోలీస్‌ప్రధాన కార్యాలయంలో మంగళవారం భౌతిక ఆధారాల సేకరణలో అత్యాధునిక పరికరాల వినియోగం పై శిక్షణ పొందిన పోలీసులకు సర్టిఫికెట్‌లను పంపిణి



చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో నేరస్తులు వారు చేసిన నేరాలను కప్పిపుచ్చుకోవడానికి ,భౌతిక సాక్ష్యాధారాలను రూపు మాపడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. సహజమైన పద్ధతుల్లో నేరస్తుల భౌతిక సాక్ష్య ధారాలు సేకరించడానికి చాల శ్రమ పడాల్సి వస్తుందన్నారు. ఆధునిక సాంకేతిక పరికరాలను ఉపయోగించి సులువుగా భౌతిక సాక్షా ్యదారాలను సేకరించడానికి అవకాశం ఉంటుందన్నారు. జిల్లా పోలీసులను నిష్ణాతులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో బాపట్ల జిల్లా ఫింగర్ ప్రింట్ యూనిట్,క్లూస్‌టీమ్‌కు చెందిన ఎస్ఐ టి.శ్రీనివాసరావు,5గురు పోలీసు కానిస్టేబుల్‌లను ఎపి ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ అధ్వర్యంలో క్రైమ్ ప్రాసెసింగ్ శిక్షణకుఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు.శిక్షణ సమయంలో సాధారణ పరిస్థితుల్లో సేకరించడానికి వీలుకాని వేలిముద్రలను ఫోర్కె మొబైల్ మల్టిస్పెక్టర్ ఫింగర్ ప్రింట్ డిటెక్షన్ టాబ్‌లెట్ ద్వారా సులువుగా ఫోటో తీసుకునే అవకాశం ఉందన్నారు.నేరస్తుల నేరాలు చేసే తీరు రోజురోజుకు మారిపోతుందన్నారు. వారు చేసిన నేరాన్ని కోర్టులో నిరూపించాలంటే నేరస్థులలో సేకరించిన భౌతిక సాక్షాదారాలు ఎంతో కీలకంగా ఉపయోగపడతాయన్నారు. కొన్ని నేరాలలో క్లిష్టమైన పరిస్థితుల్లో పాత పద్ధతిలో భౌతిక సాక్ష్యాదారాలను సేకరించడం సాధ్యపడదన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్ధవంతంగా వినియోగంచుకుని శిక్షణ పొందిన అధికారులు భౌతికా అధారాలను సేకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ రీజనల్ ఫోరెన్సిక్ సైన్స్ లేబలేటరీ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్ వీరకుమారి,సైంటిఫిక్ అసిస్టెంట్ వై.సూర్యనారాయణ,ఫింగర్‌ప్రింట్ యూనిట్ క్లూస్ టీమ్ అధికారి ఎస్‌బి శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

# వీఎన్‌వీకి జన్మదినోత్సవ శుభాకాంక్షల వెల్లువ

**బాపట్ల.మే23,ప్రభాతవార్త :**
తెలుగుదేశంపార్టీ బాపట్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి, వేగేశన ఫౌండేషన్ ఛైర్మన్ వేగేశన నరేంద్రవర్మ(వీఎన్‌వీ)కు జన్మదినోత్సవ శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. మంగళవారం బాపట్లలో జరిగిన మినిమహానాడులో భాగంగా జిల్లాలోని బాపట్ల, చీరాల,పర్చూరు,అద్దంకి, రేపల్లె,



వేమూరు నియోజకవర్గాలకు చెందిన ఇన్‌ఛార్జీలు, టీడీపీ నాయకులు పెద్దెత్తున్న హాజరైయ్యారు. మంగళవారం నాడే వీఎన్‌వీ జన్మదినోత్సవం కావటం, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు జరుగుతుండటంతో హాజరైన టీడీపీ ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, గొట్టిరవికుమార్, చీరాల నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎం.ఎం.కొండయ్య, సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బీ.ఎస్ విజయ్‌కుమార్, మాజీ ఎంపీ శ్రీరామ్‌మాల్యాద్రిలు వేగేశనకు జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి వేగేశనకు తినిపించారు. తన పట్ల ప్రేమాభిమానాలు చూపుతున్న నాయకులు, కార్యకర్తలకు ఈ సందర్భంగా వీఎన్‌వీ కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్టీఆర్ ఆశయాలే లక్ష్యం

**బాపట్ల,మే23(ప్రభాతవార్త) :**
ప్రపంచ వ్యాప్తంగా తెలుగుజాతికి గుర్తింపు తెచ్చిన మహోన్నత వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు అని తెలుగుదేశంపార్టీ నాయకులు చెప్పారు. మంగళవారం ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా బాపట్ల తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో మినిమహానాడు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మహానాడుకు జిల్లాలో బాపట్ల, చీరాల,పర్చూరు,వేమూరు,రేపల్లె,అద్దంకి నియోజకవర్గాలకు చెందిన తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దెత్తున్న హాజరైయ్యారు. ముందుగా పార్టీ నాయకులు స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ఏలూరు శాసనసభ్యులు, జిల్లా పార్టీమెంటరీ అధ్యక్షులు ఏలూరి సాంబశివరావు అధ్యక్షత వహించి మాట్లాడారు. నాడు, నేడు,రేపటి తరానికి ఎన్టీఆర్ ఆదర్శప్రాయులని, ఆయన



ప్రవేశపెట్టి అమలు చేసిన సంక్షేమపథకాలు ఇప్పటికీ దేశంలోని కొన్ని రాష్ట్రాలు అమలు చేస్తున్నాయన్నారు. సభలో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌ఛార్జి, వేగేశన ఫౌండేషన్ ఛైర్మన్ వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను బాపట్ల జిల్లాలో తన ఆధ్వర్యంలో జరుపుకోవటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. దేశ రాజకీయాల్లో తెలుగువారి సత్తా పార్టీ స్థాపించిన 9నెలల కాలంలోనే అధికారాన్ని చేజిక్కించుకున్న వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. రాజకీయాల్లోకి రాకముందే ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. అద్దంకి శాసనసభ్యులు గొట్టి రవికుమార్ మాట్లాడుతూ పేదల సంక్షేమానికి, మహిళాభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు ఎన్టీఆర్ ఒక్కరేనన్నారు. తెలుగుజాతి ఉన్నంతవరకు ఎన్టీఆర్ తెలుగువారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. హెల్త్ యూనివర్శిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించటం బాధాకరమని, వైద్యవిద్యకు ప్రత్యేక విశ్వవిద్యాలయం ఉండాలనే లక్ష్యంతో నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 1986 హెల్త్ యూనివర్శిటీని ఏర్పాటు చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆయన చొరవతో ఏర్పడిన యూనివర్శిటీ కావటం వలన గౌరవార్ధం ఎన్టీఆర్ పేరు పెట్టటం జరిగిందన్నారు. 73 సంవత్సరాలు పైబడి ప్రజా సమస్యలపై పోరాడుతున్న వ్యక్తి చంద్రబాబునాయుడన్నారు. ఎన్టీఆర్ ఆశయాలే లక్ష్యంగా పనిచేస్తున్న చంద్రబాబు నాయుడిని ఆదర్శంగా తీసుకుని మనమంతా కష్టపడి టీడీపీని అధికారంలోకి తీసుకురావాల్సిన అవసరం ఏంతైనా ఉందన్నారు. ఈ మినీమహానాడులో మాజీ ఎంపీ శ్రీరామ్‌మాల్యాద్రి, చీరాల నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎం.ఎం.కొండయ్య, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు, సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బి.ఎస్ విజయ్‌కుమార్, నాయకులు పమిడి భాస్కరరావు, తాతా జయప్రకాష్‌నారాయణ,సలగల రాజశేఖర్‌బాబు, మాజీ ఎంపీపీ మానం విజేత, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ వ్యవస్థను బలోపేతం చేయండి

**పొన్నూరు,మే 23,ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్ ఇంటికి పరామర్శించేందుకు మంగళవారం వచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ మందపాటి శేషగిరిరావు మర్యాదపూర్వకంగా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా గ్రంథాలయ వ్యవస్థను బలోపేతం చేయాలని, గ్రామీణ ప్రాంతానికి డిజిటల్ గ్రంథాలయ వ్యవస్థను తీసుకురావాలని సూచించారు.



గ్రంథాలయాల ద్వారా వేసవిలో చేపడుతున్న కార్యక్రమాల గురించి మందపాటి సీఎం జగన్‌కు వివరించారు. గ్రంథాలయాలు విజ్ఞాన బాంఢాగారాలని, వాటి మనుగడకు ఎక్కడా భంగం కలగకుండా నిర్వహించాలని జగన్ మందపాటికి సూచించారు.

# ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలో 97శాతం అర్హత

**పొన్నూరు,మే 23,ప్రభాతవార్త:**
పొన్నూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పాలిటెక్నిక్ ప్రవేశాలకు ఉచిత కోచింగ్ ఇచ్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.వేణుగోపాల్ చెప్పారు. ఉచిత శిక్షణ పొందిన వారిలో 97శాతం విద్యార్థులు అర్హత సాధించారన్నారు. పదివేల లోపు ర్యాంకులు ముగ్గురు విద్యార్థులు సాధించినట్లు చెప్పారు. ఉచిత శిక్షణ అందించిన అధ్యాపకులను ప్రిన్సిపాల్ వేణుగోపాల్ అభినందించారు.

# నేడు టిడ్కో గృహాల ప్రారంభోత్సవం

**పొన్నూరు,మే 23,ప్రభాతవార్త:** ఎన్నో ఏళ్ళుగా ఎదురు చూస్తున్న టిడ్కో ఇళ్ళ లబ్దిదారుల కల నెరవేరబోతోందని మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ చెప్పారు. స్థానిక మునిసిపల్ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ నెల 24వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు పురపాలకశాఖామాత్యులు ఆదిమూలపు సురేష్, స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య చేతుల మీదుగా టిడ్కో ఇళ్ళ సముదాయాన్ని ప్రారంభించనున్నట్లు చెప్పారు. మొత్తం 2,368 గృహాలకు గాను ఇప్పటి వరకు రిజిస్ట్రేషన్ల ప్రక్రియ 1,670కి పూర్తి అయిందన్నారు. రిజిస్ట్రేషన్ పూర్తయిన వారికి గృహాలను అప్పగించడం



జరుగుతుందన్నారు. మిగిలిన వారి రిజిస్ట్రేషన్లు కూడా పూర్తయినటువంటి వారికి ఇవ్వడం జరుగుతుందన్నారు. సుమారు 200మంది బ్యాంకు రుణాల కోసం వేచి ఉన్నట్లు చెప్పారు. ఇంక మరికొంత మంది ఉత్సాహం చూపకపోవడం వంటి కారణాలతో ఉన్నట్లు చెప్పారు. ఏది ఏమైనప్పటికీ అర్హులందరికీ టిడ్కో ఇళ్ళను అందించడం జరుగుతదన్నారు. ఒక వేళ మిగిలి పోయినట్లయితే నోటిఫికేషన్ ద్వారా తెలియజేసి అర్హులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఏది ఏమైనా ఇది ఒక మహత్తర కార్యక్రమమన్నారు. బుధవారం సాయంత్రం జరిగే కార్యక్రమానికి లబ్దిదారులు హాజరయి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# పేద విద్యార్థులకు కాపు సేవా సమితి అండ

**- సేవా సమితి అధ్యక్షుడు చందు వెంకటేశ్వరరావు**

**పొన్నూరు,మే 23,ప్రభాతవార్త:** చదువులో ప్రతిభ కనబరిచే కాపు పేద విద్యార్థులకు కాపు సేవా సమితి అండగా ఉంటుందని సేవా సమితి అధ్యక్షుడు చందు వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక కళ్యాణ మండపంలో ప్రతిభ కనబరుస్తూ పేదరికంలో వున్న విద్యార్థిని యామినికి ల్యాప్‌టాప్‌ను బహూకరించారు. మండల పరిధిలోని ఉప్పరపాలెం గ్రామానికి చెందిన నాగిశెట్టి యామిని బీటెక్ తృతీయ సంవత్సరం చదువుతోంది. విద్యావ్యాసంగానికి



అవసరమైన ల్యాప్ టాప్‌ను అందించేందుకు సేవా సమితి ముందుకు వచ్చింది. సుమారు రూ.50వేలు విలువ చేసే ల్యాప్‌టాప్‌ను అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పేదరికం అడ్డుతో చదువు ఆగిపోకూడదనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం విద్యలో ప్రతిభ కనబరచిన వారికి స్కాలర్‌షిఫ్‌లు, పాఠ్యపుస్తకాలు, ఇతర అవసరమైన సామాగ్రిని అందిస్తూ ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. ఈ సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు కాపు సంఘీయులు తమ వంతు పాత్ర పోషిస్తున్నారన్నారు. అందువల్లే కాపు సేవా సమితి కాపు విద్యార్థులకు చేయూతనందిస్తూ ముందుకు సాగుతుందన్నారు. ప్రతి విద్యార్థి ఇష్టంతో చదివి లక్ష్యాన్ని చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాగమల్లేశ్వరరావు, ఆళ్ళ శ్రీనివాసరావు, సూరిశెట్టి శ్రీనివాసరావు, చింతల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# స్వయం సహాయ సంఘాల సభ్యులకు తక్కువ ప్రీమియంతో భీమా

**అమృతలూరు, మే 23, ప్రభాతవార్త:** స్వయం సహాయక సంఘాలలోని 18-70 వయస్సు కల సభ్యుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి జీవన జ్యోతి, ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన కార్యక్రమాలను ఏర్పాటు చేసిందని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్లు గోవాడ రవికుమార్, అమృతలూరు రవీంద్రలు తెలిపారు. మంగళవారం స్థానిక మండల పరిషత్



కార్యాలయంలో వివోఎలకు భీమాపై అవగాహన కల్పించారు. పిఎంజెజెబివైకి రూ.436లు, పిఎంఎస్‌బివైకి రూ.20లు ఎస్‌బి ఎకౌంట్లో చేయవలసి ఉంటుందని అమౌంట్‌ను అకౌంట్‌నుంచి ఇన్స్యూరెన్స్‌కు ట్రాన్స్‌ఫర్ చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వివోఎలు పాల్గొన్నారు.

# స్త్రీ శక్తి సంక్షేమం పేరుతో మహిళలకు ఉచితంగా శిక్షణ,కుట్టుమిషన్లు

**మంగళగిరి, మే 23, ప్రభాతవార్త :** మంగళగిరిలో మహిళల జీవనోపాధి,ఆదాయ మార్గాలను పెంచటమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్త్రీశక్తి కార్య క్రమాన్ని ప్రారంభించారని రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి అన్నారు. స్త్రీశక్తి కార్యక్రమంలో భాగంగా మంగళగిరి టౌన్,మంగళగిరి రూరల్ మండలంలో కుట్టుమిషన్‌లో శిక్షణ పూర్తిచేసుకున్న మహిళలకు మంగళగిరి ఎమ్మెస్సెస్ భవన్‌లో నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం సర్టిఫికేట్లు,కుట్టు మిషన్లను



ఉచితంగా పంపిణీచేశారు.12వ బ్యాచ్‌లో 40మంది మహిళలు 60రోజుల పాటు శిక్షణ పొందారు.ఈ సందర్భంగా తమ్మిశెట్టి జానకీదేవి,ఆరుద్ర భూలక్ష్మి మాట్లాడుతూ నారా లోకేష్ సహకారంతో ఇప్పటివరకు నియోజకవర్గంలో 12బ్యాచ్‌ల ద్వారా మహిళలకు కుట్టుమిషన్‌లో శిక్షణ ఇచ్చి వారి జీవనోపాధి నిమిత్తం 480కుట్టు మిషన్లను ఉచితంగా అందజేసినట్లు తెలిపారు.మహిళలు స్వయం ఉపాధి పొంది వారి కాళ్ళపై వారు నిలబడాలన్నారు.స్త్రీశక్తి సంక్షేమం పేరుతో నారా లోకేష్ అందిస్తున్న మిషన్లు ఆదాయమార్గంగాను,కుటుంబ అవసరాలను తీర్చేదిగాను ఉంటుందన్నారు.నియోజకవర్గంలో ప్రతి మహిళా అభివృద్ధికి కృషిచేస్తున్న నారా లోకేష్‌ను వచ్చే ఎన్నికల్లో మహిళలందరూ కలసికట్టుగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో తమ్మిశెట్టి జానకీదేవి,ఆకుల జయసత్య,మంచికళపూడి వైష్ణవి,వాసా పద్మ,అప్పల శాంతి,కానూరి రమాదేవి,తెలుగు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కుంచవరం డొంకరోడ్డుకు రూ.2 లక్షలు నిధులు మంజూరు

**మండల ఉపాధ్యక్షుడు బొల్లిముంత పోతురాజు**

**కొల్లిపర,మే 23 ప్రభాతవార్త:**
కుంచవరంలో డొంకరోడ్డు నిర్మాణ పనులకు రూ.2 లక్షలు నిధులు మంజూరు అయ్యాయని,ఆ నిధులతో త్వరలో పనులను ప్రారంభించనున్నట్లు మండల ఉపాధ్యక్షుడు బొల్లిముంత పోతురాజు అన్నారు.మంగళవారం మండల పరిధిలోని కుంచవరంలో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ఆదేశాల మేరకు డొంకరోడ్డు నిర్మాణానికి అధికారులు కొలతలు వేసారు.ఈ సందర్భంగా పోతురాజు మాట్లాడుతూ డొంకరోడ్డు సరిగా లేదని కుంచవరం రైతులు ఎమ్మెల్యే శివకుమార్ దృష్టికి తీసుకు వెళ్ళటం జరిగిందన్నారు.గ్రామాలను అభివృద్ధి చేయటమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.కార్యక్రమంలో



ఎంపిడిఓ శ్రీనివాసులు,పంచాయతీరాజ్ ఏఈ వెంకటేశ్వరరావు,వర్కు ఇన్‌స్పెక్టర్ సాంబశివరావు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా నిరసన

**నరసరావుపేట, మే 23 ప్రభాతవార్త :** పెరిగిన విద్యుత్ ఛార్జీలకు నిరసనగా టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు నాయకత్వంలో మంగళవారం రాత్రి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.



ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎనిమిది సార్లు కరెంట్ ఛార్జీలు పెంచారని తెలిపారు. ప్రస్తుత వైకాపా పాలనలో ధరలు ఆకాశంలో, ఆదాయం పాతాళంలోకి పడిపోయాయన్నారు. పరిపాలన చేతకాకపోతే దిగిపోవాలని నినాదాలు చేశారు. సంక్షేమ పథకాలు ప్రజలకు అందకుండా విద్యుత్ బిల్లులు లింక్ పెట్టారని ఆరోపించారు. వైకాపా ప్రభుత్వం రూ.51 వేల కోట్లు దోచుకుందని విమర్శించారు. సామాన్య ప్రజలపై భారం మోపడం సరికాదన్నారు. కొత్త స్లాబ్ విధానంతో ప్రతి యూనిట్‌కు రూ.7ల నుంచి రూ.8 ల వరకు భారం పడుతుందన్నారు. విద్యుత్ బిల్లులు, నిత్యావసర వస్తువుల ధరలు, నీటి పన్ను, చెత్త పన్ను ప్రజలకు భారంగా మారాయన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పులిమి రామిరెడ్డి, కొవ్వూరి బాబు, రామారావు, వనమా పవన్, తిరుపతయ్య, అగస్టీన్ పాల్గొన్నారు.

# నాలుగేళ్ళ వైకాపా పాలనలో అభివృద్ధి లేదు

**: డాక్టర్ అరవింద్‌బాబు**

**రొంపిచర్ల, మే 23 ప్రభాతవార్త :** నాలుగేళ్ళ వైకాపా పాలనలో ఎటువంటి అభివృద్ధి లేదని, అంతా అవినీతేనని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. మండలంలోని చాకలికుంట, కొత్తపల్లి గ్రామాలలో టిడిపి నాయకులు ఇదేమి కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ అరవింద్‌బాబు ఆయా గ్రామాలలో స్థానికులను ఉద్దేశించి మాట్లాడారు. ఒక్క ఛాన్స్ అంటూ ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని అదో పాతాళానికి తీసుకెళ్ళారన్నారు. రాష్ట్ర పరిస్థితి పూర్తిగా అప్పులపాలు అయ్యిందన్నారు. 2019 ఎన్నికల్లో జాబ్ క్యాలెండర్ ప్రకటించినా అమలు చేయలేదని, యువతను మోసం చేశారన్నారు. సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు కాలేదన్నారు. కనీసం ప్రతి నెల జీతాలను ఉద్యోగులకు ఇచ్చే పరిస్థితి లేదని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు విమర్శించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పులిమి రామిరెడ్డి, కుమ్మెత కోటిరెడ్డి పాల్గొన్నారు.



# అరుణాచలం గిరి ప్రదక్షిణకు ప్రత్యేక బస్సు సర్వీసులు

**నకరికల్లు, మే 23 ప్రభాతవార్త :** పౌర్ణమి సందర్భంగా అరుణాచలం గిరి ప్రదక్షిణకు నరసరావుపేట డిపో నుండి ప్రత్యేక బస్సు సర్వీసులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌర్ణమిని పురస్కరించుకొని అరుణాచలం గిరి ప్రదక్షిణకు డిపో నుండి సూపర్‌లగ్జరీ బస్సు యాత్ర ఏర్పాటు చేశామన్నారు. ఈ బస్సు జూన్ 2వతేదీ రాత్రి 10 గంటలకు బయల్దేరి 3వతేదీన శ్రీకాళహస్తి, కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ దర్శించుకోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా 4వతేదీ ఉదయం 4 గంటలకు అరుణాచలం వెళ్తుందన్నారు. భక్తులందరూ గిరి ప్రదక్షిణ చేసుకొని అరుణాచలేశ్వరుని దర్శనం అయిన తర్వాత అదే రోజు సాయంత్రం 5వతేదీన ఉదయం 5 గంటలకు నరసరావుపేటకు చేరుకుంటుందన్నారు. ఒక్కొక్కరికి టిక్కెట్ ధర రూ.2550లు ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని భక్తులు వినియోగించుకోవాలని డిపో మేనేజర్ వీరాస్వామి తెలియజేశారు.

# జూనియర్ సివిల్ జడ్జి సాయి హరీష్‌కు సత్కారం

**నరసరావుపేట, మే 23 ప్రభాతవార్త :** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ జూనియర్ సివిల్ జడ్జి కొమ్మవరపు వెంకట సాయి హరీష్‌కు సత్కారం నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి.శ్రీనివాసరావు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయస్సులోనే న్యాయమూర్తిగా నియమితులైన హరీష్‌బాబు యువతకు ఆదర్శమని తెలిపారు. అదే విధంగా ఆయన సుప్రీం కోర్టు వరకు ఎదగాలని ఆకాంక్షించారు. కార ్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది శ్యామ్‌ప్రసాద్, విజయ్‌చంద్రదాసు, సూరిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.



# కృష్ణ మృతి బాధాకరం : టీడీపీ నేతలు

**మాచర్ల, మే 23 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని 23వ వార్డుకు చెందిన టీడీపీ నేత ఉప్పుతోళ్ల కృష్ణ అనారోగ్య కారణాలతో మంగళవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి పట్టణంలోని టీడీపీ నేతలను వెళ్లి సంతాపం తెలపమన్నారు. ఈ మేరకు టీడీపీ నేతలు వెళ్లి కృష్ణ భౌతికకాయం వద్ద నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ కృష్ణ మృతి బాధాకరమన్నారు. వారి కుటుంబసభ్యులను పరామర్శి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నా రాంబాబు, దుర్గారావు, వెంకటేశ్వర్లు, వజ్రంనాయక్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఏడుకొండలు కుటుంబానికి బీమా నగదు అందజేత

**మాచర్ల, మే 23 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని 25వ వార్డుకు చెందిన పెట్ల ఏడుకొండలు ఇటీవల అనారోగ్య కారణాలతో మృతిచెందారు. ఈ మేరకు మంగళవారం మున్సిపల్ ఛైర్మన్ బోయ రఘురామిరెడ్డి మంగళవారం ఏడుకొండలు గృహానికి చేరుకొని అతని కుటుంబసభ్యులకు వైఎస్ఆర్ బీమా కింద రూ. 10వేల నగదును అందజేశారు.



# వైసీపీలోకి పలువురు చేరిక

**మాచర్ల, మే 23 ప్రభాతవార్త:** టీడీపీ నేత ఇసుక ఆంజనేయులు మంగళవారం ఆ పార్టీని వీడి వైసీపీలోకి చేరారు. ఈయనతోపాటు మాజీ కౌన్సిలర్ హనుమాయమ్మ వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వీరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బోయ రఘురామిరెడ్డి, మాజీ ఛైర్మన్ తురకా కిషోర్, వేముల కల్యాణి తదితరులు పాల్గొన్నారు.



# 8 మందిపై కేసు నమోదు

**మాచర్ల క్రైం, మే 23 ప్రభాతవార్త:** పట్టణంలోని 11వ వార్డులో సోమవారం రాత్రి జరిగిన ఘర్షణకు సంబంధించి 8 మందిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ బాలకృష్ణ తెలిపారు. వార్డులో ఓ యువకుడు బైకుపై తిరుగుతూ హారన్ సౌండ్ చేస్తుండడంతో ఏర్పడిన వివాదం ఘర్షణకు దారి తీసింది. ఈ ఘర్షణలో పార్వతి, జ్యోతి అనే ఇరువురు మహిళలకు గాయాలయ్యాయి. ఈ కేసుకు సంబంధించి పట్టణ పోలీస్‌స్టేషన్లో ఇరువర్గాలకు చెందిన 8 మందిపై కేసులు నమోదయ్యాయి.

# వైసీపీ నాయకులు టీడీపై వైపు చూస్తున్నారు

**కారంపూడి, మే 23 ప్రభాతవార్త:** వైసీపీ నాయకులకు భవిష్యత్తు లేదని తెలిసి టీడీపీ వైపు చూస్తున్నారని జిల్లా తెలుగుయువత అధికార ప్రతినిధి గోళ్ల సురేష్ యాదవ్ అన్నారు. వైసీపీ నాయకులపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని, రానున్న ఎన్నికల్లో ఘోర పరాభవం తప్పదని తెలిసి వారు గోడ మీద పిల్లుల్లా వ్యవహరిస్తున్నారన్నారు. మాచర్ల నియోజకవర్గంలో వైసీపీ నాయకులు ఓటమి భయంతో బ్రహ్మారెడ్డి పంచన చేరేందుకు తహతహలాడుతున్నారన్నారు. దీనిలో భాగంగా రానున్న రోజుల్లో కారంపూడి మండలంలో వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా వలసలు వస్తాయన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



**పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,**

# గుంటూరు జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్యసమావేశంలో పాల్గొన్న మంత్రి విడదల రజిని

**చిలకలూరిపేట,మే23,ప్రభాతవార్త:** గుంటూరు జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయంలో మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని పాల్గొని పలు సమస్యలపై సమీక్షించారు. ఈ సమావేశానికి ప్రజాపరిషత్ ఛైర్మన్ కత్తెర హెన్రీ క్రిష్టినా అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా పరిషత్ సభ్యులు, జడ్‌పిటిసిలు తదితరులు పాల్గొన్నారు.



# మటన్‌భాషు భౌతికకాయానికి ఘననివాళి

**చిలకలూరిపేట,మే23,ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన ముస్లిం ప్రముఖుడు, అంజుమన్ ఏ ఇస్లామియా కమిటి ఉపాధ్యక్షులు మటన్‌భాషు (68) అనారోగ్యంతో మృతి చెందారు. కాగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ మంగళవారం మటన్‌భాషు నివాసానికి వెళ్లి ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం మటన్‌భాషు కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. అదేవిధంగా మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని,వైసిపి నాయకుడు విడదల గోపి, మల్లెల రాజేష్ నాయుడు, బైరా కృష్ణ, వైసిపి పట్టణ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, శివరామకృష్ణ, రాచమంటి చింతారావు, సయ ్యద్ సిరాజ్, బిట్రా రాజేంద్ర బేరింగ్ మౌలాలి తదితరులు మటన్‌భాషు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

# టిడిపి ఆధ్వర్యంలో పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా ధర్నా కార్యక్రమం

**చిలకలూరిపేట,మే23,ప్రభాతవార్త:** పట్టణంలో టిడిపి ఆధ్వర్యంలో పెంచిన విద్యుత్‌చార్జీలకు, విద్యుత్ కోతలకు నిరసనగా మంగళవారం విద్యుత్ కార్యాలయం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. అనంతరం విద్యుత్ డిఈఈ అశోక్ కుమార్‌కు ఈ మేరకు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నాడు టిడిపి హయంలో ఏనాడు ఒక్క నిమిషం కూడా కరెంటు కోతలు లేవని, 16 స్లాబులక్రింద కరెంటు చార్జీలు వేసి ప్రజల మీద భారం లేకుండా చూసారన్నారు. కానీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి 16 శ్లాబులకు 6 శ్లాబులుగా కుదించి విద్యుత్ చార్జీలు పెంచి పేద ప్రజల నెత్తిన భారం వేశాడని దుయ్యబట్టారు. ఆనాడు 100 యూనిట్లు దాటితేనే విద్యుత్ చార్జీలు పెరిగేవని, నేడు 30 యూనిట్లకే చార్జీలు బాదుతున్నారన్నారు. ఆనాడు పాదయాత్ర చేస్తూ బాదుడే బాదుడు అని ఆరోజులలో ఏం దీర్ఘం తీసావు జగన్మోహన్‌రెడ్డి, మరి ఈనాడు విద్యుత్ చార్జీలు పెంచుకుంటూ పోతున్నావు మరి ఈ బాదుడుకు కారణం ఏమిటో ప్రజలకు చెప్పాల్సిన భాధ్యత ఉండి కదా అని వారు ప్రశ్నించారు. విద్యుత్ చార్జీలు పెంచకపోయినా ఆనాడు చంద్రబాబుమీద దుష్ప్రచారం జగన్మోహన్‌రెడ్డి చేశాడని వారు విమర్శించారు. నాడు చంద్రబాబు పిపిఎల ద్వారా రూ4కు యూనిట్ కరెంటు కొంటే ఆ పిపిఎలను రద్దుచేసి ఇప్పుడు యూనిట్ రూ 20కి ఈ ముఖ్యమం త్రి కొంటున్నారని వారన్నారు. వీటన్నిటికి సమాధానం చెప్పవలసినదిగా తెలుగుదేశం పార్టీ తరుపున ముఖ్యమంత్రిని డిమాండ్ చేస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, ముఖ్యనాయకులు, పార్టీ నాయకులు, వివిధ హోదాలలో ఉన్న నాయకులు, టిడిపి కౌన్సిలర్లు, గ్రామ, వార్డు అధ్యక్ష, కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# నారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలువురికి వైద్యఖర్చుల నిమిత్తం ఆర్ధిక సహాయం

**చిలకలూరిపేట,మే23,ప్రభాతవార్త:** నారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని పలువురికి వైద్య ఖర్చుల నిమిత్తం మంగళవారం పట్టణంలోని ఫౌండేషన్ కార్యాలయంలో మాజీ జడ్‌పిటిసి గోనుగుంట్ల జయలక్ష్మి, ఫౌండేషన్ సిఈఓ గోనుగుంట్ల శివలు ఆర్ధిక సహాయం అందించారు. తిమ్మాపురం గ్రామానికి చెందిన పక్షవాతంలో బాధపడుతున్న బిల్లా ప్రసాద్‌కు రూ10వేలు, అదేవిధంగా అదే గ్రామానికి చెందిన పుల్లగూర రత్నకుమారి, గర్నెపూడి నాగేశ్వరరావులకు ఒక్కొక్కరికి రూ10వేలు, పట్టణానికి చెందిన మార్టూరి శ్రీనివాసరావుకు, డైకమెన్ కాలనీకి చెందిన పి ఏసుబాబుకు వైద్య ఖర్చుల నిమిత్తం ఒక్కొక్కరికి రూ10వేల వంతును మొత్తం రూ60వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. అదేవిధంగా పట్టణంలోని మదర్‌థెరిస్సా కాలనీకి చెందిన నన్నపనేని వెంకట్రావు ఇటీవల ప్రమాదంలో గాయపడగా వారి నివాసానికి వెళ్లి సిఈఓ గోనుగుంట్ల శివ రూ20వేలు ఆర్ధిక సహాయం అందించారు. ఈ కార్యక్రమాలలో టిడిపి నాయకుడు జంగా వినాయకరావు, పావులూరి శ్రీనివాసరావు, గోరంట్ల రవి, దగ్గుమల్లి కోటేశ్వరరావు,చుండి సురేష్, గాలం కోటేశ్వరరావు, పావులూరి చినశ్రీను, కాటా శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# శిథిలమవుతున్న గడియారస్థంభాన్ని బాగుచేయించండి

**చిలకలూరిపేట,మే23,ప్రభాతవార్త:** పట్టణంలో ఉన్న గడియారస్థంభం లో ఉన్న గోడ గడియారాలతో పాటు, గడియారస్థంభం చూట్టు ఉన్న గోడలు కూడా పడిపోవడంతో ఆక్రమణలకు గురిఅవుతున్నాయని వాటిని బాగుచేయాలని కోరుతూ మంగళవారం స్థానిక సిపిఐ నాయకులు, రాష్ట్ర వీధి విక్రయదారుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు నాయుడు శివకుమార్ మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావులకు వినతిపత్రం అందచేశారు. చిలకలూరిపేటకే ఐకాన్‌గా ఉన్న గడియారస్థంభాన్ని చూట్టు బాగుచేయించి, పూల మొక్కలు వేయించి, వాటర్‌ఫాల్స్‌తో, విద్యుత్ దీపాలతో కళకళలాడేటట్లు చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పేలూరి రామారావు, ఆరాధ్యల రామకృష్ణ, బొంతా భగత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైన యువకులకు ఆర్ధిక సహాయం

**చిలకలూరిపేట,మే23,ప్రభాతవార్త:** ఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ సాఫ్టబాల్ పోటీలకు ఎంపికఅయిన పట్టణానికి చెందిన ఊసా శబరినాథ్, సత్తెనపల్లి మండలం ధూళిపాళకు చెందిన బి రాంబాబులకు ఫౌండేషన్ చైర్మన్ విదేశి ఖర్చుల నిమిత్తం రూ1,80వేలు మంగళవారం అందచేశారు. కాగా జపాన్‌లోని కొచి ్చలో జూన్ 25నుంచి 28వరకు ఆసియా కప్ సీనియర్స్ మెన్ సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ జరగనున్నది. ఈ టీంలో మన దేశం తరువున 16మంది క్రీడాకారులు పాల్గొనుచుండగా అందులో ఇద్దరు ఈ ప్రాంతానికి చెందిన వారు కావటం విశేషం. కాగా వారిద్దరికి రాజేష్ నాయుడు ఆర్ ్ధక సహాయం అందించి ప్రోత్సహించడం పట్ల పలువురు రాజేష్‌నాయుడుకు అభినందనలు తెలియచేశారు. అదేవిధంగా గణపవరం గ్రామంలోని కె కృష్ణంరాజు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురిఅయి తీవ్రంగా గాయపడ్డాడు. కాగా వారి నివాసానికి ఎంఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు, 1వ వార్డు కౌన్సిలర్ తులం సుధాకర్‌తో వెళ్లి రూ10వేలు ఆర్ ్ధక సహాయం అందించారు.



# వేసవి జాగ్రత్తలపై ఆయుష్ వైద్య శిబిరం

**వినుకొండ,మే23,ప్రభాతవార్త:** ఆయుష్ వైద్యులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో వడదెబ్బ నివారణ, వేసవి జాగ్రత్తలపై ఉప ఖజానా కార్యాలయం వద్ద ఆయుష్ వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎస్‌టిఓ అజిముల్లా, వివిధ శాఖల డిడివోలు హాజరయ్యారు. డిడిఓలకు వేసవిలో పాటించాల్సిన జాగ్రత్తలను చెప్పారు. మంచినీరు, మజ్జిగ, కొబ్బరినీరు అధికంగా తీసుకోవాలన్నారు. కాటన్ దుస్తులు ధరించాలి చెప్పారు. అనంతరం ఆయుష్ మందులు పంపిణీ చేశారు. రాజేష్, రామునాయక్, శర్మ, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



# 26న మెగా జాబ్ మేళా

**వినుకొండ,మే23,ప్రభాతవార్త:** పట్టణంలోని లాయర్‌స్ట్రీట ్ నందు గల ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల ప్రాంగణం ఈ నెల 26న మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తెలిపారు. ఈ మేరకు నర్సరావుపేటలోని గృహం నందు జాబ్‌మేళా పోస్టర్లు ఆవిష్కరించారు. వినుకొండ నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మాలమహానాడు పట్టణ నూతన కమిటీ ఎన్నిక

**వినుకొండ,మే23,ప్రభాతవార్త:** పట్టణంలోని నియోజకవర్గ మాలమహానాడు కార్యాలయంలో పట్టణ నూతన కమిటీ ఎన్నిక మంగళవారం జరిగింది. పట్టణ ఉపాధ్యక్షులుగా జ్యోతి మల్లిఖార్జునరావు, సెక్రటరీగా జంగా నాసరయ్య, జనరల్ సెక్రటరీగా బేతం బాలకృష్ణ, ట్రెజరర్‌గా గుర్రాల సుబ్బారావులు ఎన్నుకోబడ్డారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి కీర్తిపాటి వెంకటేశ్వర్లు, పార్లమెంట్ అధ్యక్షులు కోండ్రు విజయ్, నియోజకవర్గ వరి ంగ్ అధ్యక్షులు గుడిపూడి యేసురత్నం, గౌరవ అధ్యక్షులు కృపయ్య, పట్టణ అధ్యక్షులు బేతం దేవానంద్ తదితరులు పాల్గొన్నారు.



# కరెంటు కోతలు-విద్యుత్ ఛార్జీల పెంపుపై తెదేపా నిరసనలు

**వినుకొండ,మే23,ప్రభాతవార్త:** రాష్ట్రంలో పెరిగిన కరెంటు కోతలు, విద్యుత్ ఛార్జీలు పెంపును నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు విదు ్యత్ సబ్‌స్టేషన్ల వద్ద తెదేపా నాయకులు నిరసన, ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణ తెదేపా అధ్యక్షులు పఠాన్ ఆయూబ ్‌ఖాన్ అధ్యక్షతన పట్టణంలోని కారంపూడి రోడ్డు నందు గల విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. పలువురు సీనియర్ నాయకులు సౌదాగర్ జానీ, పి.వి సురేష్‌బాబు, పత్తి పూర్ణ, పెమ్మసాని నాగేశ్వరరావు, పల్లమీసాల దాసయ్య తదితర నాయకులు మాట్లాడుతూ వైకాపా పాలనలో కరెంటు కోతలు, విద్యుత్ ఛార్జీల పెంపు అధికమయ్యాయన్నారు. రూ.57 వేల కోట్ల భారం ప్రజలపై మోపారని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో పట్టణ, బొల్లాపల్లి, నూజెండ్ల, ఈపూరు మండలాల నాయకులు మాదినేని ఆంజనేయులు, గన్నమనేని వెంకయ్య, వీరగంధం ఆనంద్, కర్నాటి వెంకటరెడ్డి, వజ్రాల కృష్ణారెడ్డి, మాదాల చిరంజీవి, మక్కెన రమేష్, పువ్వాడ కృష్ణ, యూత్ జానీ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



**బొల్లాపల్లి.......** బొల్లాపల్లి మండల తెదేపా అధ్యక్షులు జరపాల గోవిందునాయక్ అధ్యక్షతన మండలంలోని మూగచింతలపాలెం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. నాయకులు పెమ్మసాని నాగేశ్వరరావు, దాసరి కోటేశ్వరరావులు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు హయాంలో రాష్ట్రంలో విద్యుత్ లోటు లేకుండా నాణ్యమైన విద్యుత్ అందిస్తే, వైకాపా అవినీతి కారణంగా నేడు విదు ్యత్ ఛార్జీలు పెంపుతో సామాన్యులను దోపిడి చేస్తున్నారని విమర్శించారు. సీఎం జగన్‌రెడ్డి ఇప్పటికి 8 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై భారం మోపారని మండిపడ్డారు. కార్యక్రమంలో నాయకులు తిప్పిశెట్టి వెంకటేశ్వర్లు, ఆళ్ల మన్నయ్య, కాసిం, అర్ధలపూడి శ్రీనివాసరావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**నూజెండ్ల.......** మండల తెదేపా అధ్యక్షులు మీసాల మురళీ కృష్ణయాదవ్ అధ్యక్షతన మండలకేంద్రమైన నూజెండ్ల గ్రామం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద తెదేపా నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. సీనియర్ నాయకులు పలువురు మాట్లాడుతూ వైకాపా దుర్మార్గపు పాలన చేస్తుందన్నారు. నాలుగేళ్ళ పాలనలో నిత్యవసర ధరలు, విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలు ఆర్ధికంగా దోపిడి చేశారని విమర్శించారు. ప్రజలు వైకాపాకు గుణపాఠం చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్కాలర్‌షిప్‌ల కొరకు దరఖాస్తు పత్రాలు విడుదల

**నరసరావుపేట టౌన్, మే 23 ప్రభాతవార్త :** స్కాలర్‌షిప్‌ల కొరకు దరఖాస్తు పత్రాలు విడుదల కార్యక్రమం వాసవి మిత్రమండలి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. పేద, మెరిట్ విద్యార్థినీ విద్యార్థులకు ఊరా ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ ఊరా భాస్కరరావు సహకారంతో 108 మందికి ఉపకార వేతనాలు అందించడం జరుగుతుందని అధ్యక్షులు చేగు వెంకటేశ్వరరావు తెలిపారు. దరఖాస్తు ఫారాలను పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్‌మెంట్ ఛైర్మన్ మిట్టపల్లి రమేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మిట్టపల్లి రమేష్ మాట్లాడుతూ ఊరా భాస్కరరావు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. ట్రస్ట్ ఛైర్మన్ ఊరా భాస్కరరావు మాట్లాడుతూ పేద విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని, జూన్ మొదటి వారంలో ఈ కార్యక్రమం జరుగుతుందని, ఇంటర్, డిగ్రీ చదువుతున్న విద్యార్థులు అర్హులని తెలిపారు. కార్యక్రమంలో ఆర్.వెంకట సుబ్బారావు, రెడ్డి మురళీకృష్ణ, వీరాంజనేయులు, ప్రసాద్, సాంబశివరావు, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.



# వాలంటీర్లకు సన్మానం

**నరసరావుపేట టౌన్, మే 23 ప్రభాతవార్త :** వాలంటీర్లకు సత్కార కార్యక్రమాన్ని పట్టణంలోని 10వ వార్డులో మంగళవారం నిర్వహించారు. వార్డు కౌన్సిలర్, మాజీ ఫ్లోర్‌లీడర్ మాగులూరి రమణారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. వాలంటీర్లను వారు ఘనంగా సత్కరించి అనంతరం మాట్లాడారు. శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు వార్డులో ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. వాలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. వాలంటీర్ల సేవలను గుర్తించి వారిని అభినందించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని మాగులూరి రమణారెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేజర్ బిఎస్ఆర్‌కె రాజు, బసిరెడ్డి, ఆర్.కె. తదితరులు పాల్గొన్నారు.



# పాము కాటుకు గురై వ్యక్తి మృతి

**రొంపిచర్ల, మే 23 ప్రభాతవార్త :** పాము కాటుకు గురై ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని విప్పర్లపల్లి గ్రామంలో మంగళవారం జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ఎండేటి సత్యనారాయణ (37) పొలంలో కూలీ పనులు చేస్తున్నారు. ఆయనకు కొద్ది రోజుల క్రితం కాలుపై పాము కాటు వేసింది. దీంతో ఆయన అపస్మారక స్థితికి చేరుకున్నారు. వెంటనే పొలంలో ఉన్న కూలీలు ఆయనను చికిత్స నిమిత్తం అదే రోజుకు వైద్యశాలలో చేర్చారు. ఆయన హాస్పటల్‌లో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందారు. కాగా మృతునికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఈ సంఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# సిట్జర్లాండ్‌లో పాట చిత్రీకరణ

మెగాస్టార్ చిరంజీవి స్టైలిష్ మేకర్ మెహర్ రమేష్ మూవీ భోళాశంకర్.. రామబ్రహ్మం సుంకర అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ప్రస్తుతంయూనిట్ ఓ పాట చిత్రీకరణ కోసం స్విట్జ ర్లాండ్‌లో ఉన్నారు. చిరంజీవి , తమన్నాపై ఓసాంగ్‌నుగ్రాండ్‌గా చిత్రీకరించారు.. ఈ పాటకు సంబంధించిన విశేషాలను స్వయంగా మెగాస్టార్ తన సోషల్‌మీడియా హ్యాండిల్‌లోతెలిపారు.. స్విట్జ ర్లాండ్‌లో కళ్లు చెదిరే అందాలతో మైమరపించే లొకేషన్స్‌లోభోళాశంకర్ కోసం తమన్నాతో ఆటపాట ఎంతో ఆహ్లాదకరంగా జరిగింది.. ఈ పాట ప్రేక్షకులను మరింతా అభిమానులందరినీ మెప్పిస్తుందని



చెప్పగలను.. త్వరలోనే మరిన్ని సంగతులు పంచుకుందాం.. అప్పటిదాకా ఈ చిరు లీక్స్ పిక్స్ అంటూ లొకేషన్ స్టిల్స్‌ను మెగాస్టార్ షేర్‌చేశారు.. మహతి స్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు. క్రియేటివ్ కమర్షియల్స్‌తోకలిసి అనిల్ సుంకర ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లో ఎమోషన్స్, ఎంటర్‌టైన్‌మెంట్, యాక్షన్ సమపాళ్లలో ఉండనున్నాయని.. తమన్నా హీరోయిన్‌గా నటిస్తుండగా, కీర్తిసురేష్ చిరంజీవి సోదరిగా కన్పించనుంది.. సుశాంత్ లవర్‌బాయ్ పాత్రలో నటిస్తున్నారు.. ఈచిత్రం ఆగస్టు 11న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

**సీనియర్ నటుడు నరేష్ గోల్డెన్ జూబ్లీ ప్రాజెక్టు మళ్లీ పెళ్లి.. యూనిక్ కథతో ప్రేక్షకులముందుకు రాబోతోంది.. పవిత్ర లోకేష్ హీరోయిన్‌గా నటిస్తోంది..ఎమ్మెస్ రాజు రచన, దర్శకత్వం వహించారు.. విజయకృష్ణ మూవీస్ బ్యానర్‌పై నరేష్ స్వయంగా నిర్మించారు. ఈనెల 25న ఈచిత్రం విడుదల కానుంది. ఈనేపథ్యంలో హీరోయిన్‌గా నటించిన పవిత్ర లోకేష్ మీడియాతో మాట్లాడారు.**



## మంచి ఎంటర్‌టైన్‌మెంట్ హై ఎమోషన్స్....

**చాలా విరామం తర్వాత మళ్లీ పెళ్లిలో మళ్లీ హీరోయిన్‌గా చేయటం ఎలా అన్పించింది?**

నా కెరీర్ ప్రారంభం నుంచి పాత్రలపై దృష్టిపెట్టాను గానీ హీరోయిన్‌గానే చేయాలని ఎపుడూ అనుకోలేదు.. నా కెరీర్‌మొదట్లోనే సు ప్రసిద్ధ దర్శకుడు గిరీష్ గారు నన్ను హీరోయిన్‌గా ఏసి రెండు సినిమాలు చేయటం నాఅదృష్టం.. తర్వాత నాకు వచ్చిన,నచ్చిన పాత్రలు చేసుకుంటూ వచ్చాను.. మళ్లీ పెళ్లి లోప్రధానపాత్రలో నటించాను.. నరేష్‌గారుచెప్పినట్టు , హీరో, హీరోయిన్ అనుకుంటే హీరో హీరోయిన్ అనుకోవచ్చు.. ఎలా కన్సిడర్ చేస్తారనేది మీ ఇష్టానికి వదిలేస్తున్నానను.

**మళ్లీ పెళ్లి బయోపిక్ అనుకోవచ్చా?**

బయోపిక్ అనేది చాలా పెద్ద వర్డ్.. మళ్లీ పెళ్లి కథ సమాజానికి అద్దం పడుతుంది.. ఇలాంటి పరిస్థితులు , ఆలోచనలు సమాజంలోఉన్నాయి... ఆడియెన్స్ తప్పకుండా కనెక్ట్ అవుతారు..

**మళ్లీ పెళ్లి సినిమా మీరు చేయటానికి కారణం?**

ఎమ్మెస్ రాజుగారు ఈ కథచెప్పినపుడు నచ్చింది.. నరేష్‌గారు, నేను కలిసి చేస్తేనే ఇది బాగుంటుందని అన్నారు. మా ఇద్దరికీ నచ్చి ఈసినిమా చేశాం..

**ఇందులో చాలా బోల్డ్ కంటెంట్ ఉంటుందని రాజుగారు చెప్పారు కదా?**

మనం సమాజంలో కొన్ని కండీషన్స్ పెట్టుకుని ఉంటాం.. దాన్ని దాటితే బోల్డ్ అంటాం.. ఈ రకంగా చూసుకుంటే ఇందులో చాలా బోల్డ్ ఉంటుంది.

**జీవితంలో ఫస్ట్‌హాఫ్ కంటే సెకండాఫ్ బావుండాలనే సందేశం లాంటిది ఇస్తున్నారా?**

ఇలాంటి సందేశం అయితే ఉంది.. ఎవరైనా అదే కోరుకుంటారు కదా..

**మళ్లీ పెళ్లి .. అనే పదాన్ని సమాజం ఇప్పటికీ తక్కువగానే చూస్తుంది. దీనిపై మీ అభిప్రాయం?**

ఇదొకకటే కాదు సమాజంలో చాలా నిబంధనలు ఉంటాయి.. అయితే సమాజంలో ఎవరు ఎవరిని సరిచేయలేరు.. ఎవరి ఆలోచన, అభిప్రాయాలతో వాళ్లు ఉంటారు... మా విషయంలో కొన్ని సంఘటనలు జరిగాయి... నా విషయానికొస్తే.. కొందరు పరిస్థితులను అడ్డుపెట్టుకుని చాలా తప్పుగా చూశారు.. నా వ్యక్తిత్వం, నా కెరీర్‌పై బ్లాక్‌మార్క్ పెట్టాలని చూశారు.. దీని నుంచి బయటికి రావటం చాలా కష్టం.. నేను ఒంటరిగా ఉంటే ఆత్మహత్య చేసుకోవాలి లేదా ఇంట్లో కూర్చోవాలి... నేను బయటికి వచ్చానంటే కారణం నరేష్‌గారు.. నా వెనుక బలంగా నిల్చున్నారు.నేను ఉన్నానని చెప్పారు.. దేనికీ భయపడలేదు.. నేను ఒక్క అడుగు వెనకి వేసినా పరిస్థితి దారుణంగా ఉండేది.. నరేష్‌గారు చాలా సపోర్ట్‌చేశారు.


**ఈసినిమా గురించి ప్రేక్షకులకు ఏం చెబుతారు?**

చాలా మంచి మ్యూజిక్ ఉంది.. సినిమానుచాలా అద్భుతంగా ప్రజెంట్ చేశాం.. కథ పరంగా సమాజంలోని పరిస్థితులను డీల్ చేశారు. కామెడీ, ఎంటర్‌టైన్‌మెంట్, హై ఎమోషన్స్ ఉన్న చిత్రం మళ్లీ పెళ్లి.. ప్రేక్షకులు చాలా ఆసక్తికరంగా చూసి ఎంజాయ్ చేస్తారు.

**కొత్త ప్రాజెక్టులు?**

ఒక కన్నడ సినిమా చేస్తున్నాను. అలాగే నితిన్ మూవీలో చేస్తున్నాను. ఇంకొన్నికథలు వింటున్నాను.

# పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో జీరో బడ్జెట్ మూవీ 'గండ'




జీరో బడ్జెట్‌తో సినిమా సాధ్యమా? అంటే సాధ్యమే అంటూ వారణాశి సూర్య ఓ వినూత్న ప్రయోగానికి తెరతీస్తూ ఈజీ మూవీస్ బ్యానర్‌పై గండు అనే చిత్రాన్ని తెరకెక్కించారు.. జీరో బడ్జెట్ పాలిటిక్స్ ప్రారంభించిన పవన్‌కల్యాణ్ , స్ఫూర్తితో జీరో బడ్జెట్ మూవీని తెరకెక్కించామని దర్శకుడు వారణాసి సూర్య అన్నారు.. ఈచిత్రానికి సంబంధించిన టీజర్‌ను మంగళవారం విడుదల చేశారు. ప్రముఖ రచయిత శివశక్తి దత్త ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.. వారణాశి సూర్య చేస్తున్న జీరో బడ్జెట్ చిత్రం గురించి ఆశ్చర్యపోయానని, ఆ తర్వాత ఆనందించానని అన్నారు. ఈసినిమా సక్సెస్ కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు.. దర్శకుడు వారణాశి సూర్య మాట్లాడుతూ, తెలుగు సినిమా చరిత్రలో మొదటి జీ రోబడ్జెట్ మూవీ అన్నారు.. మా టీం అంతా కొత్తవారే అన్నారు. కంటెంట్‌ను నమ్ముకుని సినిమా తీశామన్నారు.. అందరి సపోర్ట్ ఉంటుందని ఆశిస్తున్నట్టు తెలిపారు.






# 'బ్రో' నుంచి సాయిధరమ్‌తేజ్ ఫస్ట్‌లుక్

పవన్‌కల్యాణ్, సుప్రీమ్ హీరోసాయిధరమ్‌తేజ్ మొదటిసారి కలిసి నటిస్తున్న చిత్ర బ్రో.. ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై జీ స్టూడియోస్‌తో కలిసి టిజి విశ్వ ప్రసాద్ నిర్మిస్తున్నారు.. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈచిత్రానికి సముద్రఖని దర్శకత్వం వహిస్తున్నారు.. ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ స్క్రీన్‌ప్లే, డైలాగ్స్ అందిస్తు న్నారు.. అభిమా నులతో పాటు ప్రేక్షకుల్లోనూ ఈసినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి..తాజాగా ఫస్ట్‌లుక్, మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు. బ్రోమూవీలో మార్క్ అలియాస్ మార్కండేయులు అనే పాత్రలో సాయిధరమ్‌తేజ్ కనువిందు చేయ నున్నారు.. తెల్ల దుస్తులు, ధరించి ఫస్ట్‌లుక్‌లో ఎంతో అందంగా కన్పిస్తున్నారాయన.. జూలై 28న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలోవిడుదల కానుంది. ప్రస్తుతం నిర్మాణ పనులు శరవేగంగా జరుగు తున్నాయి. దాదాపుచిత్రీకరణ పూర్తయింది.. చివరి షెడ్యూల్ జరుగుతోంది.. థమన్ సంగీతం అందిస్తున్నారు.



# 'జస్ట్ థ్రిల్ అండ్ చిల్'





రకుల్‌ప్రీత్‌సింగ్, విశ్వక్‌సేన్, నివేదా పేతురాజ్, మేఘా ఆకాష్, రెబ్బాజాన్, మంజియా మోహన్ వంటి స్టార్ నటులు కలిసి నటించిన హారర్ థ్రిల్లర్ మూవీ భూ.. జియో సినిమా ఓటిటి ఫ్లాట్‌ఫామ్‌లో మే 27న స్ట్రీమింగ్‌కానుంది.. భూ చిత్రాన్ని తెలుగు, తమిళ భాషల్లో ప్రముఖ దర్శకుడు విజయ్ తెరకెక్కించారు.. శర్వంత్‌రామ్ క్రియేషన్స్ అండ్ షిరిడీసాయి మూవీస్ పతా కాలపై సంయుక్తంగా నిర్మించిన ఈచిత్రానికి జవ్వాజి రామాంజనేయులు, యం. రాజశేఖరరెడ్డి నిర్మాతలు.. ఈసందర్భంగా మేకర్స్ మాట్లాడుతూ, భూ సినిమా అద్యంతం సీట్ ఎడ్జ్ థ్రిల్లర్‌గా ఉంటుందన్నారు.. దర్శకుడు విజయ్ సినిమాను చాలా బాగా తీశారన్నారు..

# ఫ్యామిలీ అంతా ఎంజాయ్ చేస్తారు

లహరి ఫిల్మ్స్, ఛాయ్ బిస్కెట్ ఫిల్మ్స్ కలిసి చేసిన మరో ఆసక్తికరమైన ప్రాజెక్టు మేమ్‌ఫేమస్... సుమంత్ ప్రభాస్ దర్శకత్వం వహించటంతోపాటు ప్రధానపాత్రలో నటించారు.. మణి ఏగుర్ల, మౌర్య చౌదరి, సార్య, సిరి రాసి ఇతర ప్రముఖ తారాగణం.. అనురాగ్‌రెడ్డి, శరత్, చంద్రు మనోహరన్ కలిసి నిర్మించారు.. ఇప్పటికే ప్రామిసింగ్ ప్రమోషనల్ కంటెంట్‌తో హై బజ్‌ను క్రియేట్ చేసింది.. ఈచిత్రం ఈనెల 25న విడుదల కానుది.. ఈనేపథ్యంలో సుమంత్ ప్రభాస్ మాట్లాడారు.. ఆయన మాటల్లోనే.. సినిమాల్లోకి రావాలనే ఉద్దేశ్యం మొదట్లో లేదు.. కాలేజీలో అందరికీ తెలియాలనే ఉద్దేశ్యంతో షార్ట్‌ఫిల్మ్‌చేశాను.. కాగా ఈసినిమా కోసం ఆడిషన్స్ చేశాం.. కానీ ఎవరూ సరిగ్గా కుదరలేదు.. షూట్‌కు వెళ్లే పదిరోజుల ముందు ఇందులో నటుడిగా చేరాను.. ఇదంతా చాయ్‌బిస్కెట్ నిర్మాతలు నాపై పెట్టుకున్న నమ్మకం వలనే సాధ్యమైది.. సినిమాను సింక్ సౌండ్లఓ షూట్‌చేశాం... చాలా నమ్మకంగా ఉన్నాం.. ఇందులో ఉన్న కుర్రాళ్ల ఎనర్జీని తెరపై ట్రాన్స్‌లేట్ చేయటానికి ప్రయత్నించారు.దాదాపు అందరూ కొత్తవారితోచేశాం..అందరూ బ్రిలియెంట్‌గా పెర్ఫార్మ్ చేశారు.. ఇది బయోపిక్ కాదు.కానీ ఏం పనిచేసినా, ఫేమస్ అవ్వాలనుకునే ఉద్దేశ్యం ఉన్న వాళ్లకి ఇది బయోపిక్.. నా మొదటి ప్రాధాన్యత రచన, దర్శకత్వానికి ఉంటుంది... ఈసినిమా ద్వారా ఒక మార్కెట్ క్రియేట్ అయితే రెండింటినీ బ్యాలెన్స్ చేస్తూ వెళ్లాలని ఉంది. చిన్నప్పటి నుంచి పాజిటివ్‌గా ఉండటం అలవాటు మనం పాజిటివ్‌గా ఉంటే మనకి అంతా పాజిటివ్‌నే జరుగుతుందనే నిజాన్ని బలంగా నమ్ముతాను..



# 'ఆర్‌ఆర్‌ఆర్' విలన్ కన్నుమూత

ప్రముఖ హాలీవుడ్ నటుడు రే స్టీవెన్ సన్ షూటింగ్‌లో సెట్‌లోనే అకస్మాత్తుగా మృతిచెందారు.. థోర్ మూవీతో ఆయన సినీ అభిమానులకు చేరువయ్యారు. ఐర్లాండ్‌కు చెందిన స్టీవెన్ బ్రిటీష్ ఓల్డ్ వీక్ థియేటర్‌లోయాక్టింగ్ పూర్తిచేశారు. ఆపై బుల్లితెరపైకి ఎంట్రీ ఇచ్చారు.. ఇదిలా ఉంటే ఆర్‌ఆర్‌ఆర్ మూవీలో బ్రిటీష్ ఆఫీసర్ స్కాట్‌పాత్రలో నటించిన ఈయన్ని అంత తేలిగ్గా ప్రేక్షకులు మర్చిపోలేరు. కేవలం చూపుల తోనే క్రూరత్వాన్ని పండించిన ఈ టాలెంటెడ్ యాక్టర్‌కు ఆర్‌ఆర్‌ఆర్ ఇండియన్ వైడ్‌గా విపరీతమైన క్రేజ్ తీసుకొచ్చింది.. రాజమౌళి పర్ఫెక్ట్‌గా ఆ పాత్రకి రే స్టీవెన్ సన్‌ను ఎంపిక చేశారనే కితాబు కూడ లభించింది. తాజాగా ఆయన హాలీవుడ్ వెబ్‌సిరీస్ అషికాలో నటించారు. త్వరలో ఇది డిస్నీహాట్ స్టార్‌లో స్ట్రీమిగ్‌కానుంది.. కాగా స్టీవెన్‌మృతికి కారణాలు తెలియరా లేదు..షూటింగ్ సెట్‌లోనే ఆయన మృతిచెందినట్టు సమాచారం.. ఆయన మృతిపట్ల హాలీవుడ్ ప్రముఖులతోపాటు ఆర్‌ఆర్‌ఆర్‌కు పనిచేసిన ప్రతిఒక్కరూ గుర్తుచేసుకుంటూ ట్విట్టర్‌లోపోస్టులు పెడుతున్నారు.



# పబ్లిసిటీ డిజైనర్ హీరోగా 'ఓతండ్రి తీర్పు'

ప్రముఖ పబ్లిసిటీ డిజైనర్ వివ రెడ్డి (విష్ణువర్ధన్‌రెడ్డి మావూరపు) హీరోగా ఏవీకే ఫిలిమ్స్ బ్యానర్‌పై లయన్ ఆరిగ పూడి విజయ్‌కుమార్ సమర్పణలో రాబో తున్న చిత్రం ఓ తండ్రి తీర్పు. లయన్ శ్రీరామ్ దత్తి నిర్మాత... ప్రతాప్ భీమ వరపు దర్శకత్వంలో ఓ తండ్రి తీర్పు సినిమా ఎడి టింగ్ పనులు పూర్తిచేసు కుంది..రాజేంద్ర రాజు కాంచనపల్లి రచన, దర్శకత్వ పర్యవేక్షణలో తల్లి దండ్రుల ఆస్తులపై ఉన్న ప్రేమ, తల్లి దండ్రులపై లేకపోవటం ఎంత మానసిక్షోభకు గురిచేస్తుందో ఇతి వృత్తాంతంగా పూర్తయిన ఈచిత్రం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు వేగవంతంగా పూర్తిచేసు కుంటుంది.. ఈచిత్రంలో కొడుకుగా వివ రెడ్డి ప్రధాపాత్రలో నటిస్తున్నారు.. ఒకమంచి కుటుంబ కథాచిత్రంగా నిర్మిస్తున్నందుకు చాలా గర్వంగా ఉందని నిర్మాత శ్రీరామ్ దత్తి పేర్కొన్నారు.



# 'జస్ట్ ఏ మినిట్' టీజర్

అభిషేక్ పచ్చిపాల, నాజియాఖాన్, వినీషా, ఇషిత నటీనటులుగా రూపొందుతున్నచిత్రం జస్ట్ ఏ మినిట్.. రెడ్ స్వాన్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై కలిసి డాక్టర్ ధర్మపురి ప్రకాష్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. పూర్ణస్ యశ్వంత్ దర్శకుడు.. నిర్మాణానంతర కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈచిత్రం సెన్సార్ పను ల్లో ఉంది..ఇటీవల ఈసినిమా టీజర్‌ను విడుదల చేశారు.. ఈ టీజర్‌చూసిన ప్రతిఒక్కరూ చక్కని ప్రశంసలు అం దించారు. త్వరలో ఈచిత్రాన్ని విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.. ఈసందర్భంగా దర్శక, నిర్మాతలు మాట్లాడారు. చక్కని 'ప్రేమకథ'తో సాగే వినోదాత్మక చిత్రమన్నారు.. అభిషేక్ పచ్చిపాల ఇందులోహీరోగా చక్కని నటన కనబర్చారన్నారు.. కామెడీ, లవ్ ఎంటర్‌టైనర్‌తో అలరించనుందని అన్నారు.. సెన్సార్ పనుల్లో ఉన్న ఈచిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతోందని అన్నారు.



# జాన్వీ తీరుపై... నెటిజన్ల కామెంట్లు

'అతిలోకసుందరి' శ్రీదేవి కూతురు జాన్వీకపూర్ ఇపుడు వరుస సినిమాలతో బిజీగా ఉంది.. అందం, అభినయంతో ప్రశంసలు అందుకుంటూనే ఉంది.. ఇటీవల మిలి, గుడ్ లక్ జెర్రీ సినిమాలతో అదరగొట్టింది.. తన అద్భుతమైన అభినయాన్ని చూపించి సినీఅభిమానులను అలరించింది.. సినిమాలతోపాఉట నిజజీవితంలోనూ అదిరిపోయే ఔట్‌ఫిట్‌లతో నెట్టింటిని షేక్ చేస్తోంది.. రెడ్ కార్పెట్‌పై అద్భుతమైన వేషధారణతో అంతకు మించిన ఆత్మ విశ్వాసంతో నడుస్తూ ముందుకు సాగుతోంది.. తాజాగా ఆమె ముంబై అంతర్జాతీయ విమానాశ్రయంలోమీడియా కంట పడింది.. స్కైబ్లూ అండ్ వైట్ కలర్ ప్రింటెడ్ సింగిల్ పీస్ డ్రెస్‌లో చాలా అందంగా కన్పిం చింది. ఆదే సమయంలో ఆమె ఓ తెల్లటి పిల్లోని మోస్తూకన్పించింది.. జాన్వీ లుక్‌కు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అయ్యింది.. ఇదిలా ఉండగా నెటిజన్స్ ఆమెపై దారుణమైన ట్రోల్ చేస్తున్నారు. అసలు ఆ దిండు ఎందుకంటూ కామెంట్లు చేస్తున్నారు.. ఓ నెటిజన్ అయితే ఆమె హోటల్ నుంచి ఈ దిండును దొంగతనం చేసి ఉంటుందని చెప్పగా, మరొకరు ఆమె ఫ్లైట్‌లోవెళ్తుందా లేక రైలులోవెళ్తుందా అంటూ కామెంట్ చేశారు..ఏది ఏమైనా జాన్వీకపూర్ దిండుతోకన్పించటం పెద్ద చర్చనీయాంశంగా మారింది.. కెరీర్‌పరంగా జాన్వీ నితేష్ తివారి దర్శకత్వంలో రాబోతున్న మాంటిక్‌డ్రామా బవాల్లో కన్పించనుంది..



# తెలుగు ప్రేక్షకుల కోసం '2018'

మలయాళంలో రీసెంట్‌గా విడుదలైన చిత్రం '2018'. ఈసినిమా బ్లాక్‌బస్టర్‌టాక్‌తో ముందుకు సాగుతూ మంచి కలెక్షన్లు రాబడుతోంది.. పదిరోజుల్లోనే 100 కోట్ల క్లబ్‌లోకి చేరింది..ఇదిలా ఉండగా 2018 ఆగస్టులోరుతుపవనాల కారణంగా భారీవర్షాలు కురిసి కేరళలో సుమారు 164మంది




ప్రాణాలు కోల్పోయారు.. కేరళ చరిత్రలో సుమారు ఓ శతాబ్దంలో ఇదే అతిపెద్ద వరదలుగా నిలి చాయి.. దీన్ని బేస్ చేసుకుని జూడ్ అంథనీ జోసెఫ్ ఈచిత్రాన్నిఅద్భుతంగా తెరకెక్కించారు.. కేరళలో ని ఓమార్మూల పల్లెటూరు నేపథ్యంలో ఈ కథ సాగుతుంది..మలయాళంలో సంచలనం సృష్టించిన ఈచిత్రాన్ని తెలుగులోప్రముఖ నిర్మాత బన్నీవాసు రిలీజ్ చేయనున్నట్టు తెలుస్తోంది.. ఈసినిమా తెలుగు రిలీజ్ హక్కులను ఆయన దకి ౦్కచుకున్నట్టు తాజా సమాచారం..

# విపత్తులతో ప్రపంచవ్యాప్తంగా 20 లక్షల మంది మృతి

## రూ.॥ లక్షల కోట్ల ఆస్తి నష్టం - వెల్లడించిన డబ్ల్యుహెచ్‌వో

**న్యూఢిల్లీ, మే 23:** దేశంలో 1970 నుంచి 2021 మధ్య సంభవించిన 573 ప్రకృతి విపత్తులతో 1,38,377 మంది ప్రాణాలు కోల్పోయారని ప్రపంచ వాతావరణ సంస్థ వెల్లడించింది. ఇదే కాలంలో ప్రపంచవ్యాప్తంగా తలెత్తిన 12 వేల విపత్తుల కారణంగా సుమారు 20 లక్షల మంది చనిపోయారని, రూ.35 లక్షల కోట్లకు పైగా నష్టం వాటిల్లిందని డబ్ల్యుఎంవో వెల్లడించింది. నాలుగేళ్లకోసారి జరిగే డబ్ల్యుఎంవో సదస్సు ప్రారంభమైన సందర్భంగా ఈ గణాంకాలను ప్రకటించింది. 2027 లోపు విపత్తుల రాకపై హెచ్చరికల వ్యవస్థను మెరుగుపరచుకోవాలన్న లక్ష్యాన్ని చేరుకోవాలంటే చేయాల్సింది చాలా ఉందని స్పష్టం చేసింది. డబ్ల్యుఎంవో సెక్రెటరీ జనరల్ పెట్టేరి టాలస్ మాట్లాడుతూ విపరీత వాతావరణ పరిస్థితుల వల్ల 1970,2021 మధ్య కాలంలో ఒక్క అమెరికాలోనే రూ.14 లక్షల కోట్ల నష్టం వాటిల్లింది. 10 మరణాల్లో 9 మరణాలు అభివృద్ధి చెందుతున్న దేశాల్లోనే నమోదయ్యాయి. ఇలాంటి విపత్తులకు బలహీన సమూహాలే ఎక్కువ నష్టపోతాయని తాజాగా బంగ్లాదేశ్, మయన్మార్‌లను వణికించిన మోచా తుపాను నిరూపించింది. అయితే ఒకప్పుడు ఇలాంటి తుపాన్లకు అక్కడ వందల మంది చనిపోయేవారు. హెచ్చరిక వ్యవస్థ మెరుగుపడటంతో అది పదులసంఖ్యకు దిగివచ్చింది. మనుషుల మరణాలకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు కారణమవుతుండగా వరదల వల్ల ఎక్కువగా ఆర్థిక నష్టం సంభవిస్తోందని పేర్కొన్నారు. ఆసియాలో గత 50 ఏళ్ల కాలంలో 3,600 విపత్తులు ఏర్పడగా 9,84,263 మంది ప్రాణాలు కోల్పోయారు. రూ.11 లక్షల కోట్ల ఆస్తినష్టం సంభవించిందని డబ్ల్యుహెచ్‌వో పేర్కొంది.





# 'ఆర్డినెన్స్' వివాదంలో మమతను కలిసిన కేజ్రీవాల్

**కోల్‌కత్తా, మే 23:** శాసనవ్యవస్థతో నడుస్తున్న కేంద్రపాలితప్రాంతం, దేశ రాజధాని ఢిల్లీలో అధికారుల బదిలీలు, నియామకాలు,పోస్టింగ్‌లను ఎన్నికైన ప్రభుత్వానికే ఉంటాయన్న సుప్రీంకోర్టు ఉత్తర్వులకు భిన్నంగా కేంద్రం ఆర్డినెన్స్‌ను తీసుకువచ్చిన నేపథ్యంలో విపక్షనేతల మద్దతును కూడగట్టేందుకు కేజ్రీవాల్ తన కసరత్తును ప్రారంభించారు. మొట్టమొదటిగా కోల్‌కత్తాకువెళ్లి అక్కడి సచివాలయం నాబాన్నాలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీని కలిశారు. పంజాబ్‌ముఖ్యమంత్రి భగవంత్‌మాన్, ఆప్ రాజ్యసభ ఎంపి రాఘవ్‌ఛద్దా, ఢిల్లీ మంత్రి అతిషి సింగ్‌లు కూడా కేజ్రీవాల్ వెంట మమతను కలిసిన వారిలో ఉన్నారు. ప్రధాన ప్రతిపక్షం భారతజాతీయ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీపార్టీకి కొన్ని విభేదాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. అయినా కూడా కాంగ్రెస్ కేంద్రం తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌ను తీవ్రంగా విమర్శించింది. అధికారుల బదిలీలు, పోస్టింగ్‌లపట్ల కేంద్రం ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వులు తీసుకురావడంపై కాంగ్రెస్ తీవ్ర స్థాయిలో మండి పడింది. అంతే కాకుండా సుప్రీం కోర్టును కూడా తక్కువచేసేవిధంగా చూసిందని విమర్శించింది. ఈనేపథ్యంలో పార్లమెంటులో ఈ బిల్లుపై ఇపుడు విపక్ష పార్టీలన్నింటినీ ఏకంచేసే దిశలో కేజ్రీవాల్ నిమగ్నం అయ్యారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం ఎలాంటి నిర్ణయం ఇప్పటికీ తీసుకోలేదు. సుప్రీంకోర్టు తీర్పు, ఎన్సిటి ప్రాంతంలోని ప్రభుత్వ అధికారాలు వంటి వాటిపై తమ రాష్ట్రయూనిట్లు, ఇతర భావ సారూప్యత కలిగిన పార్టీలను సంప్రదించి నిర్ణయం తీసుకుంటామని వెల్లడించింది. పార్టీ చట్టాలను గౌరవిస్తుందని, విశ్వసిస్తుందని, అదేసమయంలో ఎలాంటి అర్థరహిత వివాదాలకు మద్దతివ్వబోదని పార్టీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ ట్వీట్‌చేసారు. రాజకీయ కక్ష తీర్చుకునే వ్యవస్థలను,అలాంటి ప్రవాలాలను ఆమోదించబోదని, ఏ రాజకీయ పార్టీపై కొనసాగినా కూడా పార్టీ విభేదిస్తుందని వేణుగోపాల్ తన ట్వీట్‌లోపేర్కొన్నారు. పిటితోపాటు 2024లో బిజెపిని అధిగమించేందుకు ఐక్యంకావాల్సిన అంశాన్ని కూడా మమత బెనర్జీకి స్పష్టంచేసారు. ఇప్పటికే మమత బెనర్జీ దేశంలోని అనేకమంది విపక్ష నేతలను కలుసుకున్నారు. బీహార్ సిఎం నితీష్‌కుమార్, ఆర్జెడి తేజస్వియాదవ్, సమాజ్‌వాదిపార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్, జెడియస్ నేత హెచ్‌డికుమారస్వామిలను కూడా కలిశారు. ఈనేతలందరూ ఉమ్మడి వేదికపై తమ స్పష్టతనిచ్చారు. విపక్ష కూటమికి దూరంగానే తాను ఉంటానని చెప్పిన ఒడిశాముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్‌ను కూడా మమత కలుసుకున్నారు. బీహార్‌సిఎం నితీష్‌కుమార్, తేజస్వియాదవ్‌లు ఢిల్లీవెళ్లి అరవింద్ కేజ్రీవాల్‌ను కలిశారు. రాజ్యసభ స్థానాలను కూడా రూపొందించారు. శివసేన యుబిటి నేత ఉద్ధవ్‌థాక్రే, ఎన్సిపి నేత శరద్‌పవార్‌లను ఈనెల 24,25 తేదీల్లో ముంబయిలోనే కలుస్తానని కేజ్రీవాల్‌ప్రకటించారు. రాజ్యసభలో కేంద్రం తీసుకువచ్చిన ఆర్డినెన్స్‌ను నిలువరించేందుకు వారి మద్దతును కోరనున్నట్లు తెలిపారు. ద్వంద్వ అధికారాలు, బాధ్యతలు ఉండటం అనేది దేశ రాజధానిపరిధికూడ ముప్పు తెస్తుందని, దేశరాజధాని ప్రాంతంలో సమన్వయంతోకూడిన పాలన అవసరం అని అందుకే ఆర్డినెన్స్ తెచ్చినట్లు కేంద్రం వాదిస్తోంది.

# పారిపోయిన వరుడు వెంటాడి పట్టుకొచ్చిన వధువు!



**లక్నో, మే 23:** క్వీన్ సినిమా చూసిన వారికి అందులో రాణి పాత్రలో కంగనా రనౌత్ ఎదుర్కొన్న చిత్రమైన పరిస్థితి గుర్తుండే ఉంటుంది. తన భర్త వివాహం తర్వాత పారిపోతే, కంగనా ఒంటరిగా హనీమూన్‌కు వెళుతుంది. కానీ ఉత్తరప్రదేశ్‌లోని బరేలీకి చెందిన ఈ రాణి మాత్రం కంగనాకు విరుద్ధం. కంగనా మాదిరి కట్టుకోబోయే వాడు పారిపోతుంటే చూస్తూ ఊరుకోలేదు. వెంటాడి పట్టుకొచ్చి మరీ మనువాడింది. యుపిలోని బారాబంకి పోలీస్‌స్టేషన్ పరిధిలో బారాదరి ప్రాంతంలో ఇది చోటు చేసుకుంది. సదరు వధువు రెండున్నరేళ్లుగా ఓ వ్యక్తితో అనుబంధం సాగిస్తోంది. ఇరు వైపుల కుటుంబాల అంగీకారంతో పెళ్లి కుదిరింది. భూతేశ్వర్ నాథ్ ఆలయంలో వీరికి వివాహం ఏర్పాటు చేశారు. కానీ వివాహ ముహూర్తం సమీపించినా అక్కడ వరుడి జాడ లేదు. వధువు తనను మనువాడబోయే వాడి కోసం వేచి చూసి ఇక లాభం లేదనుకుని కాల్ చేసింది. తనను క్షమించాలని, తన తల్లిని తీసుకువచ్చేందుకు బుదాన్ వెళుతున్నట్లు చెప్పాడు. దాంతో పెళ్లి కూతురుకి అనుమానం కలిగింది. ఆమె ఆలస్యం చేయకుండా తన వాళ్లను వెంట పెట్టుకుని వరుడి కోసం వేటాడుతూ వెళ్లింది. బరేలీకి 20 కిలోమీటర్ల దూరంలో భీమోర పోలీస్‌స్టేషన్ పరిధిలో అతడిని పెళ్లి మండపానికి తీసుకొచ్చారు.

# కేన్స్‌లో మళ్లీ ఉక్రెయిన్ అలజడి ఒంటిపై రక్తంతో మహిళ నిరసన


**కేన్స్, మే 23:** ప్రతిష్టాత్మక అంతర్జాతీయ సినీ వేడుక కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఊహించని ఘటన చోటుచేసుకుంది. ఉక్రెయిన్‌పై రష్యా సాగిస్తున్న దండయాత్రను నిరసిస్తూ ఓ మహిళ కేన్స్ రెడ్‌కార్పెట్‌పై ఆందోళనకు దిగింది. ఉక్రెయిన్ జెండా రంగులున్న దుస్తులను ధరించి వచ్చిన ఆమె ఒక్కసారిగా రక్తాన్ని తలపించేలా ఎరుపు రంగును తన ఒంటిపై పోసుకుని నిరసన ప్రదర్శించింది. ఈ ఊహించని పరిణామంతో అక్కడున్నవారంతా ఉలిక్కిపడ్డారు. 76వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో భాగంగా గత ఆదివారం యాసిడ్ సినిమా ప్రీమియర్ జరిగింది. ఈ సందర్భంగా చిత్ర బృందం ఎర్రతివాచీపై నిలబడి వరుసగా ఫొటోలకు ఫోజులిచ్చారు. అదే సమయంలో ఓ మహిళ ఉక్రెయిన్ జెండా రంగులైన నీలం, పసుపు వర్ణంలోని దుస్తులతో రెడ్ కార్పెట్‌పైకి నడుచుకుంటూ వచ్చింది. కేన్స్ మెట్లపై ఫొటోలకు ఫోజులిచ్చింది. అనంతరం తన వెంట తీసుకొచ్చి బాటిల్‌ను తెరిచి అందులోని ఎరువు రంగును తన తలపై పోసుకుని శరీరమంతా రాసుకుంది. దీంతో అప్రమత్తమైన భద్రతా సిబ్బంది వెంటనే ఆ మహిళను అక్కడి నుంచి బయటకు తీసుకెళ్లారు. రష్యా సాగిస్తున్న యుద్ధం కారణంగా ఉక్రెయిన్‌లో నెత్తుటి ధారలు ఏరులై పారుతున్నాయనడానికి సంకేతంగా ఆ మహిళ ఇలా నకిలీ రక్తంతో నిరసన ప్రదర్శన చేసినట్లు తెలుస్తోంది. అయితే ఈ ఘటనపై కేన్స్ ప్రతినిధులు ఇంకా స్పందించలేదు. సదరు మహిళ ఎవరన్నది కూడా తెలియరాలేదు. ఉక్రెయిన్ దేశస్థురాలిగా అనుమానిస్తున్నారు. కాగా కేన్స్‌లో గతేడాది కూడా ఓ మహిళ అనూహ్యంగా నిరసనకు దిగి అలజడి సృష్టించిన విషయం తెలిసిందే. ఉక్రెయిన్‌పై యుద్ధం పేరుతో అక్కడి మహిళలపై రష్యా సైనికులు సాగిస్తోన్న అకృత్యాలను నిరసిస్తూ ఆ మహిళ దుస్తులు చించేసుకుని అర్ధనగ్నంగా నిరసన చేపట్టింది. ఆమె ఛాతీ భాగంపై స్టాప్ రేపింగ్ అజ్ అనే సందేశం ఉక్రెయిన్ జెండా రంగులైన నీలం, పసుపు రంగు పెయింట్‌లో కనిపించింది. మమ్మల్ని రేప్ చేయొద్దు అంటూ గట్టిగా అరిచింది. భద్రతా సిబ్బంది ఆమెను బలవంతంగా బయటకు పంపించేశారు. గతవారం కేన్స్ సినీ ఉత్సవం ప్రారంభమైంది. ఆ సందర్భంగా కేన్స్ డైరెక్టర్ థిరీ ఫ్రెమాక్స్ మాట్లాడుతూ ఉక్రెయిన్‌కు తాము అండగా ఉంటామని మరోసారి ప్రకటించారు. గతేడాది మాదిరిగానే ఈసారి కూడా రష్యా ప్రతినిధులు, ఫిల్మ్ కంపెనీలపై కేన్స్ నిషేధం విధించారు. గతేడాది కేన్స్ ఉత్సవాల ప్రారంభోత్సవంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ ప్రత్యేక ప్రసంగం చేసిన విషయం తెలిసిందే.



# బ్రిస్బేన్‌లో భారత కాన్సులేట్ కార్యాలయం సిడ్నీలో ప్రవాసభారతీయులకు మోడీ గుడ్‌న్యూస్

**సిడ్నీ, మే 23:** ప్రధాని నరేంద్రమోడీ బ్రిస్బేన్‌లోని ప్రవాసభారతీయులకు గుడ్‌న్యూస్ చెప్పారు. చిరకాలంగా ఉన్న డిమాండ్‌ను నెరవేరుస్తున్నట్లు ప్రకటించారు. బ్రిస్బేన్‌లో భారత రాయబార కార్యాలయంప్రారంభించనున్నట్లు స్పష్టంచేసారు. సిడ్నీబలోని కుడోస్ బ్యాంక్ అరెనాలో క్రిక్కిరిసిన సమావేశంలో ప్రధాన మంత్రి మాట్లాడుతూ చిరకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రవాసుల డిమాండ్‌ను అమలుచేస్తున్నట్లు చెప్పారు. భారత్‌పరంగా ప్రస్తుతంఆస్ట్రేలియాలో మూడు కాన్సులేట్ కార్యాలయాలు ఉన్నాయి. సిడ్నీ, మెల్‌బోర్న్,పెర్త్‌ల్లో కొనసాగుతున్నాయి. బ్రిస్బేన్‌లో కేవలం గౌరవ కాన్సులేట్ మాత్రమే నడుస్తోంది. అంటే తాత్కాలికప్రాతిపదికన మాత్రమే కొనసాగుతున్నది. బ్రిస్బేన్‌లో కొత్త రాయబార కార్యాలయం సత్వరమే ప్రారంభం అవుతుందని ప్రధానిపేర్కొన్నారు. 2016 ఆక్రస్టేలియా గణాంకాలప్రకారంచూస్తే 6,19,164 మంది ఆస్ట్రేలియాలో భారతీయ వారసులున్నట్లు తేలింది. ఆస్ట్రేలియా జనాభాలో 2.8శాతం మంది వీరు ఉన్నట్లు అంచనా. వీరిలో 5.92 లక్షలమంది భారత్‌లోనే జన్మించారు. అలాగే ఇదే కార్యక్రమంలో పాల్గొన్న ఆస్ట్రేలియా ప్రధాని అంథోని అల్బనీస్‌కు ప్రధానిమోడీ ధన్యవాదాలు తెలిపారు. లిటిల్ ఇండియాకు శంకుస్థాపనరాయిని ఆవిష్కరించే అవకాశం కల్పించారని పేర్కొన్నారు.సిడ్నీ సబర్బ్‌లో ఈ లిటిల్ ఇండియా ఏర్పాటవుతోంది. అక్కడ ఇప్పటివరకూ ఈప్రాంతాన్ని హ్యారిస్ పార్క్‌ను ఆస్ట్రేలియా ప్రధాని ఇకపై లిటిల్ ఇండియాగా పిలుస్తారని ఆస్ట్రేలియా ప్రధాని వెల్లడించారు. హ్యారిస్ పార్క్ ప్రాంతం పశ్చిమసిడ్నీలో ప్రవాసభారతీయులకు హబ్‌గా నిలుస్తోంది. ఇక్కడే వీరంతా పండుగలు, వేడులకు నిర్వహించుకుంటారు. దీపావళి, ఆస్ట్రేలియాడేను ఇక్కడ ఘనంగా నిర్వహిస్తారు. అంతకుముందు మీడియాతోమోడీ మాట్లాడుతూ ఆస్ట్రేలియాభారత్ సంబంధాలను మరింత ఉన్నతస్థాయికి తీసుకువెళతామని, రక్షణరంగం, భద్రత రంగాలపరంగా మరింత చేరువగా ఈ బంధం ఉంటుందన్నారు. అలాగే ఇండోపసిఫిక్‌ప్రాంతంలో స్వేఛ్ఛా వాణిజ్యానికి కట్టుబడి ఉన్నామని ప్రధానిమోడీ చెప్పారు.





# కారు దిగి.. ట్రక్కు ఎక్కి 'డ్రైవర్ల మన్‌కీ బాత్' విని!

### ఆశ్చర్యానికి గురిచేసిన రాహుల్‌గాంధీ

**న్యూఢిల్లీ, మే 23:** భారత్ జోడో యాత్రలో భాగంగా ప్రజలతో మమేకమైన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఊహించని విధంగా తాజాగా ఓ ట్రక్కులో ప్రత్యక్షమయ్యారు. సోమవారం రాత్రి ఢిల్లీ నుంచి చండీగఢ్ వెళ్తున్న ఆయన, మార్గమధ్యంలో కారు దిగి, ఓ ట్రక్కు ఎక్కి ప్రయాణించడం విశేషం. అనుకోని అతిథి రాకతో, ఆ డ్రైవర్లంతా ఒక్కసారిగా ఆశ్చర్యానికి లోనయ్యారు. లారీలో డ్రైవర్ పక్కన కూర్చోవడం, ఓ దాబా వద్ద డ్రైవర్లతో మాటామంతీ తదితర దృశ్యాలను కాంగ్రెస్ పార్టీ ట్విట్టర్ వేదికగా పోస్ట్ చేసింది. మరోవైపు ప్రయాణంలో భాగంగా రాహుల్ గాంధీ, అంబాలా-చండీగఢ్ జాతీయ రహదారి వెంబడి అంబాలా నగరంలోని గురుద్వారానూ సందర్శించారు. ట్రక్కు డ్రైవర్ల సమస్యలను తెలుసుకునేందుకు రాహుల్ వారి మధ్యకు చేరారు. ఈ క్రమంలో ఢిల్లీ నుంచి చండీగఢ్ వరకు ప్రయాణించారు. దేశవ్యాప్తంగా సుమారు 90 లక్షల మంది లారీ డ్రైవర్లు ఉన్నారు. వారికి ఆయా సమస్యలు ఉన్నాయి. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ వారి 'మన్‌కీ బాత్' అన్నారు అని కాంగ్రెస్ పార్టీ ట్వీట్ చేసింది. లారీ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించేందుకు సాధ్యమైనంత మేర కృషి చేస్తానని రాహులన హామీ ఇచ్చినట్లు సమా చారం. తన తల్లి సోనియా గాంధీని కలిసేందుకు సిమ్లా వెళుతుండగా, ట్రక్కు డ్రైవర్ల సమస్యలు వినేందుకు ఈ ప్రయాణం చేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

# సిసోడియాను లాక్కెళ్లిన పోలీసులు

**న్యూఢిల్లీ, మే 23:** మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాతో పోలీసులు దారుణంగా ప్రవర్తిస్తున్నారని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సహా ఆమ్ ఆద్మీపార్టీ నేతలు ఆరోపించారు. ఈ మేరకు సిసోడియాను పోలీసులు లాక్కెళ్తున్నట్లుగా ఉన్న ఓ విడియోను పోస్ట్ చేసిన ఆప్, కేంద్ర ప్రభుత్వంపై తీవ్రంగా ధ్వజమెత్తింది. అసలేం జరిగిందంటే, మద్యం కుంభకోణానికి సంబంధించి మనీలాండరింగ్ కేసులో సిసోడియా కస్టడీ మంగళవారంతో ముగియడంతో ఢిల్లీ పోలీసులు ఆయన్ను మంగళవారం కోర్టులో హాజరుపర్చారు. కోర్టు గది నుంచి సిసోడియాను బయటకు తీసుకొస్తుండగా, మీడియా ఆయనను చుట్టుముట్టింది. ఢిల్లీలో ప్రభుత్వ ఉద్యోగుల నియామకాలు, బదిలీలపై నియంత్రణాధికారం ఆ రాష్ట్ర ప్రభుత్వానిదేనని ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అడ్డుకునేందుకు కేంద్రం ఆర్డినెన్స్ తీసుకొచ్చిన విషయ విదితమే. ఈ ఆర్డినెన్స్ గురించి విలేకరులు సిసోడియాను అడగా, మోడీజీ చాలా అహంకారిగా మారారు. ఆయనకు ప్రజాస్వామ్యంపై విశ్వాసం లేదు అని ఆప్ నేత బదులిచ్చారు. అయితే సిసోడియాను ప్రశ్నిస్తుండగా ఓ పోలీసు అధికారి, విలేకర్ల ఫోన్లను తోసేశారు. ఆ తర్వాత ఆప్ నేతపై మెడ చుట్టూ చేయి వేసి బలవంతంగా అక్కడి నుంచి లాక్కెళ్లారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలను ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు సోషల్ మీడియాలో షేర్ చేశారు. రౌస్ అవెన్యూ కోర్టులో సిసోడియాతో ఓ పోలీసు అధికారి దురుసుగా ప్రవర్తించారు. ఆయనను వెంటనే సస్పెండ్ చేయాలని అని ఢిల్లీ మంత్రి అతిషి డిమాండ్ చేశారు. ఈ విడియోపై కేజ్రీవాల్ స్పందిస్తూ, మనీశ్‌జీతో ఇలా దురుసుగా ప్రవర్తించే అధికారం పోలీసులకు ఉందా? లేదంటే ఇలా చేయమని పోలీసులనె ఎవరైనా ఆదేశిస్తున్నారా? అంటూ కేంద్రంపై పరోక్షంగా మండిపడ్డారు. అయితే ఈ ఆరోపణలను ఢిల్లీ పోలీసులు ఖండించారు. ఆయనను భద్రత కల్పించడంలో భాగంగానే పోలీసులు అలా ప్రవర్తించారు. అంతేకాకుండా నిందితులు మీడియాకు స్టేట్‌మెంట్లు ఇవ్వడం చట్టపరంగా వ్యతిరేకం అని ఢిల్లీ పోలీస్ విభాగం ట్వీట్ చేసింది.




# మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం.. ఏడుగురు మృతి

**ముంబై, మే 23:** మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. నాగ్‌పూర్- పుణె హైవేపై మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మృతి చెందగా, మరో 13 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. వివరాల్లోకి వెళితే, మహారాష్ట్రలోని బుల్దానా జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పుణె నుంచి నాగ్‌పూర్-పుణె హైవేపై మెహకర్ రూట్‌లో బస్సు వెళ్తోంది. ఎదురుగా స్పీడ్‌తో వస్తున్న ఓ ట్రక్కు ఆ బస్సును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఘటనా స్థలంలోనే ఏడుగురు మృతి చెందారు. మరో 13 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనకు సంబంధించి సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. వెంటనే గాయపడ్డవారిని సింద్‌కేదార్‌రాజా హాస్పిటల్‌లో చేర్పించారు. అయితే రెండు వాహనాలు వేగంలో ఉండడంతో బలంగా ఢీకొన్నాయి. ఈ క్రమంలో రెండు వాహనాలు తుక్కుతుక్కయ్యాయి. బస్సు, ట్రక్కుకు చెందిన గ్లాసు ప్యానల్స్ రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయాయి. దీంతో ఆ ప్రాంతం భయానకంగా మారిపోయింది.



# బెంగళూరును ముంచెత్తిన వర్షం వరదల్లో కొట్టుకుపోయిన బంగారం!

**బెంగళూరు, మే 23:** ఐటి రాజధాని బెంగళూరును అకాల వర్షాలు ముంచెత్తాయి. కర్ణాటకలో పలు ప్రాంతాల్లో కురిసిన వర్షాల కారణంగా జనజీవనం అస్తవ్యస్తమైంది. ఈ వరదల వల్ల బెంగళూరులోని ఓ బంగారం దుకాణం తీవ్రంగా నష్టపోయింది. ఆకస్మికంగా వరద నీరు దుకాణంలోకి చేరడంతో బంగారం ఆభరణాలు కొట్టుకొనిపోయాయని యజమాని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వ్యవహరించిన తీరుపై ఆగ్రహం వ్యక్తంచేశారు. బెంగళూరులోని మల్లేశ్వర్ ప్రాంతానికి చెందిన నగల దుకాణం వరదనీటిలో చిక్కుకుంది. అక్కడికి దగ్గర్లో జరుగుతున్న నిర్మాణ పనులే ఈ వరదకు కారణమని దుకాణం యజమాని ఆరోపించారు. చెత్తాచెదారం కలిసిన వరదనీరు షాపులోకి ఒక్కసారిగా పోటెత్తడంతో, అక్కడి సిబ్బంది షటర్లు మూయలేకపోయారని తెలుస్తోంది. వెంటనే మున్సిపల్ అధికారులకు ఫోన్ చేసి, సహాయం కోరాం. కానీ మాకు సహాయం చేసేందుకు వారు రాలేదు. ఆ వరదనీటిలో 80శాతం బంగారం కొట్టుకుపోయింది. దాని మొత్తం విలువ రెండుకోట్ల రూపాయల వరకు ఉంటుంది అని యజమాని వాపోయారు. ఈ అకాల వర్షాల కారణంగా కాలువలు పొంగుతున్నాయి. రహదారుల నిండా చెత్త పేరుకుపోయింది. దానిని తొలగించలేక మున్సిపల్ సిబ్బంది తీవ్ర అవస్థలు పడుతున్నారు. చెట్లు కూలిపోయాయని, వరద నీరు నిలిచిపోయిందంటూ సుమారు 600 వరకు ఫిర్యాదులు అందాయి.



# ఆసియాదేశాల్లో ప్రమాదకరస్థాయికి చేరిన వడగాడ్పులు

### గతనెలలోనే 45 డిగ్రీల సెల్సియస్‌కు చేరిన ఉష్ణోగ్రతలు

**న్యూఢిల్లీ, మే 23:** ప్రపంచంలోని దక్షిణప్రాంతం, ఆగ్నేయాసియా దేశాలు ఈసారి రికార్డుస్థాయిలో వేసవి వడగాడ్పులు ఎదుర్కొన్నాయి. ఏప్రిల నెలలోనే 40 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలను అధిగమించి నమోదయ్యాయి. బంగ్లాదేశ్‌లోని ఉష్ణోగ్రతలు గత 50 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా అత్యధిక స్థాయికి చేరాయి. థాయిలాండ్‌లో రికార్డు స్థాయి 45 డిగ్రీల సెల్సియస్ నమోదయింది. లావోస్‌లో 42 డిగ్రీలు అధిగమించింది. మానవాళిలో ఏర్పడిన వాతావరణ మార్పులవల్లనే ఈ వడగాడ్పులు 30 రెట్లు పెరిగాయని అధ్యయనాలు చెపుతునానయి. అంతర్జాతీయ స్తాయిలో వాతావరణ శాస్త్రవేత్తలు నిర్వహించిన అధ్యయనంలో ప్రపంచనగరాలు గతం కంటే ఏడెనిమిది డిగ్రీలు అధిక ఉష్ణోగ్రతలు ఎదుర్కొన్నట్లు తెలిపారు. ప్రపంచ వాతావరణ అధ్యయనగ్రూప్ చేసిన అధ్యయనం ఆసక్తిక అంశాలను బయటపెట్టింది. ఆగ్నేయాసియా దేశాల్లో కనీసం రెండు డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్నాయని, దీనివల్ల వాతావరణంలో అనూహ్యమార్పులు కూడా వచ్చినట్లు వెల్లడించింది. ప్రపంచస్థాయిలో ఉష్ణోగ్రతలు సగటున 1.2 డిగ్రీలు పెరిగినట్లు తేలింది. 1900సంవత్సరంనుంచి ఈ మార్పులు కనిపిస్తున్నాయన్నారు. ప్రస్తుతం కనిపిస్తున్న ఉష్ణోగ్రత సూచీలు ప్రమాదకరంగా ఉనానయి. 41 డిగ్రీల సెల్సియస్ దక్షిణాసియా, ఆగ్నేయాసియా దేశాల్లో నమోదయ్యాయి. మరింత ప్రమాదకరంగా కొన్ని దేశాల్లో 54 డిగ్రీల సెల్సియస్‌కూడా నమోదయింది. మానవాళిలో వస్తున్న వాతావరణ మార్పులు కారణంగా భారత్ బంగ్లాదేశ్‌లలో కనీసం 30శాతం ప్రభావంచూపిస్తున్నట్లు అధ్యయనకారులు తెలిపారు.

# ప్రపంచదేశాల్లో పెరుగుతున్న కరోనా కేసులు

68.90 కోట్లకు చేరుకున్న బాధితులు

66.80 లక్షలకు చేరిన మృతులు

**జెనీవా, మే 23:** ప్రపంచదేశాల్లోకరోనా మహమ్మారి ఇప్పటికీ తన ఉధృతిని కొన సాగిస్తూనే ఉంది. ప్రపంచ వ్యాప్తంగా మంగళవారం నాటికి 68.90 కోట్లమంది బాధితులు ఉంటే 68.80 లక్షలమంది చనిపోయారు. మరో 38,334 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.14 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.07 కోట్లమందివరకూ ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.92 కోట్లమంది వరకూ బాధితులుంటే వారిలో 20.59 లక్షలమందిచనిపోయారు. మరో 5843 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.52 కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.79 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.66 కోట్లమందికికరోనాసోకి వారిలో 16.32 లక్షలమందిచనిపోయారు. మరో 6254 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.25 కోట్లకుపైగా నమోదుకాగా మరో 25.18లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.73 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 15.46 లక్షలమంది చనిపోయారు. మరో 15.480 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 20.10 కోట్లకుపైగా నమోదు కాగా మరో 1.47 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.86 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.55 లక్షలమంది చనిపోయారు. మరో 10,123 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 6.64 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 8,58 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు.ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,672 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదు కాగా 4,79,249 మందిపరిస్థితి విషమంగా ఉంది. 19 ద్వీపకల్పదేశాలపరంగా చూస్తే 1.43 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 27,858 మందిచనిపోయారు. రికవరీలు 1.41కోట్లకుపైగా నమోదు కాగా 1,45,358 మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవు తున్నట్లు ఆదేశాల హెల్త్‌బులిటెన్లను బట్టి తెలుస్తోంది.

# నేపాల్‌లో మోస్ట్ వాంటెడ్ మావోయిస్ట్ అరెస్ట్

**న్యూఢిల్లీ, మే 23:** మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు నేతను ఎట్టకేలకు అరెస్ట్ చేశారు ఎన్ఐఎ అధికారులు. పోలీసులకు దొరక్కుండా ఉండేందుకు సిక్కు వ్యక్తిలా నటిస్తూ నేపాల్‌లో తలదాచుకున్న మావోయిస్టు నేత దినేష్ గోపే అరెస్టు అయ్యాడు. ఇక అంతకుముందు గోపే ఆచూకీ తెలిపిన వారికి ఎన్ఐఎ రూ.5లక్షలు, ఝార్ఖండ్ ప్రభుత్వం రూ.25 లక్షలు రివార్డు ప్రకటించాయి. వివరాల్లోకి వెళితే, మావోయిస్టు నేత దినేష్ గోపే మారు వేషంతో నేపాల్‌లో తలదాచుకుంటున్నాడు. మూడు రాష్ట్రాల్లో 100కుపైగా క్రిమినల్ కేసుల్లో ప్రమేయం ఉన్న గోపేను జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఎ అరెస్ట్ చేసింది. కాగా నిషేధిత మావోయిస్టు సంస్థకు చెందిన దినేష్ గోపే పోలీసులకు దొరక్కుండా ఉండేందుకు సిక్కు వ్యక్తిలా నటిస్తూ 13 నెలలుగా నేపాల్‌లో దాబా నడుపుతున్నాడు. అయితే ఇటీవల ఆయన జార్ఖండ్‌లోని బిజెపి నేతలకు ఫోన్ కాల్ చేయడంతో ఎన్ఐఎకు చిక్కాడు. అతడి ఫోన్‌కాల్‌ను ట్రేస్ చేసిన అధికారులు, గోపే నేపాల్‌లో ఉన్నట్లు గుర్తించారు. దీంతో రంగంలోకి దిగిన అధికారులు ఎంతో చాకచక్యంగా గోపేను అరెస్టు చేశారు. ఇదిలా ఉండగా, గతేడాది జార్ఖండ్‌లోని వెస్ట్ సింగ్‌భమ్‌లో గోపే నేతృత్వంలోని పీపుల్స్ లిబరేషన్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పిఎల్ఎఫ్ఐ) సభ్యులకు, భద్రతా దళాలకు మధ్య ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్ నుంచి గోపే చాకచక్యంగా తప్పించుకున్నాడు. ఆ తర్వాత నేపాల్ పారిపోయి అంతర్జాతీయ సరిహద్దులోని బిరత్ నగర్‌లో దాబా నడుపుతున్నాడు. అయితే నిరుద్యోగులైన యువకులకు ఆయుధాల వాడకంలో శిక్షణ ఇవ్వడంతో పాటు మోటార్ బైక్స్ ఇచ్చి హింసాత్మక సంఘటనల్లో పాల్గొనేలా చేశాడు దినేష్ గోపే.



# ఒక్కరోజులో కరోనా కేసులు 404, మృతులు ముగ్గురు దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,87,339

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే23:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 404 కేసులు నమోదయ్యాయి. మృతి ముగ్గురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,87,339కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44, 48,392మంది కోలుకోగా 7104మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,843 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,68,913కి చేరగా,80,19, 877మంది వరకు కోలుకున్నారు. 1,48, 549మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,05,171కి చేరింది.అందులో 68,30,595మంది కోలుకున్నారు. 71,917మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40, 88,130కి చేరింది.అందులో 40,47, 584 మంది కోలుకున్నారు.

# రాప్తాడు ప్రజలు నన్ను గుండెల్లో పెట్టుకున్నారు

## – వలంటీర్ల వ్యవస్థ గురించి స్వయంగా ప్రధానమంత్రే కితాబిచ్చారు

## – రాప్తాడులో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**అనంతపురం, మే 23 ప్రభాతవార్త బ్యూరో** రాప్తాడు నియోజకవర్గ ప్రజలు నన్ను గుండెల్లో పెట్టుకున్నారని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాప్తాడు, అనంతపురం రూరల్ పాపంపేటలో వాలెంటీర్ల సన్మాన కార్యక్రమాల్లో జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన ఈ రోజుకు నాలుగేళ్లయింది. నియోజకవర ప్రజలందరికీ రుణపడి ఉంటా, వాలెంటీర్ల వ్యవస్థ సక్సస్ గురించి స్వయంగా ప్రధాన మంత్రి నరేంద్రమోదీనే ముఖ్యమంత్రుల సమావేశంలో మాట్లాడి దేశానికి ఆదర్శమైన వ్యవస్థ అంటూ కొనియాడారు. ఈ వ్యవస్థ ఉండడం వల్లే రాష్ట్రంలో కరోనాను సక్సెస్ ఫుల్‌గా ఎదుర్కోగలిగాం, ప్రజా సంపద ఆరోజు (చంద్రబాబు హయాంలో) లూటీ అయితే ఈ రోజు జగనన్న పంచుతున్నారన్నారు. ఒక మనసున్న మారాజు ముఖ్యమంత్రి అయితే ప్రజలను ఎలా చూసుకుంటారనేది ఈ రోజు ప్రపంచానికి తెలిసింది.



ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

జూన్ 6న తోపుదుర్తి మహిళా సహకార డెయిరీ ప్రారంభం :

.తోపుదుర్తి మహిళ్యా సహకార డెయిరీ జూన్ 6న ప్రారంభిస్తున్నాం, తల్లిపాలంత శ్రేష్టమైన పాలను మనం మార్కెట్‌కు ఇవ్వబోతున్నాం. అందు కోసమే మన బ్రాండ్ అమ్మ అని పేరు పెట్టాం. మహిళా పాడి రైతులు పడుతున్న కష్టానికి తగ్గ ఫలితం దక్కాలని చేస్తున్న ఈ ప్రభుత్వానికి జిల్లాలోని వాలెంటీర్లందరూ తోడ్పాటునందించాలని కోరుతున్నా..

చంద్రబాబులా నేను మాట తప్ప లేదు :

చంద్రబాబునాయుడులా రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట తప్పలేదు. ఆయన ఇచ్చిన మేనిఫెస్టోను వెబ్‌సైట్‌లో లేకుండా చేశారు. నేను రాప్తాడు నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా, పేరూరు డ్యాంకు నీళ్లు తీసుకుని వస్తానని చెప్పి నిలబెట్టుకున్నా అన్నారు.

నియోజకవర్గంలో ప్రతిపక్షం లేదు :

దురదృష్ట వశాత్తు నియోజకవర్గంలో ప్రతిపక్షంలో లేదు. ప్రతిపక్షం పని చేయడం లేదు, ఎందుకంటే గత ప్రభుత్వంలో అందినకాటికి దోచుకుని వెళ్లిపోయారన్నారు.

ఇంటింటికీ పిఏబిఆర్ నీరు :

కక్కపల్లి కాలనీ, పాపంపేట, అక్కంపల్లి, కురుగుంట, రాచానపల్లి పంచాయితీల్లో ప్రతి ఇంటికీ పిఏబిఆర్ నుంచి తాగునీటిని అందిస్తాం. ఇప్పటికే టెండర్లు కూడా పిలిచారు. జలజీవన్ మిషన్ కింద పిఏబిఆర్ నుంచి ఆత్మకూరు రూ.38 కోట్లతో టెండర్లు పిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, వైస్ ఎంపిపిలు, సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు, మండల నాయకులు, కార్యకర్తలు, వాలెంటీర్లు, సచివాలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

# రాహుకేతుదోష నివారణ పూజలకు ఎనలేని ప్రాధాన్యత

# విదేశాల నుండి తరలివస్తున్న భక్తులు



**శ్రీకాళహస్తి,మే 23 ప్రభాతవార్త :** దక్షిణ భారత దేశంలో పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి. మంగళవారం ఆలయం భక్తులతో కిట కిట లాడింది. మంగళవారం అయినా భక్తుల సంఖ్య తగ్గటం లేదు. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలకు రద్దీ తగ్గటం లేదు. మంగళవారం అయినా 5వేల పూజలు జరగటం గమనించదగ్గ విషయం. ఓ వైపు ఎండలు దడపుట్టిస్తున్నా లెక్క చేయక హాజరయ్యారు. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పూజల కోసం దేశ విదేశాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు. దాంతో రద్దీ చోటు చేసుకుంది. శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం ఇక్కడ నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజల కోసం భక్తులు నిరీక్షించారు. ఉదయం నుంచి ఆలయంలోనూ, పట్టణంలో భక్తుల రద్దీ చోటు చేసుకుంది. దేవస్థానం అందించిన సమాచారం మేరకు మంగళవారం కూడా సుమారు 25వేల మంది దర్శనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఆలయంలో రద్దీ పెరుగుతుందని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇఓ వికెసాగర్‌బాబులు వివరించారు. ముఖ్యంగా ఆలయంలో నిర్వహించే అభిషేకాలకు రద్దీ చోటు చేసుకుంది. ప్రత్యేకదర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసి ప్రవేశించిన వారు 1904 మంది కాగా రాహుకేతుదోష నివారణ పూజలు సుమారు ఐదువేల మంది జరిపించుకున్నారు. అభిషేకాలకు రద్దీ ఏర్పడింది. 84 మంది అభిషేకాలు జరిపించుకోగా మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రభిషేకాలు 29 జరిగాయి. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం యువ నాయకుడైన చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు భక్తులకు ఉక్కపోత లేకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకున్నారు. ఒక్కొక్క క్యూలైన్‌కు ఒక్కొక్క కూలర్‌ను ఏర్పాటు చేసారు. అలాగే స్వామి అమ్మవార్ల గర్భగుడి లో ఎసిలు బాగా పని చేసే విధంగా చర్యలు తీసుకున్నారు. ఇక దళారుల ఆటకట్టించుటకు ఇటు ధర్మకర్తల మండలి అటు అధికారులు ఎన్నో కట్టుదిట్టమైన చర్యలు తీసుకకుంటున్నా, ఆచరణలో అమలు జరగటం లేదు.

రాహుకేతు పూజలకు నిరీక్షణ: మంగళవారం ఉదయం నుంచి ఎండలను సైతం లెక్క చేయక రాహుకాల సమయంలో పూజలు చేయించుకొవటానికి వచ్చిన భక్తులు ఎండలను లెక్క చేయలేదు. పూజలకు హాజరయ్యారు..ఈ మేరకు ఏర్పాట్లు చేశామని ఇఓ సాగర్‌బాబు వివరించారు. ప్రతి రోజూ కనీసం 20వేలు తగ్గటం లేదు. దాంతో ఆలయ ఆదాయం గణనీయంగా పెరుగుతుంది. రాత్రి వేళల్లో శ్రీకాళహస్తికి వస్తున్న భక్తులు గదులు దొరక్క రాజగోపురం పక్కన గతంలో స్టేట్‌బ్యాంక్‌ఆఫ్ ఇండియా బ్యాంకు భవనాలు ఉన్న ప్రాంతాలను ఖాళీ చేసారు. ఇక్కడ కనీసం పందిళ్లు వేయించినా భక్తులు కూర్చొటానికి అలాగే రాత్రి వేళల్లో కునుకు తీయటానికి ఉపయోగంగా ఉంటుందని భావిస్తున్నారు. మండువేసవిలో సెగలు కక్కుతున్న తరుణంలో చక్కటి గాలి వచ్చే ప్రాంతంలో కనీసం పందిళ్ళు ఏర్పాటు చేస్తే భక్తులకు ఉపయోగకరంగా ఉంటుందనే అభిప్రాయం ఉంది.

## తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే సివిల్స్‌లో ఆలిండియా ర్యాంకు

### - తిరుపతి వాసి పవన్‌దత్తాకు 22వ ర్యాంకు



**తిరుపతి,మే 23ప్రభాత వార్తప్రతినిధి:** తొలినుంచి చదువుపట్ల ఆసక్తి.. ..తల్లిదండ్రుల ప్రోత్సాహం కలసి తనను ఈ స్థాయికి తీసుకు వచ్చిందని సివిల్స్‌లో ఆఃల భారత స్థాయిలో 22వ ర్యాంకు వచ్చిన తిరుపతి జిల్లాకు చెందిన పవన్‌దత్తా తెలిపారు. తండ్రి వెంకటేశ్వర్లు వృత్తిరీత్యా ఎల్ఐసిలో ఉద్యోగం చేస్తూ అన్నమయ్యజిల్లా రాజంపేట కార్యాలయంలో పనిచేస్తున్నాడు, తల్లి ఉపాధ్యాయురాలు. వీరి కుటుంబం రైల్వేకోడూరులో కాపురముంటున్నారు. చిన్నవయస్సు నుంచి చదువు పట్ల ఎంతో శ్రద్ధగా ఉండే పవన్‌దత్తా స్థానికంగానే చదువుకున్నాడు. తిరుపతి ఎస్వీవైద్యకళాశాలలో ఎంబిబిఎస్ పూర్తిచేశాడు. వృత్తిరీత్యా వైద్యవృత్తిలో స్థిరపడాల్సి ఉన్నా తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఉన్నతస్థాయిలో సివిల్స్‌కు తర్ఫీదుపొంది పరీక్షలు రాశాడు. తెలంగాణా హైదరాబాద్‌లోని సిఎస్‌బి ఐఎఎస్ ఆకాడమీలో శిక్షణ తీసుకున్నాడు. మాక్ ఇంట ర్వ్యూలకు హాజరయ్యాడు. కాగా మంగళవారం విడుదల చేసిన సివిల్స్ పరీక్షా ఫలితాల్లో మొదటి ప్రయత్నంలోనే 22వ ర్యాంకు రావడంతో ఆకుటుంబం ఆనందంతో నిండి పోయింది. బుధవారం ఉదయం పవన్‌దత్తా తిరుపతికి చేరుకుంటారని కుటుంబసభ్యుల సమాచారం.

## సివిల్స్‌లో 270 ర్యాంకు సాధించిన ఉమామహేశ్వరరెడ్డి



**అనంతపురం, మే 23 ప్రభాతవార్త బ్యూరో** కదిరికి చెందిన బొల్లం ఉమామహేశ్వర్ రెడ్డి యుపిపి యస్సీలో 270 ర్యాంకు సాధించారు. వీరి తండ్రి రాజశేఖర్‌రెడ్డి గర్ల్స్ జూనియర్ కాలేజీలో లెక్చరర్‌గా పనిచేశారు. తల్లి పద్మావతి గవర్నమెంట్ హై స్కూల్‌లో ఫిజికల్ సైన్స్ అసిస్టెంట్‌గా పని చేశారు. 2016లో హైదరాబాద్‌లో ఐఐటిలో బీటెక్ పూర్తి చేశారు. కుటాగుళ్ల మున్సిపల్ పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న ధర్మారెడ్డి సమీప బంధువు.



## కావలి డిఎస్పీని సస్పెండ్ చేయాలంటూ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ఫిర్యాదు చేసిన బిజెపి నేతలు

**విజయవాడ,వే23,ప్రభాతవార్త ప్రతినిధి:** నెల్లూరు జిల్లా కావలి సీఎం జగన్ పర్యటన సందర్భంగా వినతి పత్రం ఇచ్చేందుకు వచ్చిన తమ పార్టీ నాయకుడు మొగిరాల సురేష్‌పై అక డి డీఎస్పీ వెంకటరమణ ప్రవర్తన సహించరానిదని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు వా ్యఖ్యానించారు. ఆయనను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్‌కు ఫిర్యాదు చేసామన్నారు. మంగళవారం రాజ్‌భవన్ వెలుపుల మీడియాతో ఆయన మాట్లాడుతూ తాము గవర్నర్ కలిసి బయటకు వచ్చినట్లు సోము వీర్రాజు వివరించారు. మొగిరాల సురేష్‌పై దాడికి సంబంధించిన అరాచక దృశ్యాన్ని గవర్నర్‌కు వినతి పత్రంతో పాటు అందించామన్నారు. ఈ ఘటనపై ఇప్పటికే డీజీపీ, జాతీయ బీసీ కమీషర్, మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కావలి పోలీసుల తీరును గవర్నర్‌కు వివరించామన్నారు. వెంటనే డీఎస్పీని సస్పెండ్ చేయాలని కోరామన్నారు. ఆయనకు మొత్తం ఉదాంతంపై వినతిపత్రం అందించామన్నారు.

# వైఎస్సార్సీ పాలకులను తరిమికొట్టాలి

### వివేకా హత్యకేసులో దోషులను శిక్షించాలి - మినీ మహానాడులో మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు



**గుంటూరు-ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వైకాపా పాలనను తరిమికొట్టాలని మాజీ మంత్రి, వేమూరు తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి నక్కా ఆనంద్‌బాబు అన్నారు. మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా జరిగిన మినీమహానాడులో ఆయన మాట్లాడారు. వివేకా హత్యకేసులోని దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రికి లేని ఆస్తులు సీఎం జగన్‌కే ఉన్నాయన్నారు. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని లక్షకోట్లు దొచుకుని 16నెలలు జైల్లో ఉండి వచ్చిన జగన్ ముఖ్యమంత్రిగా ఉండటం రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యమన్నారు. సంక్షేమ పథకాల పేరుతో 10లక్షల కోట్లు అప్పులు చేసి సగానికిపైగా దోచుకున్న వ్యక్తి జగన్ అని విమర్శించారు. అమరావతి రాజధానిగా ఉంటుందని నాడు మాయమాటలు చెప్పి నేడు మూడుముక్కలాట ఆడుతున్నారన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా 175 నియోజకవర్గాల్లో టీడీపీ జెండా రెపరెపలాడటం ఖాయమన్నారు. రాష్ట్ర పునర్నిర్మానం జరగాలంటే చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. నాడు తెలుగుదేశంపార్టీ అమలు చేసిన సంక్షేమ పథకాలనే నేడు పేర్లు మార్చి ఈ ప్రభుత్వాలు అందచేస్తున్నాయన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ జెండా ఏగురవేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిని చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన చెప్పారు.

# ప్రగతి పథంలో పరుగులు పెడుతున్న రాష్ట్రం

### పాలక పక్షంపై ప్రజల్లో మున్నెన్నడూ లేనంత అనుకూల దృష్టి : ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం మే 23, ప్రభాతవార్త** సరిగ్గా నాలుగేళ్ల క్రితం 2019 మే నెల 23న ఆంధ్రప్రదేశ్ 15వ శాసనసభ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తెలుగునాట మున్నెన్నడూ కనీవినీ ఎరగని రీతిలో బ్రహ్మాండమైన మెజారిటీతో విజయం సాధించింది. రాష్ట్ర విభజన జరిగిన ఐదేళ్లకు జరిగిన ఈ ఎన్నికల్లో మొత్తం 175 స్థానాలకు గాను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకు 151 సీట్లు లభించాయి. నాటి పాలకపక్షం ప్రస్తుత ప్రధాన ప్రతిపక్షం అయిన తెలుగుదేశం పార్టీకి కేవలం 23 సీట్లు దక్కాయి. వైఎస్సార్సీపీకి 49.95 శాతం ఓట్లు రాగా, టీడీపీ కేవలం 39.26 శాతం ఓట్లతో సరిపెట్టుకుంది. ఐదేళ్లు రాష్ట్రాన్ని పరిపాలించిన ఒక రాజకీయపక్షం పది శాతం ఓట్ల తేడాతో ఓడిపోవడం మరిచిపోలేని పరిణామం మరుసటి రోజు మే 24న కొత్త శాసనసభ ఏరా ్పటయింది 2019 మార్చి 10న ఎన్నికల తేదీల ప్రకటనతో ఎన్నికల సంఘం ప్రారంభించిన ఈ ఎన్నికల ప్రక్రియ మే 24న కొత్త అసెంబ్లీ ఏర్పాటయినటు ్ట ప్రకటించడంతో ముగిసింది. ఏపీ చరిత్రలో ఒక పాలకపార్టీ ఇంత ఘోరంగా ఓడిపోవడం అంతకు ముందు 2014 మే స్వల్ప శాతం ఓట్ల తేడాతో ఓడిపోయిన ప్రతిపక్షం భారీ విజయం నమోదు చేసుకోవడం అదే మొదటిసారి 2019 ఏప్రిల్ మే ఎన్నికలకు ఏడాది ముందు నాటికి అప్పటి తెలుగుదేశం సర్కారు కనీవినీ ఎరగని ప్రజావ్యతిరేకత ఎదుర్కొంది. ఓటర్ల జాబితాలను అనుకూలంగా మార్చుకోవడానికి చేసిన అక్రమాలు వెలుగులోకి రావడం వంటి అనేక అనుకూల పరిణామాలు టీడీపీని చుట్టుముట్టాయి. అన్ని సర్వేలూ పాలకపక్షం ఓడిపోతుందని జోస్యం పలికాయి. అప్పటికి నాలుగేళ్లు కొత్త రాష్ట్రాన్ని పరిపాలించిన టీడీపీ ఎంత గందరగోళ పరిస్థితుల్లో చిక్కుకుందంటే 2019 పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికల ముందు హడావిడిగా జాతీయ పక్షం బీజేపీతో ఉన్న స్నేహబంధాన్ని తెంపుకుంది. కేంద్రంలో నాలుగేళ్లుగా సంకీర్ణ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న పార్టీ ఒక్కసారిగా బీజేపీకి రాజకీయ శత్రువుగా మారింది. ఐదేళ్ల క్రితం బెంగళూరు కుమారస్వామి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో టీడీపీ నేత మారిన టీడీపీ రాజకీయ వైఖరికి అనుగుణంగా ఈ పార్టీ నేత ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు సరిగ్గా ఐదేళ్ల క్రితం 2018 మే 23న కర్ణాటక రాజధాని బెంగళూరులో జరిగిన జేడీఎస్ కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వం ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయ్యారు. జేడీఎస నేత హ ఎచ్ డీ కుమారస్వామి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసినప్పుడు

ఈ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ ఇంకా ఇతర ప్రతిపక్షాలతో కలిసి ఆయన గ్రూపు ఫోటోలో కనిపించారు. ఇలాంటి రాజకీయ జిమిక్కులు ఏపీ కూడా ఏడాది తర్వాత 2019 వేసవిలో జరిగిన ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ ఘోర పరాజయాన్ని ఆపలేకపోయాయి. నాలుగేళ్ల నాటి ఏపీ పాలకపోం దీనస్థితి, ప్రజలు భరించలేని ఇబ్బందులతో పోలి చ్తే రాష్ట్రంలో ఇప్పటి పాలకపక్షం వైఎస్సార్సీపీ ప్రభుత్వ జనరంజక పాలన నిరాటంకంగా సాగుతోంది. సాధారణంగా తెలుగునాట నాలుగేళ్లకే ఏ పాలకపక్షం పైనైనా ప్రజల్లో వ్యతిరేకత కొట్టోచ్చినట్లు కనిపిస్తుంది అలాంటిది సంక్షోభ సమయాల్లో మామూలు పరిస్థితిల్లో కూడా జన సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలు ఆదుకుంటూ వారి ఆశలకు అంచనాలకు అనుగుణంగా వైఎసాసర్సీపీ సర్కార్ నడుస్తూ అత్యధిక ప్రజామోదంతో ముందుకు సాగుతోంది.

ఏడాదిలో 2024లో జరగనున్న ఆంధ్రప్రదేశ్ 16వ శాసనసభ ఎన్నికల్లో మరో చరిత్రాత్మక విజయం నమోదు చేయడానికి వైఎస్సార్ కాంగ్రెస్ ఉత్సాహంతో ఉరకలు పెడుతోంది. నిరంతరం ప్రజా సంక్షేమామే లక్ష్యంగా అన్ని రకాల బడుగు బలమీన వర్గాలకు అనేక నగదు బదిలీ పథకాలతో బాసటగా నిలుస్తూ

ఏపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఈ నాలుగేళ్లలో ఏపీలో వచ్చిన సానుకూల మార్పులు ప్రజలను వైఎస్సార్సీపీని వరుసగా రెండోసారి గెలిపించాలనే దిశగా నడిపిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో జనంలో ఇంతటి పాలక లేదా రాష్ట్ర ప్రభుత్వ అనుకూల మానసిక స్థితి ఉండడం ఇదే మొదటిసారి.

# విద్యుత్ ఛార్జీలు పెంచటం దారుణం

### టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, మే 23, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ సంక్షోభం నెలకుందని, విద్యుత్ ఛార్జీలతోపాటు విద్యుత్ కోతలు కూడా పెంచటం దారుణమని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆగ్రహం వ్యక్తంచేశారు. టిడిపి ఆదేశాలతో సోమవారం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన విద్యుత్ ఛార్జీల పెంపు, విద్యుత్ కోతలపై నిరసన కార్యక్రమాన్ని ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలోని విద్యుత్ సబ్-స్టేషన్ వద్ద పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలతో రాజగోపాల్ నిరసన వ్యక్తంచేశారు. నాలుగేండ్ల పాలనలో ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పరిపాలనపై రాజగోపాల్ ధ్వజమెత్తారు. చంద్రబాబు పాలనలో విద్యుత్ ఛార్జీలు పెంచలేదని, కోతలు కూడా లేవని, పెంచిన విద్యుత్ సామర్థ్యంతో ఇర రాష్ట్రాలకు విద్యుత్‌ను అమ్మే స్థాయికి తేవటం జరిగిందన్నారు. జగన్మోహనరెడ్డి పాలనలో ఒక్క యూనిట్ అదనపు విద్యుత్ విద్యుత్ ఉత్పత్తి సామర్ధ్యం పెంచింది లేదని విమర్శించారు. జగన్మోహనరెడ్డి విద్యుత్ బాదుడు రూ.57 వేల కోట్లకు చేరుకుందన్నారు. 2014లో 22.5 మి.యూనిట్లలోటుతో నవ్యాంధ్రప్రదేశ్ ప్రస్తానం మొదలుకాగా 2014 నుండి 2018 నాటికి చంద్రబాబు హయాంలో 9.529 మెగావాట్ల సామర్థ్యాన్ని 19.080 మెగావాట్లకు పెంచి మిగులు విద్యుత్‌ను ఇచ్చారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావటంతోనే విద్యుత్ కాంట్రాక్టర్లలో నెలకున్న అవినీతిని బయటపెట్టి నిందితులను కఠినంగా శిక్షించి ప్రజలకు నాణ్యమైన విద్యుత్తును ఎటువంటి భారం పడకుండా అందిస్తామని అన్నారు. కాగా ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు మేకా వెంకటేశ్వర్లు, కట్టా వెంకటనరసింహారావు, గింజుపల్లి రమేష్, కానూరి కిషోర్‌బాబు, కౌన్సిలర్లు నకిరికంటి వెంకట్, పేరం సైదేశ్వరరావు, గొట్టి నాగరాజు, షేక్ అన్వర్, షేక్ మదార్, మారేపల్లి శౌరి, బి బాలాజీసింగ్, ఎం కోటేశ్వరరావు, మహ్మద్ జమీర్, కేళీ నాగేశ్వరరావు, సిమ్మసర్తి వెంకటేశ్వర్లు, గంజి కొండ, పితాని నాథ్, మల్లె కనకరాజు,



గంజనబోయిన శ్రీను, గుగ్గిళ్ళ శివ, రామకృష్ణ తదితరులుపాల్గొన్నారు. గుంటూరులో ఈనెల 20, 21 తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయి పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభతో పతకాలు సాధించిన జగ్గయ్యపేట క్రీడాకారులను రాజగోపాల్ అభినందించారు. అన్నెపాక నవీన్, గొట్టే సురేష్ పలు స్వర్ణ, రజిత పతకాలు కొల్లగొట్టి జగ్గయ్యపేట ఖ్యాతిని ఇనుమడింపజేశారని ప్రశంసించారు. జిమ్ కోచ్ దినేష్, కొఓండలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో రాజగోపాల్ చేపట్టిన అన్న క్యాంటీన్ మంగళవారం నాటికి 323 రోజులకు చేరుకుంది. మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు అల్లుడు నరేంద్రల మురళి ప్రవీణ్ పేరుతో ఏర్పాటుచేసిన ఈశిబిరంలో 764 మందికి అన్నప్రసాదం పంపిణీచేశారు.

# ప్రకృతి శాంతికి విరాట్‌పర్వపారాయణాలు

**ఇంద్రకీలాద్రి, మే 23, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామలేశ్వర స్వామివార్ల దేవస్థానంలో ఎండ తీవ్రత తగ్గి ప్రకృతి చల్లబడాలని సంకల్పిస్తూ దేవస్థానం నందు రెండవరోజు మంగళవారం దేవస్థానంలో ఆలయ వేద పండితులు, అర్చక స్వాములచే విరాట్‌పర్వము పారాయణ, వరుణ జపాలు, రుద్ర పారాయణలు నిర్వహి స్తున్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు పాల్గొన్న తదుపరి ఆలయ పర్యవేక్షణలో పాల్గొని గోవుకు గ్రాసం అందించారు. అలాగే శ్రీ మల్లేశ్వర స్వామి వారి ఆలయ పునఃర్నిర్మాణ పనులను దేవదాయ శాఖ స్థపతి శ్రీ పరమేశ్వరప్ప పరిశీలించారు. ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమ రాంబ, ఈఈ కెవిఎస్ కోటేశ్వరరావు మాట్లాడుతూ ఆలయ శ్లాబు పనులు పూర్తయ్యా యని, శిఖరం పనులు జరుగుతు న్నాయని స్థపతికి తెలిపారు.



ఆలయ ప్లాన్ పరిశీలిస్తున్న ఎండోమెంట్ స్థపతి

కార్యక్రమంలో వీరితో పాటు ఆలయ స్థానా చార్యులు శ్రీ విష్ణుభట్ల శివప్రసాద శర్మ, సాంకేతిక సిబ్బందితో పాటు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బెట్టింగ్ డబ్బుల విషయమై ఘర్షణ

### కొడవళ్లతో దాడులు - ఒకరికి తీవ్రగాయాలు - నాలుగు బైకులు ధ్వంసం చేసిన బాధితుని బంధువులు - ఇరువర్గాలపై కేసులు నమోదు

**పులివెందుల, మే 23, ప్రభాతవార్త :** పులివెందులలో బెట్టింగ్ డబ్బుల కోసం జరిగిన ఘర్షణలో వినోద్ అనే యువకునికి తీవ్ర గాయాలయ్యాయి. మణి అనే వ్యక్తికి స్వల్పగాయాలయ్యాయి. వినోద్ గాయాలపాలవడంతో అతని బంధువులు దాడిచేసిన రత్నాకర్ ఇంటిపై దాడి చేసి ఇంటిలోని సామాన్లను ధ్వంసం చేయడంతో పాటు రాయల్ ఎన్‌ఫీల్డ్, స్కూటీ, మరో రెండు ద్విచక్రవాహనాలకు అగ్నిపెట్టి ధ్వంసం చేశారు. మొత్తం నాలుగు ద్విచక్రవాహనాలు ధ్వంసం అయ్యాయి. వివరాల్లోకి వెళ్తే.. నగరిగుట్ట ఎస్సీ కాలనీలో నివసిస్తున్న రత్నాకర్ అలియాస్ గుల్లోడు, అదే ప్రాంతంలో నివసిస్తున్న వినోద్ అనే వ్యక్తికి రూ.30వేలు ఇవ్వాల్సి ఉండగా ఆ డబ్బులు ఇవ్వాలని రత్నాకర్ ఇంటికి వెళ్లి వినోద్, అతని స్నేహితులు అడిగారు. రత్నాకర్, వినోద్‌ల మధ్య వాదనలు జరగడంతో ఇరువురు ఘర్షణ పడ్డారు. అదే సమయంలో ఇంటిలో ఉన్న రత్నాకర్ మిత్రుడు మణి కలిసి కొడవలితో వినోద్‌పై దాడి చేసి భుజంపై నరకగా వినోద్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఇదే ఘటనలో మని తలకు గాయాలయ్యాయి. వినోద్‌ను ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలింగా మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్‌కు తరలించారు. వైద్యులు సూచించడంతో అక్కడికి తీసుకువెళ్లారు. వినోద్ బంధు, మిత్రులు రత్నాకర్ ఇంటిపై దాడిచేసి ఇంటిలో ఉన్న వస్తువులు ధ్వంసం చేయడమే కాకుండా బయట ఉన్న రత్నాకర్ ద్విచక్రవాహనానికి నిప్పు పెట్టారు. అయితే చుట్టుపక్కల వారు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే పోలీసులు అక్కడికి చేరుకోవడంతో నిందితులు పరారయ్యారు. రత్నాకర్ ఇంటిపై దాడి చేసే సమయంలో అక్కడికి చేరుకున్న మొబైల్ పార్టీ పోలీసులు ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నారు. సంఘటనా స్థలానికి ఎస్సై హుసేన్ చేరుకుని విషయాలపై ఆరా తీశారు. అలాగే రత్నాకర్ దేని అనుచరుడు అని, దేనీ అండదండలతోనే వినోద్‌ను కొడవలితో దాడి చేసి నరికాడన్న భావంతో దేని ఇంటిని కూడా వినోద్ బంధువులు ధ్వంసం చేశారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## 'నీతి ఆయోగ్' సహకారంపై సమీక్ష జరిపిన సిఎం జగన్

# గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంపై ఉన్నతాధికారులతో చర్చలు

**విజయవాడ,మే23, ప్రభాతవార్తప్రతినిధి:** నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో చర్చించనున్న అంశాలపై ఏపీ సీఎం జగన్ సమీక్షించారు. ఈ నెల 27న కేంద్రం నీతిఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం ఢిల్లీలో నిర్వహిస్తుంది. ఈ సమావేశానికి సీఎం జగన్ రాష్ట్రం తరపున హాజరవుతారు. ఈ సందర్భంగా ఆయన తన క్యాంపు కార్యాలంలో అధికారులతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. నీతి ఆయోగ్ సమావేశంలో ప్రస్తావించాల్సిన అంశాలు, రాష్ట్రానికి ఎటువంటి సహాయ సహకారాలు అవసరం తదితరంశాలపై సీఎం జగన్ అధికారులతో చర్చించారు. వికాస్‌భారత్, ఎంఎస్ఎంఈలు, మౌలిక సదుపాయాలు- పెట్టుబడులు, వ్యాపార వర్గాలకు సులభతరమైన విధానాలు, మహిళాసాధికారత, ఆరోగ్యం, పౌష్టికాహారం, నైపుణ్యాభివృద్ధి, గతిశక్తి ఏరియా డెవలప్‌మెంట్, సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై నీతి ఆయోగ్ పాలక మండలిలో కీలక చర్చ జరుగుతుంది. ఈ చర్చలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమాభివృద్ధిలోను వివిధ అంశాల్లో సాధించిన ప్రగతిని వివరించడంతో పాటు కేంద్రం నుంచి సహాయాన్ని కోరుతుంది. అదేలా ఉండాలనే అంశంపై సీఎం జగన్ అధికారుల నుంచి సూచనలు తీసుకున్నారు. ఆయా అంశాలకు సంబంధించి నివేదికను రూపొందించాలని ఆదేశించారు. 104 వాహనాల ద్వారా ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, విలేజీ క్లినిక్‌ల మధ్య అనుసంధానం ద్వారా కార్యక్రమం ఎలా విజయవంతగా సాగుతుంది గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో చర్చిస్తారు. ఫ్యామిలీ డాక్టర్, ఎన్‌సీడీఎస్‌ల నియంత్రణ, ఆరోగ్యశ్రీ ఆస్పత్రుల్లో నాడు, నేడు, తల్లులు, పిల్లలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ , ఆస్పత్రుల్లో సరిపడా సిబ్బందిని నియమించడం తదితరంశాలు, ఆరోగ్యం, పౌష్టికాహారం రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన చారిత్రాత్మక మార్పులను నీతి ఆయోగ్ వేదికపై రాష్ట్ర ప్రభుత్వం గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో వివరించనున్నది, నీతి ఆయోగ్ పాలక మండలి సమావేశంలో ప్రస్తావించాల్సిన అంశాలపై అధికారులతో సమీక్ష సందర్భంగా ముఖ్యమంత్రి కీలకాదేశాలు ఇచ్చారు. ఈ సమావేశానికి సీఎస్ జవహర్‌రెడ్డి, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ స్పెషల్ సీఎస్ వై. శ్రీలక్ష్మి వ్యవసాయ, సహకార శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, వైద్య ఆరోగ్యశాఖ స్పెషల్ సీఎస్ ఎం తిరుమల కృష్ణబాబు, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జె. శ్యామలరావు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ పి, కోటేశ్వరరావు, ఏపీఐఐసీ ఎండీ ప్రవీణ్‌కుమార్, ఐటీశాఖ కార్యదర్శి కోన శశిధర్, వైద్య కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్ జె.నివాస , స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఎండీ డాక్టర్ వినోద్‌కుమార్, సీసీఎల్ఏ సెక్రటరీ ఏఎండీ ఇంతియాజ్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి విజయసునీత ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## రాష్ట్రానికి రూ.10,460.87 కోట్లు రెవెన్యూలోటు విడుదల చేసిన కేంద్రం

**విజయవాడ,మే23,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్కు నిధుల కేటాయింపు విషయంలో కేంద్ర ప్రభుత్వం భారీ ఊరటనే ఇచ్చింది.2014-15 ఆర్థిక సంవత్సరం నాటికి ఏపీ ప్రభుత్వానికి ఉన్న రెవెన్యూలోటు మొత్తంలో రూ. 10,460.87 నిధులను మంజూరు చేసింది. ప్రత్యేక సాధారణ ఆర్థిక సాయం కింద ఈ మొత్తాన్ని మంజూరు చేసింది. కేంద్ర ఆర్థికశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మహేంద్ర చండేలియా ఇందుకు సంబంధించి ఆదేశాలను జారీచేసారు.రాష్ట్రానికి రావాల్సిన రెవెన్యూలోటు అంశంపై సీఎం జగన్ ఢిల్లీ పలు పర్యాయాలు దేశ ప్రధాని నరేంద్రమోడీకి, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్కు స్వయంగా విన్నవించుకున్నారు.రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాల అధికారులు ఈ విషయంపై తరచు సమన్వయం చేసుకుంటున్నారు.ఈ నిధులు విడుదల వుతాయా ? లేదా అనే సందిగ్ధత నెలకొంది.ఈ క్రమంలో ఇటీవల మార్చి నెలలో మాత్రం అధికారుల నుంచి వివరాలు కోరింది.2014-15 అంతకు ముందు సంవత్సరాలకు సంబంధించిన ఏ బిల్లులు పెండింగ్లో ఉన్నాయనే అంశంపై ఆరా తీసుకుంది.వాటిలో ఏ బిల్లులు ఎంత చెల్లించలేదు,మొత్తం సమాచారాన్ని తీసుకుంది. ఎట్టకేలకు ప్రధాని కార్యాలయం ఏపికి రెవెన్యూలోటు బకాయిలను విడుదల చేయాలని ఆదేశించింది.ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థికశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మహేంద్ర చండేలియా ఏపీకి రెవెన్యూలోటుకు సంబంధించిన రూ.10,460.87 నిధులను కేటాయించారు.

## ఎస్సీ రిజర్వు స్థానాలపై బిజెపి నాయకత్వం దృష్టి

**హైదరాబాద్, మే 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న ఎస్సీ రిజర్వు స్థానాలపై బిజెపి నాయకత్వం దృష్టిసారించింది. అందులో భాగంగానే బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు లాల్సింగ్ ఆర్యర్యంలో బుధవారం కీలక సమావేశం జరగనుంది. అందులో భాగంగానే త్వరలో ఎన్నికలు జరిగే అవకాశం ఉన్న ఐదు రాష్ట్రాలపై దృష్టిసారించింది. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్ఘడ్, తెలంగాణ, మిజోరాం నేతలతో కీలక సమావేశం జరగనుంది. ఢిల్లీలో జరిగే ఎస్సీ మోర్చా నేతలతో బిఎల్ సంతోష్ సమావేశం కానున్నారు. తెలంగాణా నుంచి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొప్పు భాషా హాజరు కానున్నారు. కాగా వీరు నియోజకవర్గాల వారీగా బలబలాలపై నివేదిక సమర్పించనున్నారు.

## టిపిసిసి ప్రొటోకాల్ కమిటీ పునర్వ్యవస్థీకరణ

**హైదరాబాద్, మే 23, ప్రభాతవార్త:** టిపిసిసి ప్రొటోకాల్ కమిటీని పునర్ వ్యవస్థీకరిస్తూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్రెడ్డి నియామకాలు జారీ చేశారు. ప్రొటో కాల్ కమిటీ ఛైర్మన్గా వేణుగోపాల్రావు, వైస్ ఛైర్మన్గా ఎం.ఎ.ఫహీమ్, సెక్రటరీలుగా వెంకటరెడ్డి, అజయ్కుమార్ మహేందర్, కర్నె శ్రీనివాస్, తివారి, బంగారుబాబులు నియామకం చేశారు.

## అర్ధరాత్రి జాతీయ రహదారిపై ఘోర రోడ్డుప్రమాదం

### ట్రాక్టర్ను ఢీకొన్న కారు.. ఇద్దరు దుర్మరణం



వెనుకనుండి బలంగా కారు ట్రాక్టర్ను ఢీకొట్టగా నుజ్జునుజ్జయిన కారు

**కొడిపల్లి, మే 23, ప్రభాతవార్త:** 765 డి జాతీయ రహదారిపై అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగిఉన్న ట్రాక్టర్ను వెనుక నుండి కారు బలంగా ఢీ కొనగా భార్య, కూతురు ఘటనాస్థలంలో దుర్మ రణం చెందగా.. భర్త, మరో బాలికకు తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం అంతారం గేట్వద్ద చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై శివప్రసాద్రెడ్డి, బాధితుని తమ్ముడు కథనం ప్రకారం.. మండలంలో కంచెన్పల్లికి చెందిన దుంపల మల్లేశం కుటుంబసభ్యులతో కలిసి సోమవారం రాత్రి 7.30 గంటలకు నర్సాపూర్ మండలం చిన్నచింతకుంటలో తన సమీపబంధువు ఇంట్లో శుభకార్యానికి వెళ్లి తిరిగి అర్ధరాత్రి ఎపి 29 సిసి 6975 నంబర్ గల స్విఫ్టుకారులో వస్తుండగా అంతారంగేట్ వద్ద రోడ్డు మధ్యలో ఆగి ఉన్న టిఎస్ 15 టి 0557 నంబర్ గల టాక్టర్ను వెనుకనుండి బలంగా ఢీ కొన్నదని ఎస్ఐ తెలిపారు. ఈ రోడ్డు ప్రమాదంలో మల్లేశం భార్య స్వరూప (36) కూతురు శ్రీలేఖ (13) అక్కడికక్కడే మృతి చెందగా, మల్లేశం, సమీపబంధువు లింగం కూతురు లావణలకు తీవ్ర గాయాలైనట్లు ఎస్సై తెలిపారు. ఈ రోడ్డు ప్రమాదంపై కుషన్గడ్డకు చెందిన శ్రీకాంత్ ఇచ్చిన సమాచారం మేరకు మల్లేశం బంధువులు, పోలీస్లు ఘటనా స్థలానికి చేరుకుని స్వరూప, శ్రీలేఖ మృతదేహాలను నర్సాపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించి, గాయపడిన మల్లేశం, లావణ్యను హైదరా బాద్లోని వెల్నేస్కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. బాధితుని తమ్ముడు పరమేశ్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివప్రసాద్రెడ్డి తెలిపారు.

## వేపకొమ్మ విరిగిపడి చిన్నారి మృతి

**ఐనవోలు, ప్రభాతవార్త మే 23:** వేసవి కాలం కావడంతో ఇంట్లో వేడి వస్తుందని భావించి బయట వేపచెట్టుకింద నిద్రిస్తున్న సమయంలో వేప కొమ్మ విరిగి చిన్నారి తలపై పడి హఠాత్తుగా మృతి చెందిన సంఘటన మండలంలోని నందనం గ్రామంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్సై గుగులోతు వెంకన్న, స్థానికులు తెలిపిన కథన ప్రకారం నందనం గ్రామానికి చెందిన కన్న సురేందర్ రజిత దంపతుల కుమార్తె కన్న శ్రీజ (9) వేసవికాలం కావడంతో ఇంట్లో వేడి వస్తుందని భావించిన తల్లిదండ్రులు ఇద్దరు పిల్లలతో సహా ఇంటి ముందు చల్లని గాలి కోసం వేప చెట్టు కింద నిద్రించారు. రాత్రి పదిన్నర గంటల సమయంలో ప్రమాదవశాత్తు వేప కొమ్మ విరిగి పడుతున్న క్రమంలో గ మనించిన తల్లిదండ్రులు చిన్నారిని కాపాడే ప్రయత్నం చేస్తున్న క్రమంలో చిన్నారి తలపై వేపకొమ్మ పడి హఠాత్తుగా మృతి చెందింది. కళ్ళముందే తమ గారాలపట్టి అనంత లోకాలకు వెళ్లడంతో తల్లిదండ్రులు కన్నీరు పర్యంతం అయ్యారు. మృతురాలి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## చెరకు రైతులకు తప్పని తిప్పలు

### బకాయిలు చెల్లించని ఫ్యాక్టరీలు

**హైదరాబాద్, మే 23, ప్రభాతవార్త:** అమ్మిన పంటకు డబ్బు రాక చెరకు రైతులకు తిప్పలు తప్పడం లేదు. బకాయిల కోసం రైతులు ఆందోళనలు చేసినా ఫ్యాక్టరీల యాజమాన్యం వైఖరిలో మాత్రం మార్పు రావడం లేదు. దీంతో చెరకు రైతుల పరిస్థితి అయోమయంగా తయారైంది. డబ్బు కోసం ఫ్యాక్టరీల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకునే దిక్కు లేకుండా పోయిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చెరకు పండించడం ఒక ఎత్తైతే, క్రషింగ్కు తరలించి, అమ్మిన పంటకు డబ్బు దక్కించుకోవడం మరో పెద్ద సమస్య అయింది. ప్రధానంగా రాష్ట్రంలోని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని కొత్తూర్ వద్ద నెలకొల్పిన ట్రైడెంట్ షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం బకాయిలు చెల్లించడంలో రైతులను ముప్పుతిప్పలు పెడుతోంది. ఏళ్లు బిల్లులు చెల్లింపు విషయంలో తీవ్ర జాప్యం చేస్తోంది. జహీరాబాద్ పరిసర ప్రాంతాల్లో చెరకు సాగుకు అనుకూలంగా ఉండటంతో దాదాపు రైతులందరూ దీన్ని సాగు చేసేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. జహీరాబాద్, న్యాల్కల్, ఝరాసంగం కోహీర్, మొగుడంపల్లి తదితర మండలాల్లో రైతులు దాదాపు 6 వేల హెక్టార్లకు పైగా చెరకు సాగు చేస్తున్నారు. వీరంతా ఈ ట్రైడెంట్ ఫ్యాక్టరీకే తమ పండించిన చెరకు సరఫరా చేస్తున్నారు. మార్కెట్లో ఎక్కడ ధర ఎక్కువగానే ఉన్నప్పటికీ రైతులకు మాత్రం మద్దతు ధర 3,500 రూపాయలు దాటడం లేదని చెబుతున్నారు. మరోవైపు 2022-23 సంవత్సరానికి సంబంధించి 3 లక్షల టన్నుల చెరకును క్రషింగ్ చేశారు. 2,800 మంది రైతులు తమ చెరకు పంటను క్రషింగ్కు తరలించారు. ఒక్కో టన్ను చెరకుకు 3,270 రూపాయల చొప్పున ధర చెల్లించారు. ఇందుకుగాను సంబంధిత రైతులకు మొత్తం 83.40 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉండగా, ఇప్పటి వరకు 69 కోట్ల రూపాయలను మాత్రమే పంపిణీ చేశారు. సీజను ముగిసి మూడు నెలలు కావస్తున్నా మిగిలిన మొత్తం చెల్లించకుండా ఫ్యాక్టరీ యాజమాన్యం వేధిస్తోందని పలువురు రైతులు వాపోతున్నారు.

# పంచాయతీలకు రూ.1,190 కోట్లు విడుదల

### ● మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు హర్షం



**హైదరాబాద్, మే 23, ప్రభాతవార్త:** గ్రామపంచాయతీలకు రూ.1,190 కోట్ల రూపాయలను విడుదల చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు ఆర్థిక శాఖ మంత్రి హరీశ్రావు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో భేటీ అయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామపంచాయతీలలో వివిధ పనులకు సంబంధించి నిధుల విడుదలపై చర్చించారు. రూ.1,190 కోట్లను విడుదల చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే ఆ నిధులను విడుదల చేయాలని ఆదేశించారు. నిధులు విడుదల చేయడంపై సర్పంచ్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ నిధులతో పనులు మరింత వేగంగా జరుగుతాయన్నారు. పల్లెల్లో అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఎన్ని ఇబ్బందులు ఉన్నా నిధులు విడుదల చేస్తూ అభివృద్ధిని నిరాటకంగా కొనసాగిస్తున్నారని ఆయనకు మంత్రులు హరీశ్రావు, ఎర్రబెల్లి దయాకర్రావు కృతజ్ఞతలు తెలిపారు.

### జెపిఎస్ల క్రమబద్ధీకరణ, పంచాయతీలకు నిధుల విడుదలపై సర్పంచ్ల హర్షం

జూనియర్ పంచాయతీ కార్యదర్శులు క్రమబద్దీకరణతో పాటు, గ్రామపంచాయతీలకు బకాయి నిధులను విడుదల చేయడం పట్ల తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ల సంఘం హర్షం వ్యక్తం చేసింది. సిఎం కెసిఆర్ ఇచ్చిన మాట ప్రకారం జూనియర్ పంచాయతీ కార్యదర్శులను కనికరించారని, జిపిలకు నిధుల విడుదల చేయడం వల్ల అభివృద్ధి మరింత వేగంగా జరగడానికి ఆస్కారమిచ్చారన్నారు. ఆ సంఘం ఉపాధ్యక్షులు సుర్వి యాదయ్యగౌడ్తో పాటు పలువురు నేతలు మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సిఎం కెసిఆర్, మంత్రులు కెటిఆర్, హరీష్రావు, ఎమ్మెల్సీ పల్లారాజేశ్వర్రెడ్డిలకు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా సచివాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి సందీప్కుమార్ సుల్తానియాను కలిసి సర్పంచ్లు, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు అందరికి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బూడిద రాంరెడ్డి, సర్పంచ్ల సంఘం కార్యదర్శి కొలను శ్రీనివాస్రెడ్డి, పొట్ట సత్యంగౌడ్, జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘంకు చెందిన శశిధర్, శివ, భాస్కర్, హరి, శివకుమార్లు పాల్గొన్నారు.

# 30 నుంచి రాష్ట్రంలో బిజెపి భారీ బహిరంగ సభలు

### హాజరుకానున్న ప్రధాని మోడీ, నడ్డా, అమిత్ షా

**హైదరాబాద్, మే 23, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడి తొమ్మిది సంవత్సరాల పాలనను ప్రజల్లోకి తీసుకుని వెళ్లేలా బిజెపి కార్యాచరణ చేపట్టింది. అందులో భాగంగానే మే 30వ తేదీ నుంచి జూన్ 30వ తేది వరకు భారీ స్థాయిలో బహిరంగ సభలు నిర్వహించాలని నిర్ణయించారు. అందులో భాగంగానే జన్ సంపర్క్ అభియాన్ పేరుతో దేశ వ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహించ నున్నారు. జూన్ 1వ తేది నుంచి 21వ తేది ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మూడు బహిరంగ సభలను నిర్వహించనున్నారు. అసెంబ్లీ నియోజకవర్గాలలో జరిగే సభలకు కేంద్ర మంత్రులు హాజరు కానున్నారు. జూన 21వ తేదిన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రతి మండంలో 10 ప్రాంతాలలోన నిర్వహించాలని నిర్ణఇంచారు. 22 శక్తి కేంద్రాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలు లబ్దిగిరులతో సమావేశాలు నిర్వహిస్తారు. జూన్ 23న శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా 10 లక్షల మంది బూత్ కమిటీలతో ప్రధాని మంత్రి నరేంద్రమోడి వర్చువల్గా సమావేశం కానున్నారు. జూన్ 25న ఎమర్జెన్సీ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మేధావులు, విద్యావంతులతో సమావేశాలు నిర్వహించనున్నారు. ఈనెల రోజుల్లో ఉత్తర, దక్షిణ తెలంగాణ జిల్లాల్లో నాలుగు భారీ బహిరంగ సభలు నిర్వహించేలా ప్రణాళికలను రాష్ట్ర నేతలు చేస్తున్నారు. ఈ సభలకు ప్రధానమంత్రి నరేంద్రమోడి, బిజెపి జాతీయ అధ్యక్షులు నడ్డా, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలు పాల్గొననున్నారు.

# 38.50లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

### గత సీజన్ కంటే అదనంగా 10 లక్షల మెట్రిక్ టన్నులు

### కమిషనర్ అనిల్కుమార్తో మంత్రి గంగుల కమలాకర్ సమీక్ష



**హైదరాబాద్ మే 23, ప్రభాతవార్త:** ధాన్యం కొనుగోళ్లు రాష్ట్రంలో వేగంగా, సజావుగా కొనసాగుతున్నాయని మంత్రి గంగుల కమలాకర్ స్పష్టం చేశారు. మంగళవారం మంత్రి గంగల కమలాకర్ సచివాలయంలో ధాన్యం కొనుగోళ్లపై కమిషనర్ అనిల్కుమార్తో కలిసి సమీక్షించారు. ఇప్పటి వరకు 38.50లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, గత సీజన్తో పోలిస్తే 10 లక్షల మెట్రిక్ టన్నుల అధికంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ రైతు అనుకూల విధానాలతో ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ దేశంలోనే నెంబర్వన్గా నిలిచిందన్నారు. కేంద్రం సహకారం ఆశించినంత లేకున్నా యాసంగి ధాన్యాన్ని కనీస మద్దతూ ధరతో సేకరిస్తున్నామన్నారు. మంగళవారం వరకు రాష్ట్ర వ్యాప్తంగా 7000 కొనుగోలు కేంద్రాల ద్వారా 7907 కోట్ల విలువ గల ధాన్యాన్ని 6.5లక్షల మంది రైతుల నుంచి సేకరించగలిగామన్నారు. గత కొన్ని రోజులుగా సరాసరి రోజుకు లక్షన్నర మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరిస్తున్నామన్నారు. ఇప్పటికే 400కి పైగా కొనుగోలు కేంద్రాల్లో సేకరణ పూర్తై మూసేసామన్నారు. ఎఫ్సిఐ నిర్దేశించిన కనీస నాణ్యత ప్రమాణాలను రైతులు పాటిస్తే ఇబ్బందులు ఉండవని, అధికార యంత్రాంగంతో పాటు బాధ్యతగల ప్రతి ఒక్కరూ ఈ అంశంపై అవగాహన పెంపొందించాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని మౌలిక వసతులను ఏర్పాటు చేసామన్నారు. అక్కడక్కడా ఎదురౌతున్న ధాన్యం కొనుగోళ్లలోని సమస్యలపై ఎప్పటికప్పుడు అధికార యంత్రాంగం తక్షణం స్పందిస్తుందన్నారు. విపత్కర పరిస్థితుల్లో మరింత అప్రమత్తంగా వ్యవహరిస్తూ రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడానలి మంత్రి ఆదేశించారు. బుధవారం ఇదే అంశంపై జిల్లా కలెక్టర్లలో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి సమస్యలను మరింత వేగంగా పరిష్కరిస్తామన్నారు. ఈ సమావేశంలో సంస్థ జిఎం రాజారెడ్డితో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### తెలంగాణ ఫిల్మ్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో

# నంది అవార్డ్స్ సౌత్ ఇండియా 2023 వేడుకలు

**హైదరాబాద్ మే 23, ప్రభాతవార్త:** తెలంగాణ ఫిల్మం చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో టీఎఫ్సీసీ నంది అవార్డ్స్ సౌత్ ఇండియా 2023u వేడుకలకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ నంది అవార్డ్స్ కార్యక్రమాన్ని దుబాయ్లో నిర్వహించేందుకు నిర్వహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు దీనికి సంబంధించి హైదరాబాద్లో ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్ మీడియా అడ్వైజర్ నటుడు అలీ, ప్రొడ్యూసర్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్నకుమార్లు ఈ టీఎఫ్సీసీ నంది అవార్డ్స్ ప్రోగ్రామ్ ఇన్విటేషన్ బ్రోచర్ను విడుదల చేశారు. ఈ సందర్భంగా అలీ మాట్లాడుతూ ఏడు సంవత్సరాల క్రితం నిలిచిపోయిన నంది అవార్డ్స్ను ఈ రూపంలో మళ్లీ స్టార్ట్ చేస్తుండడం హర్షించదగ్గ విషయమన్నారు. అలాగే సీనియర్ నటుల పేరుతో కూడా సార్మరక అవార్డులు ఇవ్వడం మంచి పరిణామమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైటర్ మిట్టపల్లి సురేందర్, ఆర్టిస్ట్ జ్యోతిరెడ్డి, హీరోయిన్ భవ్యశ్రీ, శ్రీశైలం, వాహిద్, నిర్మాత సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు గుదిబండ

### వైఎస్సార్టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, మే 23, ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణాకు తలమానిక కాదు, తెలంగాణాకు గుదిబండ అని వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల వ్యాఖ్యానించారు. ఈమేరకు ఆమె మంగళవారం ట్వీట్ చేశారు. తెలంగాణ ప్రజలకు జీవధాన కాదు, నీ కుటుంబానికి కమీషన్ల ధార తెలంగాణ ఖజానాకు కన్నీటి ధార అన్నారు. కాళేశ్వరం అంటే తండ్రికొడుకులు, ఎప్పుడు కమీషన్లు కావాలన్న వాడుకునే ఏటిఎం అన్నారు. దేశాలు దాటి వచ్చి అబద్దాలు వల్లించినంత మాత్రాన అవి నిజాలు కావన్నారు. ప్రాజెక్టు ఇంజనీరింగ్ అద్భుతం కాదని, అది పెద్ద వైఫల్యం అన్నారు. మీలాంటి పనిమంతులు పందిరి వేస్తే కుక్క తోక తగిలి కూలినట్లు గాలివానకే కూలిన కట్టడం అన్నారు. లక్ష కోట్లు ఖర్చు పెట్టి ఎన్ని ఎకరాలకు సాగునీరు ఇచ్చారో మీకే తెలియని అయోమయ పరిస్థితి అన్నారు. కమీషన్ల కాళేశ్వరంపై ఎవరి మాట నిజం? ఎవరి మాట అబద్ధం అన్నారు.తొమ్మిది సంవత్సరాలలో తొమ్మిది వేల మంది రైతులు ఎందుకు ఆత్మహత్యలు చేసుకున్నట్లు అంటూ ప్రశ్నించారు. వైట్ ఎలిఫెంట్లా మారిన కాళేశ్వరంపై వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

### రాష్ట్రంలో ఉన్న ఏకైక ప్రాంతీయ పార్టీ వైఎస్సార్టిపి

తెలంగాణలో ఉన్న ఏకైక ప్రాంతీయ పార్టీ వైఎస్సాఆర్టిపి అని ఆ పార్టీ అధికార ప్రతినిధి గట్టు రాంచందర్రావు అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. వైఎస్సార్టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలపై టిపిసిసి అధ్యక్షుడు రేవంత్రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. రేవంత్రెడ్డికి సొంత పార్టీలోనే అభద్రతాభావం ఉంద న్నారు. బండి కాంగ్రెస్ది, డ్రైవర్ టిడిపిది అన్నారు. కాంగ్రెస్ అంటేనే వైఎస్ఆర్ అన్నారు. షర్మిల కాంగ్రెస్కి దగ్గర అవుతుందనే భయం రేవంత్కు ఉందన్నారు. మేము కాంగ్రెస్తో పొత్తు అనే అంశం ఇప్పటి వరకు ప్రకటన చేయలేదన్నారు.

# రాజీవ్గాంధీ యూత్ క్విజ్ కాంపిటేషన్ బ్రోచర్ విడుదల

### కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునీతరావు



**హైదరాబాద్, మే 23, ప్రభాతవార్త:** మాజీ ప్రధాని రాజీవ్గాంధీ ఆన్లైన్ యూత్ క్విజ్ కాంపిటేషన్ బ్రోచర్ను కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునీతారావు విడుదల చేశారు. మంగళవారం రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావు అధ్యక్షతన మహిళా కాంగ్రెస్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐసిసి సెక్రటరీ రోహిత్ చౌదరి, మాజీ పిసిసి అధ్యక్షులు హనుమంతరావు, టిపిసిసి ఉపాధ్యక్షులు సంగిశెట్టి జగదీష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ప్రీతం, రోహిన్రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజీవ్గాంధీ ఆన్లైన్ క్విజ్ బ్రోచర్ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో ముందుండాలని సునీతరావు అన్నారు. ఈ సందర్భంగా 16 నుంచి 35 సంవత్సరాలలోపు ఉన్న విద్యార్థినీ, విద్యార్థులు అందరూ పాల్గొనాలన్నారు. క్విజ్లో పాల్గొనే వారు 7661899899కు మిస్డ్ కాల్ ఇస్తే వివరాలు బయటకు వస్తాయన్నారు. 119 నియోజకవర్గాలలో ఈ క్విజ్ కాంపిటీషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రసిడెంట్లు, నీలం పద్మ, సుజాత, సుజాత, సదాలక్ష్మి, దుర్గారాణి, మంజుల, ఆర్.లక్ష్మి కవిత, జయమ్మ,వసంత, ఇందిరా సౌజన్య, మాధవి, భాగ్య, అనురాధ, సరళ ధనలక్ష్మి, రాజేశ్వరి, విజయలక్ష్మి, రోహిణి, దుర్గ శోభ, పార్వతమ్మ, పుష్పరెడ్డి, విద్యారెడ్డి, సుభాషిని, సంగీత, లత జిలాని అమృత, కృపరెడ్డి, ఉమారాణిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నెటాట డౌసాజ ఫోన్ ద్వారా సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.



మంగళవారం గాంధీభవన్లో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వి.హనుమంతరావు

# కష్టపడే వారిని కాంగ్రెస్ గుర్తిస్తుంది

### కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్, మే 23, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ కష్టపడే వారిని గుర్తిస్తుందని ఆ పార్టీ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. మంగళవారం గాంధీభవన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వి.హనుమంతరావు మాట్లాడుతూ భట్టిపాదయాత్ర బహిరంగ సభకు హిమాచల్ ప్రదేశ్ సిఎం సుక్విందర్సింగ్ సుక్కు వస్తున్నారన్నారు. మే 25న జడ్చర్లలో బహిరంగ సభను నిర్వహిస్తున్నామన్నారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్రెడ్డి, సిఎల్పి నేత భట్టి విక్రమార్కలు ఇద్దరూ తిరుగుతూ పార్టీని బలోపేతం చేస్తున్నారన్నారు. సోనియా ఇచ్చిన తెలంగాణ అబద్దాలు చెప్పేవాళ్ల చేతిలోకి వెళ్లిందన్నారు. ఓబిసి ప్రధానిగా ఉన్న మోడి బిసిలకు ఏం చేయడం లేదన్నారు. కిసాన్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు కోదండరెడ్డి మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్కుమార్ ఎగిరెగిరి మాట్లాడుతున్నారన్నారు. బిఆర్ఎస్ బిజెపి రెండు ఒక్కటే అన్నారు. నోట్ల రద్దును దేశమంతా వ్యతిరేకించింది. కానీ కెసిఆర్ పొగిడారు. నల్లచట్టాలను అందరూ వ్యతిరేకించారన్నారు. కానీ కెసిఆర్ మౌనం వహించారన్నారు. బిజెపికి 12సీట్లు కూడా రావని, బిజెపివి ముందు చూపులేని ఆలోచనలు అన్నారు. దేవుడు, మతంపేరు చెప్పి బిజెపి ప్రజలను రెచ్చ గొడుతుందన్నారు. వాజ్పేయి చెప్పిన మాటలను ఇప్పటి బిజెపి నాయ కులు గుర్తు చేసుకోవాలన్నారు. తెలంగాణఇచ్చిన మమ్మల్ని తిట్టేంత పెద్దవాళ్లు అయ్యారా అంటూ ప్రశ్నించారు. గాంధీ కుటుంబానికి సెక్యులర్ ఫ్యామిలీ అన్నారు.

## సాహితీవేత్త విశ్వనాథరెడ్డి మృతికి సిపిఐ నేత చాడ సంతాపం

**హైదరాబాద్, మే 23, ప్రభాతవార్త:** తెలంగాణ సాహితీవేత్త కేతు విశ్వనాథరెడ్డి మృతి పట్ల సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్రెడ్డి సంతాపాన్ని తెలిపారు. కేతు విశ్వనాథరెడ్డి ఎన్నో రచనలుచేసి ఉత్తమ సాహితీవేత్తగా పేరు సొం తం చేసుకున్నారని కొనియాడారు. విశ్వనాథరెడ్డి ప్రగతిశీల భావాలకు నిలువు టద్దమని.. నిండుహృదయం కలిగిన వారని గుర్తు చేసుకున్నారు. ఆయన మరణం సాహితీ లోకానికి తీరని లోటన్నారు. దశాబ్దాలపాటు విశాలాంధ్రలో పనిచేశారని తెలిపారు. విశ్వనాథరెడ్డి మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు.

## వరద ముంపు ప్రాంతాల్లో నాలా పనులను వేగంగా పూర్తిచేయాలి

### మేయర్ గద్వాల విజయలక్ష్మి

**హైదరాబాద్, మే 23, ప్రభాతవార్త:** నగరంలో వరద ముంపు నివారణకు చేపట్టిన ఎస్ఎన్డిపి పనులు వేగంగా పూర్తిచేయాలని మేయర్ గద్వాల విజయలక్ష్మి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం జోనల్ కమిషనర్లు, ఎస్ఎన్డిపి సిఇలతో మేయర్ గుగుల్ మీట్ ద్వారా నాలా పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వరద నివారణకు ఎల్బి నగర్ జోన్ వ్యాప్తంగా చేపట్టిన పెండింగ్లో ఉన్న పనులను 15 రోజులలో పూర్తిచేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. జోన్లో మొత్తం తొమ్మిది పనులు మంజూరు కాగా అట్టి పనులలో మూడు పనులను పూర్తయ్యాయన్నారు. మిగితా అసంతపూర్తిగా ఉన్న పనులను 15 రోజులలో పూర్తిచేయాలని ఎస్డిపి అధికారులను ఆదేశించారు. వాటర్ వర్క్స్, సివరేజ్ ఆయా శాఖల సమన్వయంతో పనులను వేగవంతంగా పూర్తిచేయాలన్నారు. సికింద్రాబాద్ జోన్ అంబర్పేట సర్కిల్ హిమాయత్నగర్ పరిధిలో మినర్వా కాఫీషాప్ నుంచి తెలుగు అకాడమీ వరకు రూ.56.05 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టిన నేపథ్యంలో 20 మీటర్ల మంచినీటి పైప్లైన్, సివరేజ్ పునరుద్దరణ పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీర్ను మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఆదేశించారు.

## శంషాబాద్ ఎయిర్పోర్టులో భారీగా బంగారం పట్టివేత



పట్టుబడిన బంగారం

**శంషాబాద్, మే 23,ప్రభాతవార్త :** శంషాబాద్లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో మంగళవారం ముగ్గురు ప్రయాణికుల వద్ద కస్టమ్స్ అధికారులు భారీగా బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు.రియాద్ నుండి హైదరాబాద్ వచ్చిన ఇద్దరు ప్రయాణికులను కస్టమ్స్ అధికారులు పసిగట్టి క్షుణ్ణంగా పరిశీలించారు.అధికారులు జరిపిన తనిఖీల్లో భాగంగా నిందితులు ధరించిన షూలో బంగారాన్ని దాచి తీసుకొని వచ్చినట్లు గుర్తించారు.ముగ్గురు స్మగ్లింగ్ పాల్పడుతున్న వ్యక్తుల వద్ద నుండి కిలో 818 గ్రాముల బంగారాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు.అధికారులు స్వాధీనం చేసుకున్న బంగారం విలువ అంతర్జాతీయ మార్కెట్లో కోటి 13 లక్షల 13వేల రూపాయలు ఉంటుందని తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్, నందగోపాల్ తదితరులు

## అన్ని పార్టీలు బిసి డిక్లరేషన్ చేసి.. యాభైశాతం సీట్లు కేటాయించాలి

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఎంపి.ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, మే 23, ప్రభాతవార్త:** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బిసి డిక్లరేషన్ చేసి..బిసిలకు 50శాతం టికెట్లు కేటాయించాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం కాచిగూడలో జాతీయకన్వీనర్ గుజ్జకృష్ణ ఆధ్వర్యంలో కోర్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బిసిలకు యాభైశాతం టికెట్లు కేటాయించని పార్టీలను చిత్తు చిత్తుగా ఓడిస్తామన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లు గడిచినా రాజకీయ రంగంలో బిసిల ప్రాతినిధ్యం 15శాతం దాటేలదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 119 అసెంబ్లీ సీట్లకు బిసిలు కేవలం 21మంది మాత్రమే ఉన్నారని మొత్తం 33జిల్లాల్లో 18 జిల్లాల నుంచి ఒక్కబిసికూడా ఎమ్మెల్యేగా లేడన్నారు. బిసి జాబితాలు 130 కులాలు ఉంటే 115 కులాలు ఇంతవరకు అసెంబ్లీ గేటు ఎక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు.కావున ఈసారైనా బిసిలకు అధికసంఖ్యలో సీట్లు కేటాయించాలని ఆయాపార్టీలను డిమాండ్ చేశారు. అలాగే బిజెపి కేంద్రనాయత్వం దేశవ్యాప్తంగా ఉన్న బిసి డిమాండ్లను పరిగణలోకి తీసుకుని బిసిడిక్లరేషన్ ప్రకటించాని కృష్ణయ్య కోరారు. ఈసందర్భంగా బిసి సంక్షేమసంఘం జాతీయ ప్రధాన కార్యదర్శిగా మండవ శ్రీనివాస్గౌడ్కు నియామకపత్రం అందజేశారు. ఈసమావేశంలో నాయకులు నీలం వెంకటేష్, జిల్లపల్లి అంజి, నందగోపాల్, భూపేష్నాగర్, సుధాకర్, తిరుమలగిరి శోక్, శ్రీదేవి, వాణి, భవ్య,మంజులగౌడ్,పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# ఎలిమినేటర్ మ్యాచ్‌కోసం ముంబై, లక్నోలు ఢీ!

## నేడు చెన్నై చేపాక్‌లో ముంబయి ఇండియన్స్ వర్సెస్ లక్నోసూపర్ జెయింట్స్



**ముంబయి:** ఐపిఎల్ 2023 సీజన్‌లో ముంబయి ఇండియన్స్ కీలకపోరుకు సిద్ధం అవుతోంది. బుధవారం చెన్నై వేదికగా లక్నో సూపర్‌జెయింట్స్‌తో జరిగే మ్యాచ్‌లో అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు టోర్నీలో ముందడుగు వేయనుండగా ఓడిన జట్టు ఇంటిబాట పడుతుంది. దాంతో రెండుజట్లు విజయంపై పట్టుదలతో ఉన్నాయి. అనూహ్యంగా ప్లే ఆఫ్స్ రేసులోకి వచ్చిన ముంబయి ఇండియన్స్ అదేజోరు కొనసాగించి టైటిల్ సాధించాలని ఉవ్విళ్లూరుతోంది. సన్‌రైజర్స్‌తో పట్టు బిగించిన రోహిత్ ఆర్మీ ఫుల్‌జోష్‌లో ఉంది. సమిష్టిప్రదర్శనతో ఒకపరుగుతో కెకెఆర్‌ను ఓడించి ప్లే ఆఫ్స్ బెర్త్ ఖరారుచేసుకున్న లక్నోజట్టుకూడా పటిష్టంగానే ఉంది. ఈమ్యాచ్ ఇపుడు అభిమానులను సైతం ఆసక్తికరంగా మారింది. రెండుజట్లమధ్య ఇప్పటివరకూ మూడు మ్యాచ్‌లు జరిగితే మూడింటా కూడా లక్నో జట్టే గెలిచింది. గత సీజన్‌లో రెండు, ఈసీజన్‌లో ఓమ్యాచ్‌లో లక్నో చేతిలో ముంబయి ఓడింది. ఈరికార్డు రోహిత్‌ఫ్యాన్స్‌కు కలవరం కలిగిస్తోంది. చెన్నైలోని చేపాక్ స్టేడియం వేదిక కావడంతో ఇపుడు స్పిన్నర్లు కీలకం అవుతున్నారు. రెండుజట్లలో స్పిన్నర్లు సూపర్‌ఫామ్‌లో ఉన్నారు. ముంబయి ఇండియన్స్ జట్టులో ఎలాంటి మార్పులుచేయడంలేదు. రోహిత్‌శర్మతోపాటు ఇషాన్‌కిషన్‌ను ఇన్నింగ్స్ ప్రారంభిస్తారు. మిడిలార్డర్‌లో సూర్యకుమార్, కామెరూన్‌గ్రీన్, నేహాల్ వధేరాలు ఆడతారు. ఇక తిలక్‌వర్మ ఇంపాక్ట్‌ప్లేయర్‌గా బరిలోకి రావచ్చు. గాయంతో దూరం కాగా ఆకాష్‌మధ్వాల్‌తో విష్ణువినోద్ వచ్చారు. ఇరువురిలో ఒకరు ఇంపాక్ట్ అవుతారు. ముంబయి ముందు బౌలింగ్‌చేస్తే వీరు ఇంపాక్ట్‌ప్లేయర్‌గా బరిలోకి వస్తారు. లేదంటే ఎక్స్‌ట్రా బౌలర్‌కోసం ముంబయి ఇంపాక్ట్ ఆప్షన్ వాడుకోవచ్చు. స్పిన్నర్లుగా పియూష్‌చావ్లా, కుమార్ కార్తికేయలు బరిలోకివస్తారు. చేపాక్ వికెట్‌పై చావ్లాకు మంచి పట్టుంది. లక్నోతో ముంబయి జట్టు రోహిత్‌శర్మతోపాటు ఇషాన్‌కిషన్, కామెరూన్‌గ్రీన్, సూర్యకుమార్‌యాదవ్, టిమ్‌డేవిడ్, నేహాల్‌వధేరా, క్రిస్ జోర్డాన్, పియూష్ చావ్లా, జాసన్ బెహ్రాండార్ఫ్, కుమార్ కార్తికేయ, ఆకాశ్‌మధ్వాల్‌లున్నారు.ఇంపాక్ట్‌ప్లేయర్‌గా విష్ణువినోద్, తిలక్‌వర్మల్లో ఒకరో ఉంటారు.




# ఇక ఫుల్‌స్టాప్ పెట్టేద్దాం

## కోహ్లీ, గంభీర్ వివాదంపై ఎల్ఎస్‌జి ట్వీట్

**ముంబయి:** ఐపిఎల్ 16వ సీజన్‌లో లీగ్‌దశ మ్యాచ్‌లు ఉత్కంఠంగా సాగాయి. వీటిలో మ్యాచ్ తర్వాత జరిగిన సంఘటనలు కూడా వైరల్ అయ్యాయి. లక్నో సూపర్‌జెయింట్స్, రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు మ్యాచ్‌లో జరిగిన ఘర్షణ, కోహ్లీ వర్సెస్ గంభీర్ నవీన్‌ఉల్‌హక్‌ల గొడవ చర్చనీయాంశం అయింది. తర్వాత ముగ్గురి మ్యాచ్‌ఫీజుల్లో కోతకూడా పడింది. రెండుజట్లమధ్యజరిగినపోరాటంలో ఆర్సీబీ విజయంసాధించింది. ముచ్చటగా మూడోసారి తలపడితే చూద్దామని ఫ్యాన్స్‌కూడా ఆశించారు. లీగ్‌దశలో బెంగళూరు తన చివరిమ్యాచ్‌లో గుజరాత్‌ను ఓడిస్తే ఎలిమినేటర్‌లో లక్నోతో తలపడాల్సి ఉండేది. కానీ అది జరగలేదు.అయితే ఫ్యాన్స్ మాత్రం కోహ్లీ కోహ్లీ అంటూ అరుస్తూ గంభీర్ నవీన్ ఉల్ హక్‌లను టీజ్‌చేస్తున్నారు. నవీన్‌సైతం సోషల్‌మీడియాలో కోహ్లీని ఉద్దేశించి పోస్టులుపెడుతూ వివాదం కొనసాగించాడు. దీనిపై ఇప్పటికే కోహ్లీఫ్యాన్స్ నవీన్‌కు కౌంటర్లు వేస్తున్నారు. అయితే ఈ గొడవకు ఫుల్‌స్టాప్‌పెట్టేదిశగా లక్నో సూపర్‌జెయింట్స్ యాజమాన్యం అడుగులువేసింది. కాంప్లిమెంట్ అపూరూపమంటూ ముందుకువచ్చింది. జరిగిందేదో జరిగింది. ఇంతటితో ఆపేద్దాం. వచ్చేసీజన్‌లో మళ్లీ కలుసుకుందాం అనే అర్థం వచ్చేలా ఎల్ఎస్‌జి టీమ్ ట్విట్టర్‌లో పోస్టుపెట్టింది. అయితే కొందరు ఫ్యాన్స్ మాత్రం వచ్చే సీజన్‌లో ఆటతోనే సమాధానం చెపుదాం అంటూ ట్వీట్లుచేసారు.

# టీమ్ డిన్నర్‌లో మిస్టర్‌కూల్ ఏడ్చేశాడు: హర్బజన్‌సింగ్



**న్యూఢిల్లీ:** ప్రపంచ క్రికెట్‌లో సక్సెస్‌ఫుల్‌కెప్టెన్‌లలో మిస్టర్‌కూల్ ఎంఎస్‌ధోనీ ఒకడు. ఐపిఎల్‌లో కూడా దోనీ సక్సెస్‌ఫుల్‌కెప్టెన్. ఈ సీజన్‌లోనూ జట్టును ప్లే ఆఫ్స్ వరకూ తెచ్చాడు. ఐపిఎల్‌లో రెండేళ్లుచెన్నైని బ్యాన్‌చేసిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత రీ ఎంట్రీలో చెన్నై అదరగొట్టింది. ఏకంగా టైటిల్ నెగ్గింది. ఆ ఏడాది టీం డిన్నర్ సందర్భంగా జరిగిన ఒక షాకింగ్ ఘటనను హర్భజన్ గుర్తుచేసుకున్నాడు. ఎప్పటికీ మరిచిపోనని అన్నాడు. 2018లో రెండేళ్ల బ్యాన్ తర్వాత చెన్నై జట్టు మళ్లీ రీ ఎంట్రీ ఇచ్చింది. అప్పుడు టీమ్ డిన్నర్ జరిగింది. మామూలుగా మగాడి కంట కన్నీళ్లురావు అంటూ డైలాగులు వింటాం. కానీ ఆరోజు డిన్నర్ సమయంలో దోనీ ఏడ్చేశాడు అని హర్భజన్ గుర్తుచేసుకున్నాడు. ధోనీ ఆసమయంలో చాలా ఎమోషనల్ అయ్యాడు. ఈ సంఘటన ఎవరికీ తెలియదు. అందుకే చెపుతున్నానని భజ్జీ అన్నాడు. అప్పుడు పక్కనే దక్షిణాఫ్రికా స్పిన్నర్ ఇమ్రాన్ తాహిర్‌కూడా ఉన్నాడు. ఆతడు కూడా 2018లో ఐపిఎల్ నెగ్గిన చెన్నై జట్టులో సభ్యుడే. ఆతడు కూడా ఈ ఘటన గురించి చెప్పాడు. అఫ్‌కోర్స్ నేనుకూడా అక్కడే ఉన్నా. ఆక్షణం ఎంఎస్‌ధోనీ చాలా ఎమోషనల్ ఆతడినిచూస్తే ఈ టీమ్‌ను ఎంతగా ప్రేమిస్తున్నాడో అర్థం అయింది. జట్టును తన ఫ్యామిలీ అనుకుంటాడు. ఆతడినిచూసి మేమంతా కూడా ఎమోషనల్ అయిపోయాం అన్నాడు.



# డబ్ల్యుటిసి ఫైనల్‌కోసం లండన్‌కు ఫస్ట్‌బ్యాచ్

**న్యూఢిల్లీ:** ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కోసం టీమిండియా లండన్ బయలుదేరింది. ఐపిఎల్ 2023సీజన్‌లో ప్లే ఆఫ్స్‌చేరని జట్లలోని భారత ఆటగాళ్లతోకూడిన ఫస్ట్‌బ్యాచ్ మంగళవారం ఉదయం 4.30 గంటలకు ముంబయి ఎయిర్‌పోర్టులో విమానం ఎక్కింది. హెడ్‌కోచ్ రాహుల్‌ద్రావిడ్, టీమిండియా సపోర్టింగ్ స్టాఫ్‌తోపాటు ప్లేయర్లు మహ్మద్ సిరాజ్, శార్దూల్‌ఠాకూర్, అక్షర్‌పటేల్, ఉమేష్‌యాదవ్, జయదేవ్ ఉనద్కత్, నెట్‌బౌలర్లు అనికేత్‌చౌదరి, ఆకాశ్‌దీప్, యర్ర ప్రధ్వీరాజ్ లండన్‌లో అడుగు పెట్టారు. మాజీ కెప్టెన్ కోహ్లీతోపాటు స్టార్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌కూడా ఫస్ట్‌బ్యాచ్‌తోనే లండన్ వెళ్లాల్సి ఉన్నా వ్యక్తిగత కారణాలతో రెండురోజులు ఆలశ్యంగా వస్తామని బోర్డుకు సమాచారం ఇచ్చారు. ఐపిఎల్ సీజన్ ప్లేఆఫ్స్ ఆడుతున్న భారత ఆటగాళ్లు ఈనెల 30లోపు లండన్ బయలుదేరతారని బోర్డు అధికారులు తెలిపారు. గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్‌కింగ్స్‌తోపాటు ముంబయి ఇండియన్స్, లక్నోసూపర్‌జెయింట్స్ ప్లే ఆఫ్స్ బెర్తులు దక్కించుకున్న సంగతి తెలిసిందే. చివరినిమిషంలో ఆర్సీబీ రేసులోనుంచి తప్పుకుంది. మొదటి క్వాలిఫయర్ గుజరాత్, చెన్నై జట్లమధ్య జరుగుతోంది. ముంబయి లక్నో ఎలిమినేటర్‌మ్యాచ్ ఆడనున్నాయి. శుక్రవారం క్వాలిఫయర్ జరుగుతుంది. 28న ఫైనల్‌తో ఈ ధనాధన్ లీగ్‌కు తెరపడుతుంది. ఓవైపు ఐపిఎల్ ప్లేఆఫ్స్ కొనసాగుతుండగానే మరోవైపు టీమిండియా డబ్ల్యుటిసి ఫైనల్ కసరత్తులు ప్రారంభించింది.

# సిఎస్కే నాకు ఒక క్రికెట్ టీమ్‌కంటే ఎక్కువే!: డుప్లెసిస్

**చెన్నై:** చెన్నై సూపర్‌కింగ్స్ టీమ్ నాకు ఒక క్రికెట్ టీమ్‌కంటే చాలా ఎక్కువ. నా పెద్దకుమార్తె సిఎస్కే టీమ్ హోటల్‌లోనే తన తొలి అడుగులువేసింది. ఆ ఘటనను సిఎస్కే వేడుకగా జరిపింది. ఆ సంవత్సరం తర్వాత అదే హోటల్‌లో నాకుమార్తెకు టైఫాయిడ్ వచ్చింది నేను నాభార్య తనకోసం చాలారోజులు ఆసుపత్రిలోనే ఉన్నాం. ఆ సమయంలో సిఎస్కే సిబ్బంది నాకుటుంబంపై ఎక్కువ శ్రద్ధచూపించారు. సూపర్‌కింగ్స్ స్టాఫ్, ఆసుపత్రి డాక్టర్లు ఎంతో శ్రద్ధచూపించారు. నాకూతురి ఆరోగ్యమే తమ ఏకైక బాధ్యత అన్నట్లు కొనసాగారు. ఆసమయంలో తానుప్రాక్టీస్‌కు సైతం సరిగ్గా వెళ్లలేదు. అయినా చెన్నై టీమ్ దానిగురించి అసలు పట్టించుకోలేదు. నాకుమార్తె ఎలా ఉంది. నాభార్య నేను బాగున్నామా అని ఎప్పటికప్పుడు తెలుసుకున్నారు. అదీ చెన్నై సూపర్‌కింగ్స్‌జట్టు అంటే,. నేను వారితో గడిపిన ప్రతిక్షణం ఆస్వాదించానని డుప్లెసిస్ చెన్నైజట్టుతో తనకున్న అనుబంధం, అనుభవాన్ని గుర్తుచేసుకున్నాడు. 2012లో సీఎస్కే తరపున ఐపిఎల్‌లోకి అరంగేట్రం చేసిన డుప్లెసిస్ 2021లో ఆ జట్టు తరపున చివరిమ్యాచ్ ఆడాడు. సందర్భం వచ్చిన ప్రతిసారి సిఎస్కే యాజమాన్యాన్ని ధోనీ సారథ్యాన్ని కొనియాడుతున్న డుప్లెసిస్ తన కుమార్తె ఉదంతాన్ని తాజాగా బయటపెట్టాడు.

# ప్లే ఆఫ్స్‌లో రైనాను చెన్నైఫ్యాన్స్‌రీకాల్!



**చెన్నై:** ఐపిఎల్ 2023 సీజన్ ప్లే ఆఫ్స్‌పరంగా ఇపుడు టీమిండియా మాజీ ఆటగాడు సురేష్‌రైనాగురించి ప్రస్తావిస్తున్నారు. చెన్నై సూపర్‌కింగ్స్ నాలుగు సార్లు ట్రోఫీ అందుకోవడంలో కీలకపాత్రపోషించిన వ్యక్తి సురేష్‌రైనా. ఐపిఎల్‌లో ఆయనకు ఎంతో అనుబంధం ఉంది. టీమిండియాకు ఎన్నో ఏళ్లు ఆడి, ఎన్నో సక్సెస్‌లు సాధించడంలో కీలకంగా కొనసాగాడు. ఐపిఎల్ ఆతడికి ప్రత్యేక గుర్తింపును తెచ్చింది. మిస్టర్ ఐపిఎల్‌గా పేరుగాంచాడు. ధోనీని థలా అంటే లీడర్ అని పిలుచుకునే సిఎస్కే ఫ్యాన్స్ రైనాను చిన్న థలా అంటూ ముద్దుగా పిలుస్తారు. ధోనీ రిటైర్మెంట్‌ప్రకటించినరోజే 2020 ఆగస్టు 15న అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్‌ప్రకటించిన సురేష్‌రైనా 2022 సెప్టెంబరులో ఐపిఎల్‌కు కూడా గుడ్‌బై చెప్పాడు. ఐపిఎల్‌లో సిఎస్‌కేజట్టు నాలుగుసార్లు విజేతగా నిలవడంలో కీలకపాత్రపోషించాడు. నాకౌట్‌లలో ప్లేఆఫ్స్, ఫైనల్ మ్యాచ్‌ల్లో సత్తాచూపించాడు. ఐపిఎల్ చరిత్రలో క్వాలిఫయర్, ఎలిమినేటర్, ఫైనల్‌మ్యాచ్‌ల్లో ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచిన ఏకైక ప్లేయర్ సురేశ్‌రైనా. ఐపిఎల్‌లో మొత్తం 205 మ్యాచ్‌లు ఆడిన రైనా 5528 పరుగులుచేసాడు. ఒకసెంచరీ 39 అర్ధశతకాలున్నాయి. ఇపుడు తాజా సీజన్‌లో చెన్నై జట్టు గుజరాత్‌తో తలపడుతున్న సందర్భంగా సిఎస్కే అభిమానులు రైనాను మరోసారి గుర్తుచేసుకుంటున్నారు. ఆతడి రికార్డులతో పోస్టులు వెల్లువెత్తించారు.

# వాణిజ్యం

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, మే 23:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం స్వల్ప లాభాల్లో ముగిసాయి. ఉదయం లాభాలతో ప్రారంభమైన మార్కెట్లు చివరి గంట వరకు అదే ధోరణిని కనబరచాయి. చివర్లో వచ్చిన అమ్మకాలు సూచీలను దిగజార్చాయి. కోటాక్ మహీంద్రా బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వంటి షేర్లు చివర్లో అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు కూడా మార్కెట్లను కలవరపచ్చాయి. అదానీ గ్రూప్ షేర్లు కూడా కొనసాగింది. ఉదయం సెన్సెక్స్ 62,098.16 వద్ద లాభాలతో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 62,245.19 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరింది. చివరికి సెన్సెక్స్ 18.11 పాయింట్లు లాభపడి 61,981.79 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా ఇంట్రాడేలో 18,419.75 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరింది. చివరికి 33.60 పాయింట్లు పెరిగి 18,348 పాయింట్ల వద్ద నిలిచింది. ఇండస్ ఇండ్ బ్యాంకు, ఐటిసి, భారతీ ఎయిర్‌టెల్, మారుతి సుజుకి, అల్ట్రాటెక్ సిమెంట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎస్‌బిఐ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. కోటాక్‌మహీంద్రా బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టిసిఎస్, ఇన్ఫోసిస్, టాటా స్టీల్, విప్రో, టాటా మోటార్స్, బజాజ్ ఫైనాన్స్, టైటాన్, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అదానీ గ్రూప్ కంపెనీ షేర్ల ర్యాలీ వరుసగా మూడోరోజు కొనసాగింది. సుప్రీంకోర్టు కమిటీ సమర్పించిన నివేదికను ఊరటగా భావిస్తున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఈ స్టాక్స్ కొనుగోలుకు ఆసక్తి చూపిస్తున్నారు. 18వ వార్షికోత్సవం సందర్భంగా స్పైస్‌జెట్ ప్రత్యేకధరలను ప్రకటించింది. కంపెనీ షేరు మంగళవారం 13.93 శాతం క్షీణించి రూ.24.16 వద్ద నిలిచింది.

# జియో మార్ట్‌లో ఉద్యోగుల తొలగింపు



**న్యూఢిల్లీ, మే 23:** ఉద్యోగులను నిర్దాక్షిణ్యంగా తొలగించే సంస్థల్లో రిలయన్స్ జియో మార్ట్ కూడా చేరిపోయింది. ఇ-కామర్స్ ప్లాట్ ఫామ్ అయిన జియో మార్ట్ వెయ్యి మంది ఉద్యోగులను ఇంటికి సాగనంపుతోంది. అంతే కాకుండా రానున్న వారాల్లో మరో 9,900 మంది ఉద్యోగులను తొలగించనుంది. దీనికి కారణం ఏంటని పరిశీలిస్తే, లాభాలు పెంచుకునేందుకు జియో మార్ట్ ఈ కార్యక్రమానికి తెరతీసింది. ఖర్చులు తగ్గించుకోవడం ద్వారా లాభాలు పెంచుకోవడంపై సంస్థ ప్రస్తుతం దృష్టిసారించింది. కార్పొరేట్ ఆఫీస్‌లో 500 మందిని, క్షేత్రస్థాయిలో మరో 500 మందిని రాజీనామా చేయాలని జియో మార్ట్ కోరినట్లు తెలిసింది. పనితీరు మెరుగుపరుచుకోవాలనే ప్రణాళిక కార్యక్రమం మరింత మంది ఉద్యోగులను చేర్చినట్లు సమాచారం. లాభాలు పెంచుకోవడంలో భాగంగా సగం మేర ఫుల్ ఫిల్‌మెంట్ కేంద్రాలను మూసివేయనుంది. స్థానిక స్టోర్లకు ఫుల్ ఫిల్‌మెంట్ కేంద్రాల నుంచే ఉత్పత్తులను సరఫరా చేస్తుంటుంది. రిలయన్స్ రిటైల్ ఇటీవలే 344 మిలియన్ డాలర్లతో మెట్రో ఏజీ హోల్ సేల్ వ్యాపారాన్ని కొనుగోలు చేసింది. తాజా సంస్కరణల వెనుక ఇది కూడా ఒక కారణమేనని తెలుస్తోంది. మెట్రో ఏజీ కార్యకలాపాలను రిలయన్స్ రిటైల్‌తో అనుసంధానించే క్రమంలో అదనంగా ఉన్న ఉద్యోగులను తొలగించడం కూడా ఇందులో భాగంగా ఉంది.

# 12.12 లక్షల యూజర్లను కోల్పోయిన వొడాఫోన్ ఐడియా

**న్యూఢిల్లీ, మే 23:** భారతదేశంలో అతిపెద్ద టెలికం సంస్థలైన రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్ గత మార్చి నెలలో భారీ సంఖ్యలో కొత్త సబ్‌స్క్రైబర్లను పొందింది. అయితే వొడాఫోన్ ఐడియా మాత్రమే రోజురోజుకి తన యూజర్లను కోల్పోతూనే ఉంది. 2023 మార్చి నెలలో రిలయన్స జియోకు 30.5 లక్షల మంది కొత్త మొబైల్ యూజర్లు చేరారు. దీంతో జియో యూజర్ల సంఖ్య ఏకంగా 43 కోట్లు దాటింది. 2023 ఫిబ్రవరిలో ఈ సంఖ్య 42.71 లక్షలుగా నమోదైంది. ఎయిర్‌టెల్ కూడా మార్చి నెలలో 10.37 లక్షల కొత్త సబ్‌స్క్రైబర్లను పొందింది. ఈ కొత్త సబ్‌స్క్రైబర్ల సంఖ్యతో మొత్తం యూజర్ల సంఖ్య 37.09 కోట్లకు చేరింది. అంతకుముందు ఫిబ్రవరిలో ఎయిర్‌టెల్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య 36.98 కోట్లుగా ఉండేది, ఈ రెండు సంస్థలు మార్చిలో మంచి వృద్ధిని నమోదు చేసుకోగలిగాయి. ఇక వొడాఫోన్ ఐడియా విషయానికి వస్తే, ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న ఈ సంస్థ యూజర్లు క్రమంగా తగ్గుతున్నారు. ఈ యేడాది మార్చిలో 12.12 లక్షలమంది యూజర్లను కోల్పోయినట్లు నివేదికలు చెబుతున్నాయి. దీంతో వొడాఫోన్ ఐడియా సబ్‌స్క్రైబర్ల సంఖ్య 23.67 కోట్లకు పడిపోయింది. ఫిబ్రవరిలో ఈ సంఖ్య 23.79 కోట్లుగా ఉండేది. మరింత వృద్ధిని సాధించడానికి, ఎక్కువ మంది సబ్ స్క్రైబర్లను ఆకర్షించడానికి జియో, ఎయిర్‌టెల్ రెండూ 5జి నెట్‌వర్క్‌ను వేగంగా విస్తరిస్తున్నాయి. అంతేకాకుండా రూ.239 అంత కన్నా ఎక్కువ ప్లాన్‌తో రీచార్జ్ చేసుకున్న కస్టమర్లకు 5జి ఉన్నప్రాంతాల్లో 5జి నెట్‌వర్క్‌పై ఉచితంగా అన్‌లిమిటెడ్ డేటా అందిస్తున్నాయి. జియో, ఎయిర్‌టెల్ నెట్‌వర్క్‌ను విస్తరించడంతో పరుగులు పెడుతుంటే వొడాఫోన్ ఐడియా మాత్రం ఇంకా 5జి నెట్‌వర్క్ లాంచ్ చేయనే లేదు.

# నోట్ల మార్పిడి గందరగోళం..ఒక్కో బ్యాంకులో ఒక్కోలా..



**ముంబై, మే 23:** రూ.2వేల నోట్ల ఉపసంహరణ ప్రకటన తర్వాత దేశవ్యాప్తంగా బ్యాంకుల్లో నోట్లను మార్చుకునేందుకు మంగళవారం తొలిరోజు. అయితే నోట్లు మార్చుకోవడానికి వెళ్లిన అనేక మంది గందరగోళానికి గురయ్యారు. అసలు ఆధార్, పాన్, ఇతర ధృవపత్రాల విషయంలో ముందుగా ప్రైవేట్ బ్యాంకింగ్ సంస్థలైన యాక్సిస్ బ్యాంకు, స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంకు, ఎస్ బ్యాంకు, పంజాబ్ నేషనల్ బ్యాంకుతో పాటు బ్యాంకు ఆఫ్ ఇండియా ఎలాంటి ఐడీ ప్రూఫ్ అడగటం లేదని తెలిసింది. ఇదే క్రమంలో కోటక్ మహీంద్రాబ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, బ్యాంకుఆఫ్ బరోడాలు తమ ఖాతాదారులు కాని వారు నోట్లు మార్చుకోవడానికి ఐడీప్రూఫ్ తప్పనిసరి చేశాయి. ఇక ఐసిఐసిఐ, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుల విషయానికి వస్తే అందరూ ఫారమ్స్ పూరించాల్సి ఉండగా, ఖాతాదారులు కాని వారి విషయంలో ఐడీ ప్రూఫ్ తప్పనిసరని సదరు బ్యాంకులు వెల్లడించాయి. అయితే ఢిల్లీలోని పంజాబ్ నేషనల్ బ్యాంకు, సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, బ్యాంకు ఆఫ్ బరోడా, ఇండియన్‌బ్యాంకులు మాత్రం రూ.2వేల నోట్లు మార్చుకోవాలంటే వాటిని కస్టమర్లు తమ ఖాతాల్లో డిపాజిట్ చేయాలని చెబుతున్నట్లు కొందరు కస్టమర్లు వెల్లడించారు. అయితే నోట్ల మార్పిడికి ప్రత్యేకమైన రూల్స్ లేదా విధానాన్ని తీసుకురాలేదని బ్యాంకులు తమకు నచ్చిన పద్ధతులను అవలంభించొచ్చని రిజర్వ్ బ్యాంకు గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపిన విషయం విదితమే.

# బిటి గ్రూప్‌లో ఉద్యోగులు ఇంటికి..

**న్యూఢిల్లీ, మే 23:** ప్రపంచవ్యాప్తంగా భారీ లేఆఫ్స్ ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటికే దిగ్గజ టెక్‌కంపెనీలు తొలగింపులను ప్రకటించగా, ఇటీవల టెలికం దిగ్గజం వొడాఫోన్ కూడా లేఆఫ్స్ ప్రకటించింది. తాజాగా బ్రిటిన్‌కు చెందిన మల్టీ నేషనల్ టెలీ కమ్యూనికేషన్ సంస్థ బిటి గ్రూప్ భారీగా ఉద్యోగాల తొలగింపును ప్రకటించింది. రాబోయే 5-7 యేళ్లలో 55వేల మంది ఉద్యోగులను తీసేయనున్నట్లు కంపెనీ వెల్లడించింది. ప్రతికూల పరిస్థితుల మధ్య ఖర్చులను తగ్గించడంతో పాటు సంస్థను లాభదాయకత వైపు కొనసాగించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రస్తుతం బిటిగ్రూప్‌లో మొత్తం 1.30లక్షల మంది పనిచేస్తుండగా, 2028-30 నాటికి ఉద్యోగుల సంఖ్య తగ్గించాలని కంపెనీ సిఇఒ ఫిలిప్ జాన్సన్ అన్నారు. ఇదే సమయంలో కంపెనీని డిజిటలైజ్ చేసి మరింత సమర్థవంతంగా మార్చాలని నిర్ణయించామని, పనితీరును సరళతరం చేయాలనే లక్ష్యంతో ఉన్నామన్నారు. 2030 నాటికి పూర్తిస్థాయి ఫైబర్ నెట్‌వర్క్ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

# భారత్‌లో ఐఫోన్ తయారీ నిలిపివేత!



**న్యూఢిల్లీ, మే 23:** కర్ణాటకలోని కోలార్ ప్రాంతంలో విస్ట్రాన్ ఐఫోన్ అసెంబ్లింగ్ యూనిట్ కలిగి ఉన్న విషయం విదితమే. ఆపిల్ నిబంధనల ప్రకారం ఉత్పత్తి ద్వారా లాభాలను ఆర్జించడం కష్టతరంగా మారింది. దీంతో ఇండియాలో ప్లాంట్ విక్రయించాలని కంపెనీ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. విస్ట్రాన్ కేవలం ఐఫోన్ అసెంబ్లీ ప్రొవైడర్‌గా దీర్ఘకాలిక లాభదాయకత లేకపోవడాన్ని ఎదుర్కొంటోంది. దీంతో వచ్చే యేడాదిలోగా మెజారిటీ పెట్టుబడిని ఉపసంహరించుకోవాలని విస్ట్రాన్ చూస్తోంది. ఈ క్రమంలో కంపెనీ ఇండియాలో తన కార్యకలాపాలను క్రమంగా తగ్గిస్తోంది. ఇప్పుడు కంపెనీ వియత్నాం, మెక్సికో వంటి దేశాల్లో ఉన్న ప్రధాన ఐటి వ్యాపారంపై దృష్టిపెట్టాలని విస్ట్రాన్ నిర్ణయించింది. ప్రస్తుతం ఐఫోన్ అసెంబ్లింగ్ వ్యాపారంలో ఫాక్స్‌కాన్, పెగాట్రాన్ సింహభాగాన్ని కలిగి ఉన్నాయి. ఇవి ఆపిల్ సంస్థకు అతిపెద్ద సరఫరాదారులుగా ఉన్నాయి. ఇవి ఇన్వెంటరీని కూడా భారీస్థాయిలో నిర్వహిస్తూ ఉంటాయి. వీటితో పోలిస్తే విస్ట్రాన్ పరిమాణం చాలా చిన్నగా ఉన్నందున అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని తెలుస్తోంది. కంపెనీ 2017లో ఈ వ్యాపారంలోకి అడుగుపెట్టింది. బెంగళూరు సమీపంలోని కోలార్ ప్రాంతంలో విస్ట్రాన్ ప్లాంట్ కలిగి ఉంది. ఇది తన ఉద్యోగులను నిలుపుకోవడానికి చాలా కష్టపడింది. 2020 డిసెంబరు-2021 జనవరిలో అల్లర్లు భారీస్థాయిలో జరిగాయి. చైనాతో పోల్చినప్పుడు భారతీయ ఉద్యోగుల మనస్తత్వం భిన్నంగా ఉండడం, పని సంస్కృతిలో తేడాలు కంపెనీకి అనేక సవాళ్లను తెచ్చాయి. పునర్నిర్మాణంలో భాగంగా విస్ట్రాన్ తన ఐఫోన్ అసెంబ్లీ సౌకర్యాన్ని టాటా గ్రూప్‌కు విక్రయిస్తోంది. నివేదికల ప్రకారం టాటా గ్రూప్ దేశంలో రాబోయే ఐఫోన్ 15 మోడల్ అసెంబుల్ చేయడానికి ట్రయల్స్ నిర్వహిస్తోంది.

# అదానీ ఇన్వెస్టర్‌కు జాక్‌పాట్



**ముంబై, మే 23:** అమెరికాకు చెందిన షార్ట్ సెల్లింగ్ సంస్థ హిండెన్‌బర్గ్ ఆరోపణలతో అదానీ గ్రూప్ భారీ నష్టాలను మూటగట్టుకుంది. లక్షల కోట్ల విలువైన మార్కెట్ విలువ తుడిచుపెట్టుకుపోతోంది. అయితే తాజా సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో అదానీకి చెందిన స్టాక్స్ అన్నీ తిరిగి ఫామ్‌లోకి వచ్చాయి. సంస్థ మార్కెట్ విలువ కూడా పది లక్షల కోట్లను అధిగమించింది. ఈ క్రమంలో జీక్యూజీ పార్ట్‌నర్స్ చైర్మన్ రాజీవ్ జైన్ అదానీ నాలుగు కంపెనీలలో పెట్టిన పెట్టుబడులతో కేవలం 100 రోజులలోపే 65.18 శాతం రాబడిని పొందారు. విలువపరంగా మార్చి 2న రూ.15,446.35 కోట్లుగా ఉన్న పెట్టుబడులు మంగళవారం నాటి ట్రేడింగ్‌తో కలిపి ఏకంగా రూ.10,069 కోట్లు పెరిగి రూ.25,515 కోట్లకు చేరింది. మార్చిలో అదానీ గ్రూప్ కంపెనీలో జీక్యూజీ పెట్టుబడి రూ.15,446 కోట్లతో పోలిస్తే ఇది 65శాతం పెరగడం విశేషం. కేవలం 52 ట్రేడింగ్ సెషన్‌లలో జీక్యూజీ పార్ట్‌నర్స్ పెట్టుబడి రూ.25వేల కోట్లకు పెరిగింది. ఈ కంపెనీలలో పెట్టుబడులు పెట్టడంపై పెట్టుబడిదారులు ఆశ్చర్యపోనవసరం లేదని, సమర్థుడైన ప్రమోటర్ ద్వారా నిర్వహించిన ఆస్తులని రాజీవ్ జైన్ ప్రకటించారు. కాగా జీక్యూజీ చైర్మన్ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీస్ రాజీవ్ జైన్, 2 బిలియన్ డాలర్ల నికర విలువతో ఫోర్బ్స్ బిలియనీర్స్ 2023 జాబితాలో ప్రవేశించారు. నాలుగు అదానీ గ్రూప్ కంపెనీలు 20-75 శాతం మధ్య ర్యాలీచేశాయి. దీనికి తోడు అదానీ గ్రూపులో అవకతవకలపై ఎలాంటి ఆధారాలు లేవని సుప్రీం నియమించిన ప్యానెల్ తేల్చి చెప్పడంతో అదానీ షేర్లలో ఇన్వెస్టర్ల ఆసక్తి నెలకొంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14